తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం : fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
22-11-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 292, పేజీలు : 12 వెల : 6.50




## రిజర్వ్ బ్యాంక్ - ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మ్యాన్ స్కీమ్

ఫిర్యాదు చేసేందుకు
**https://cms.rbi.org.in**
సందర్శించండి

## ఆర్‌బీఐ నియంత్రిత సంస్థలపై చేసే ఫిర్యాదుల పరిష్కారానికి ఏకైక సదుపాయం

ఆర్‌బీఐ ద్వారా నియంత్రించబడే బ్యాంకులు/ఎన్‌బీఎఫ్‌సీలు/క్రెడిట్ సమాచారం కంపెనీలు/చెల్లింపు వ్యవస్థలో పాల్గొనేవారి ద్వారా 30 రోజులలోగా ఫిర్యాదుల పరిష్కారం జరగకపోయినా లేదా సంతృప్తికరమైన పరిష్కారం అందకపోయినా, వారి గురించి ఆర్‌బీఐ న్యాయాధికారికి (అంబుడ్స్‌మ్యాన్‌కి) ఫిర్యాదు చేయవచ్చు

ఫిర్యాదులను https://cms.rbi.org.in పై ఆన్‌లైన్ లేదా తపాలా ద్వారా కేంద్రీకృత స్వీకరణ మరియు ప్రవర్తనం కేంద్రం, భారతీయ రిజర్వ్ బ్యాంక్, (రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా), చండీగఢ్ -160017 కి నివేదించండి

మినహాయింపు జాబితాలో ఉన్న వాటిపై తప్ప, అందించబడే సేవలలో లోపాల గురించి అన్ని ఫిర్యాదులు విచారించబడతాయి

ఫిర్యాదు నిర్వహణ వ్యవస్థలో మీ ఫిర్యాదు యొక్క స్థితిని తెలుసుకోవచ్చు (https://cms.rbi.org.in)

**14448** కి కాల్ చేయండి, మరిన్ని వివరాల కొరకు.

మా యొక్క సమయాలు: జాతీయ సెలవు రోజులలో తప్ప వారంలో పని రోజులలో:
- ఉ 8:00 నుండి రా 10:00 వరకు, ఆంగ్లం మరియు హిందీ కోసం
- ఉ 9:30 నుండి సా 5:15 వరకు, 10 ప్రాంతీయ భాషల కోసం

(అస్సామీ, బెంగాలి, గుజరాతి, కన్నడ, మలయాళం, మరాఠి, ఒడియా, పంజాబీ, తమిళం మరియు తెలుగు)




జనహితానికై జారీ చేయునది
భారతీయ రిజర్వ్ బ్యాంక్
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

మరిన్ని వివరాల కొరకు **https://rbikehtahai.rbi.org.in** సందర్శించండి/
అభిప్రాయాలను తెలియజేయడానికి **rbikehtahai@rbi.org.in** కి వ్రాయండి



మంగళవారం ఒడిశాలో మూడు కొత్త రైళ్లను ప్రారంభిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యం

>>రువు వద్ద పులికాట్ సరస్సు ముఖ ద్వారాన్ని పూడిక తీసి, తెరిచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలనుకున్నామన్నారు.ఆ కార్యక్రమం వీలును బట్టి ఈ నెలాఖరులోనో,వచ్చే నెలలోనో చేపడతామని పేర్కొన్నారు.అనంతరం ఆయా జిల్లా కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు,లబ్దిదారులతో సిఎం జగన్ వర్చువల్ విధానంలోనే మాట్లాడారు. దేశంలో మత్స్యఉత్పత్తి, మార్కెటింగ్ రంగంలో రాష్ట్రాన్ని ముందంజ నింపేందుకు నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు అడుగులు వేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఆక్వారంగంలో అద్భుతమైన ఫలితాలను సాధించేందుకు చర్యలు చేపట్టామన్నారు. గత 54 నెల్లో మత్స్యకారుల భరోసా కింద 2,18,153 మందిమత్స్యకారులకు రూ.4,485.98 కోట్లు వ్యయం చేసామన్నారు. మత్స్యకార భరోసా కింద 1,15,618 మందికి రూ.538.01 కోట్లు.పడవలకు డిజిల్ రాయితీపై 20,514 మంది లబ్దిదారులకు రూ.118.27కోట్లు, వేటకు వెళ్లి మృతి చెందిన 159 మంది కుటుంబాలకు రూ.15.90కోట్లు ఆర్ధిక చేయూతను అందించామన్నారు. జిఎస్‌పిసి తవ్వకాల వల్ల జీవనోపాధి కోల్పోయిన 16,554 కుటుంబాలకు రూ.78.22 కోట్లు, ఎఎన్‌జీసీ తవ్వకాల వల్ల జీవనోపాధి కొల్పోయిన 23,458 మంది కుటుంబాలకు రూ.485,56 కోట్లు,41,850 ఆక్వా రైతులకు విద్యుత్తు రూ.3,250కోట్లు రాయితీపై ఇచ్చామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత సముద్రంలో వేట నిషేధ సమయంలో రూ.10వేల భృతిని ఇస్తున్నామన్నారు.దీనివలన రూ.118కోట్లు వ్యయం చేసామన్నారు.ఫిషింగ్ హార్బర్లు,ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు విస్తృతంగా ఏర్పాటు చేసామన్నారు.సముద్రంపై వేటకు వెళ్ళే మత్స్యకారుల స్థితిగతులను మెరుగుపరిచి వలసలను అరికట్టే లక్ష్యంతో రూ.3,793 కోట్లతో ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన 10ఫిషింగ్ హార్బర్లు,6 ఫిష్‌ల్యాండింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మత్స్యకారులకు అత్యంత ప్రయోజనాన్ని కల్పించే దిశలో రూ.3000కోట్లు వ్యయంతో ఎనిమిది ఫిషింగ్ హార్బర్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు.ఆక్వా రంగంలో విప్లవాత్మక దిశలో సంస్కరణలను తీసుకుని వస్తున్నామన్నారు. మత్స్యకారుల అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి తమ పభుత్వం పలుసంక్షేమ కార్యక్రమాలను ప్రణాళిక యుతంగా ముందుకు తీసుకుని వెళ్తుందని తెలిపారు.మత్స్యకారులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని స్పష్టం చేసారు.మత స్యకారుల ప్రయోజనాలను అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ఇప్పటికే దేశంలో గుజరాత్‌తో సమాంతరంగా ఆక్వారంగంలో మనం ముందున్నామన్నారు.విద్యా,వైద్యంతో సహా అన్ని సంక్షేమ పథకాలను మత్స్యకారులకు అందిస్తామని తెలిపారు. ఓఎన్జీసీ పైపు లైన్ నిర్మాణం వల్ల జరుగుతున్న తవ్వకాలు వల్ల ఉభయ గోదావరి జిల్లాల్లో, అంబేద్కర్ కోనసీమ జిల్లా 16,408 మంది మత్స్యకారుల కుటుంబాలకు,కాకినాడ జిల్లాలోమరో 7,050 మంది మొత్తంగా 23,458 మంది మత్స్యకార కుటుంబాలకు కలిగిన నష్టాన్ని భర్తీ చేస్తున్నామన్నారు.నెలకు రూ.11,500 చొప్పున ఈ కార్యక్రమంలో ఓఎన్జీసీతో మాట్లాడామన్నారు.వారి తరపున ఓఎన్జీసీతో మాట్లాడి 3దశల్లో రూ.323 కోట్లు నష్టపరిహారం ఇప్పటికే ఇప్పించామన్నారు.4వ విడుత ఈ ఏడాది జనవరి నుంచి జూన్ వరకుఉ రూ.161కోట్లు నష్ట పరిహారం ఈ ఒక్కరోజున ఇక్కడ నుండి నేరుగా వారి ఖాతాల్లోకి జమచేసే కార్యక్రమం జరుగుతుందనా న్నరు.ఎక్కడ మనసు ఉంటుందో అక్కడ మార్గం ఉంటుందన్నారు.మంచి చేయాలనే తపన ఉంటే దేవుడి సహకారం ఉంటుందన్నారు.40 బోట్లు కాలిపోయాయని మన దృష్టికి వస్తే బాధితులను ఆదుకోవాలని తపన పడ్డామన్నారు.ఇన్సూరెన్స్ లేదని తెలిసినా వెంటనే మత్స్యకారుల కుటుంబాలకు మంచి జరగాలని బోటు విలువ లెక్కగట్టమని చెప్పి 80వాతం ప్రభుత్వమే ఇచ్చేటట్లుగా వెంటనే ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.ఈ రోజే నష్ట పరిహారం తాలుకా చెక్కులు పంపిణీ చేయాలని ఆదేశించామన్నారు.ప్రతి విషయంలో మనస్సు పెట్టి అని న రకాలుగా మత్స్యకారులకు తోడుగా ఉండే ప్రభుత్వం మనదన్నారు. ఓఎన్జీసీ అధికారులకు మనస్పూర్తిగా నా తరపున,ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలియ చేసూ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలోనే మత్స్య,పశుసంవర్ధకశాఖా మం త్రి డాక్టర్ సిదిరి అప్పలరాజు మాట్లాడుతూ మత్స్యకారుల జీవితాల్లో వెలుగు నింపిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా మూసుకుని పోయిన పులికాట్ సరస్సు సముద్ర ముఖ ద్వారాన్ని రూ.94.75 కోట్ల వ్యయంతో పునరుద్ధరించేందుకు సిఎం జగన్ నిర్ణయం తీసుకున్నారన్నారు. తద్వారా సరస్సుకు పూర్వవైభవం తీసుకుని రావడంతో పాటు మత్స్యకార కుటుంబాలకు జీవనోపాధి కల్పించనున్నట్లు తెలిపారు.ఈ రోజు ఈ పనులు ప్రారంభించాల్సివుందన్నారు.అయితే వర్షకారణంగా ఈ కార్యక్రమాన్ని నెలాఖరు నిర్వహిస్తామన్నారు.దేశీయ మత్స్య వినియోగాన్ని తమ ప్రభుత్వం పెంచిందన్నారు. ఫిష్ ఆంధ్రా బ్రాండ్ ద్వారా ణాణ్యమైన చేపలు,రొయ్యలు అందుబాటులోకి తీసుకుని వచ్చి దేశీయ వినియోగం పెంచడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 ఆక్వాహబ్‌లు,వాటికి అనుసంధానంగా 4వేల రిటైల్ దుకాణాలు ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్నామన్నారు.ఇప్పటికే 2,184 రిటైల్ దుకాణాలు అందుబాటులో ఉన్నాయన్నారు.ఆక్వా ఉత్పత్తిలో త్వరలో గుజరాత్‌ను దాటి దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తామన్నారు. పలువురు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



మంగళవారం జైపూర్‌లో కాంగ్రెస్ మేనిఫెస్టోను విడుదల చేస్తున్న ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే, సిఎం అశోక్ గెహ్లాట్

# మత్స్యకారుల సంక్షేమంపై సర్కార్‌కు ఏదీ చిత్తశుద్ధి?

>> పాలకులకు చిత్తశుద్ధి లేకపోవటమే ఇందుకు ప్రధాన కారణమన్నారు. గుజరాత్, కేరళ తీరాల్లో ప్రతి 30 కి.మీకు ఒక జెట్టీ ఉండటంతో మత్స్యకారుల ఉపాధికి, వేటకు సౌలభ్యం ఏర్పడిందన్నారు. మన రాష్ట్రంలో మాత్రం జెట్టీలు నిర్మిస్తాం, హార్బర్లు కట్టిస్తాం అని మాటలు మాత్రమే ఈ ప్రభుత్వం చెబుతోందన్నారు. సిఎం అధికార నివాసానికి రూ.451 కోట్లు వెచ్చించేందుకు నిధులు విడుదల చేసే ప్రభుత్వం మత్స్యకారులకు జెట్టీలు, హార్బర్లు నిర్మాణానికి మాత్రం ఆసక్తి చూపటం లేదన్నారు. రుషికొండపై నిర్మితమవుతున్న రాజమహల్ కోసం చేస్తున్న ఖర్చుతోటీ హార్బర్‌ను నిర్మించవచ్చన్నారు.. ఏడు జెట్టీలు నిర్మాణం చేయవచ్చన్నారు. ఈ ప్రభుత్వానికి మత్స్యకారుల ఉపాధి, సంక్షేమం అనేవి ప్రాధాన్యం కాదన్నారు. రుషికొండను కొట్టేసి మహల్ నిర్మించుకోవటమే ముఖ్యం అని తేటతెల్లమవుతోందన్నారు.. మత్స్యకారులకు సంబంధించిన సంక్షేమ పథకాల అమలులో సైతం నిబంధనల పేరుతో కోతలు వేస్తున్నారని దుయ్యబట్టారు. వలలు, డీజిల్ రాయితీలపైనా శ్రద్ధ లేదన్నారు. ఉమ్మడి ప్రభుత్వంలో, హామీలు, శంకుస్థాపనలతో సరిపుచ్చకుండా మత్స్యకారులకు ఉపాధి కల్పనపై ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలన్నారు. మన మత్స్యకారులు గుజరాత్, కేరళ, మహారాష్ట్ర లాంటి చోట్లకు వలసలు వెళ్లాల్సిన అవసరం లేకుండా తీర ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. తీర గ్రామాల్లో విద్య,వైద్య వసతుల మెరుగుదలపైనా, మత్స్యకార కుటుంబాల్లోని మహిళలు, వృద్ధుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టిపెడతామన్నారు.

# నేషనల్ హెరాల్డ్ కేసులో రూ. 751 కోట్ల ఆస్తులు సీజ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు 21:** ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల వేళ నేషనల్ హెరాల్డ్ కేసు మరోసారి తెరపైకి వచ్చింది. ఇప్పటికే ఈ కేసులో సోనియాగాంధీ,రాహుల్‌గాంధీని విచారించిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) మరో కీలక విషయాన్ని వెల్లడించింది. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో రూ.751.90 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మంగళవారం ప్రకటించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం(పిఎంఎల్ఏ) కింద అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్‌తో పాటు దాన్ని నిర్వహిస్తోన్న యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు తాత్కాలిక ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపింది. అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్(ఏజేఎల్) ఢిల్లీ,ముంబాయి, లక్నో నగరాల్లో రూ.661.69 కోట్ల ఆస్తులను కలిగి ఉన్నట్లు దర్యాప్తులో తేలిందని ఈడీ వెల్లడించింది. దీంతో పాటు ఏజేఎల్‌లో ఈక్విటీ షేర్ల రూపంలో యంగ్ ఇండియన్ రూ.90.21 కోట్లు కలిగి ఉందని తెలిపింది.మ మరోవైపు నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో సోనియా,రాహుల్‌గాంధీలతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, సీనియర్ నేత పవన్‌కుమార్ బన్సల్‌ను ఇదివరకే విచారించిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వారి స్టేట్‌మెంట్లను రికార్డు చేసింది. కాగా, నేషనల్ హెరాల్డ్ పత్రికకు అసోసియేషన్ జర్నల్స్ లిమిటెడ్(ఏజేఎల్) ప్రచురణకర్తగా ఉంది. సోనియా,రాహుల్ సహా కొందరు కాంగ్రెస్ నేతలు ప్రమోటర్లుగా ఉన్న యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ దానికి యాజమాన్య సంస్థ.

# ఫైబర్‌నెట్ కేసులో ఆస్తుల జప్తునకు ఎసిబి కోర్టు అనుమతి

**విజయవాడ,నవంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** ఫైబర్‌నెట్ కేసులో టెరాస్టాప్ ఆస్తుల అటాచ్‌కు విజయవాడ ఎసిబి కోర్టు మంగళవారం అనుమతి నిచ్చింది. మొత్తం రూ.114 కోట్ల విలువైన ఆస్తుల అటాచ్‌మెంట్‌కు అనుమతినిస్తూ ఆదేశాలు జారీ చేసింది.టెరాస్టాప్ కంపెనీ ఆస్తుల అటాచ్‌మెంట్‌కు సంబంధించి గతంలో సిఐడి వేసిన పిటిషన్‌పై ఎసిబి కోర్టు న్యాయమూర్తి హిమబిందు తీర్పు వెలవరించారు. తుమ్మల గోపిచంద్(ఏ11) ఆయన సతీమణి తుమ్మల పవనదేవి, ఆయన ఎండీగా ఉన్న టెరాసాఫ్ట్‌వేర్ లిమిటెడ్ సంస్థల ఆస్తులు, కనుమూరి కోటేశ్వరరావు(ఏ23)తో పాటు ఆయన డైరెక్టర్‌గా ఉన్న నెప్‌టాప్స్ ఫైబర్ సోల్యూషన్స్ సంస్థ ఆస్తులు జప్తు చేయాలని సీఐడీ విజయవాడ ఏసీబీ కోర్టును అభ్యర్థించింది.గుంటూరు.విశాఖపట్టణం, హైదారాబాద్‌లలో నిందితులకు చెందిన రూ.114 కోట్లు ఆస్తులను జప్తు చేయాలని విన్నవించింది.ఈ కేసుకు సంబంధించి జరిగిన విచారణలో సీఐడీ తరపున ప్రత్యేక పీపీ వాదనలు విన్పించారు.నిధుల దుర్వినియోగ ఆరోపణ 2014 నాటిది అయితే అంతకు ముందున్న ఆస్తులను ఎలా జప్తు చేస్తారని న్యాయమూర్తి హిమబిందు ప్రశ్నించారు.అందుకు స్పందనగా దుర్వినియోగం అయిన నిధుల మొత్తాన్ని విలువ చేసే ఆస్తులను జప్తు చేసే అధికారం న్యాయస్థానానికి ఉందన్నారు. ఈ అంశంపై తీర్పును వెలువరించిన న్యాయమూర్తి ఫైబర్‌నెట్ కేసులో టెరాస్టాప్ ఆస్తుల అటాచ్‌కు అనుమతిని ఇచ్చారు.

# నేడు, రేపు తెలంగాణలో పవన్ ఎన్నికల ప్రచారం

**అమరావతి, నవంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ప్రచారానికి బుధవారం నుంచి జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ శ్రీకారం చుట్టనున్నారు. వివరాలిలా ఉన్నాయి.. భాజపా పొత్తుతో తెలంగాణ ఎన్నికల్లో జనసేన పోటీచేస్తున్న సంగతి తెలిసిందే.. ఉమ్మడి అభ్యర్థుల తరపున పవన్ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. ఈనెల 22, 23 తేదీల్లో పర్యటన షెడ్యూల్‌ను పార్టీ ఖరారుచేసింది.వరంగల్, కొత్తగూడెం, సూర్యాపేట, దుబ్బాకలో జరిగే ఎన్నికల ప్రచార సభల్లో పవన్ పాల్గొనున్నారు.

ఈనెల 22న మధ్యాహ్నం 2 గంటలకు వరంగల్‌లో జరిగే సభలో ఆయన ప్రసంగిస్తారు. 23వ తేదీ ఉదయం 11 గంటలకు కొత్తగూడెం, మధ్యాహ్నం 2 గంటలకు సూర్యాపేట అనంతరం సాయంత్రం 4 గంటలకు దుబ్బాకలో జరిగే ఎన్నికల ప్రచారసభల్లో పవన్ పాల్గొంటారు.

| SINGAM KUIL GREEN TUESDAY DrawDate on:21/11/23 | | ROSA DEAR SUPER TUESDAY DrawDate on:21/11/23 | |
|---|---|---|---|
| DAY - SINGAM SERIES Dr No:214 | DAY - KUIL SERIES Dr No:214 | DAY - ROSA SERIES Dr No:214 | DAY - DEAR SERIES Dr No:214 |
| 1st Prize Rs.100000/- 166693 | 1st Prize Rs.100000/- 213564 | 1st Prize Rs.100000/- 328475 | 1st Prize Rs.100000/- 856842 |
| 2nd Prize Rs.7000/- 49084 | 2nd Prize Rs.7000/- 38761 | 2nd Prize Rs.7000/- 96927 | 2nd Prize Rs.7000/- 57251 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07617 16524 30080 57914 66315 | 13321 28351 33295 33809 39933 | 11140 11871 18089 31304 37605 | 20600 33859 34186 38501 44079 |
| 66973 68639 72367 81071 97847 | 43687 44592 45740 52760 62386 | 54483 67214 71875 85958 94475 | 51106 61913 67892 69319 70505 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0000 0244 1437 1903 3076 3095 3376 | 2411 6733 6947 7151 7699 7919 9298 | 0438 0957 2773 4690 6341 7190 7523 | 1019 1040 2762 3632 4617 4897 5527 |
| 5595 6111 6760 | 9354 9494 9886 | 8248 9143 9325 | 6830 9327 9793 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0921 1541 2726 3699 5156 6695 7109 | 0098 0727 1093 3720 3823 4427 6434 | 0482 1268 1874 2908 3087 3169 3658 | 0181 0857 2233 3272 4714 5312 7701 |
| 7238 9133 9655 | 7672 7807 9051 | 4358 4593 9867 | 8154 8497 9851 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0351 1399 2556 3385 6036 7585 8867 | 0065 1511 2649 4536 5780 7137 9229 | 0083 1861 3165 4507 5928 7612 9122 | 0332 2212 3571 4997 6102 7356 8915 |
| 0353 1467 2561 3618 6115 7675 8919 | 0236 1523 2882 4550 5940 7221 9304 | 0195 1878 3197 4622 6182 7709 9146 | 0633 2234 3615 5034 6416 7392 8972 |
| 0397 1648 2576 3858 6293 7678 9354 | 0286 1605 3006 4559 6111 7398 9506 | 0233 2000 3252 4663 6267 7887 9307 | 0682 2239 3624 5221 6488 7418 9178 |
| 0488 1693 2662 3872 6516 7720 9397 | 0463 1767 3080 4588 6181 7631 9527 | 0251 2004 3266 4695 6270 7952 9359 | 0733 2302 3666 5298 6528 7626 9203 |
| 0530 1724 2669 3956 6545 7972 9486 | 0555 1796 3299 4591 6229 7707 9634 | 0365 2028 3427 4792 6272 8005 9418 | 0861 2313 3751 5317 6610 7996 9344 |
| 0601 1737 2782 4099 6701 7977 9490 | 0606 1808 3520 4646 6351 7817 9696 | 0622 2557 3490 4795 6466 8039 9450 | 1039 2412 3869 5389 6853 8196 9594 |
| 0756 1754 2783 4135 6719 7989 9552 | 0748 1948 3554 4730 6509 7905 9813 | 0638 2682 3672 4881 6534 8088 9586 | 1153 2438 3933 5424 6881 8259 9651 |
| 0888 1823 2909 4670 6776 8072 9666 | 0808 1995 3641 4834 6576 7997 9858 | 0653 2729 3674 5125 6565 8120 9753 | 1155 2490 4047 5437 6972 8321 9687 |
| 0902 1837 2916 4705 6787 8115 9677 | 0839 2053 3693 4961 6632 8126 9961 | 0743 2735 3725 5141 6573 8439 9793 | 1246 2569 4167 5473 6979 8377 9707 |
| 0947 1987 3024 4834 6838 8238 9925 | 0970 2165 3873 4991 6667 8137 9974 | 1386 2740 3744 5283 6607 8523 9850 | 1385 2664 4333 5707 7040 8512 9715 |
| 1161 2193 3041 4939 6933 8294 | 0985 2234 3934 5026 6811 8242 | 1410 2923 3997 5547 6826 8639 | 1501 2733 4376 5730 7051 8514 |
| 1335 2274 3059 5237 7141 8301 | 1013 2502 3967 5090 6905 8366 | 1489 2935 4076 5663 6886 8797 | 1559 2773 4496 5738 7076 8526 |
| 1363 2276 3249 5452 7243 8666 | 1210 2589 3981 5235 6932 8528 | 1511 2988 4236 5705 6994 8939 | 1646 3451 4548 5753 7084 8577 |
| 1384 2322 3326 5707 7462 8738 | 1331 2591 4058 5356 7094 8552 | 1583 3057 4334 5730 7450 8955 | 1941 3527 4581 5874 7124 8630 |
| 1393 2479 3336 5767 7575 8824 | 1446 2644 4530 5464 7124 8959 | 1757 3146 4492 5876 7532 8979 | 2200 3529 4929 6022 7235 8790 |

| THANGAM VAIRAM CHANCE TUESDAY DrawDate on:21/11/23 | | NALLANERAM MANI CHANCE TUESDAY DrawDate on:21/11/23 | |
|---|---|---|---|
| DAY - THANGAM SERIES Dr No:214 | DAY - VAIRAM SERIES Dr No:73 | DAY - NALLANERAM SERIES Dr No:214 | DAY - MANI SERIES Dr No:73 |
| 1st Prize Rs.100000/- 563649 | 1st Prize Rs.50000/- 187141 | 1st Prize Rs.50000/- 539186 | 1st Prize Rs.50000/- 379557 |
| 2nd Prize Rs.7000/- 23051 | 2nd Prize Rs.7000/- 99640 | 2nd Prize Rs.7000/- 31986 | 2nd Prize Rs.7000/- 54166 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01365 05751 23691 45592 50504 | 01989 07046 26168 27898 29839 | 00771 13565 17481 26361 49396 | 25203 30479 30690 33906 34623 |
| 51934 55463 79168 82444 99610 | 39559 42010 43778 55020 97661 | 53653 72348 74659 79146 98931 | 44085 50995 51121 88611 88684 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1463 2430 3121 3503 3754 5233 6145 | 0557 2280 2334 3390 4229 6147 7275 | 1714 2390 4026 4159 4738 4783 6224 | 5298 5773 6025 7275 7852 8515 8824 |
| 7001 7654 8784 | 7865 8358 9097 | 6669 6780 8653 | 8911 9218 9779 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1890 2457 4987 5621 5702 6018 6974 | 0338 0673 1680 1976 3874 4421 5304 | 1938 2181 3938 5186 5366 5491 8028 | 0236 1490 2717 3825 4494 5656 6482 |
| 8237 8646 8812 | 6047 6563 7555 | 8639 8873 8876 | 6529 8092 8477 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0090 1677 2764 4681 6008 7479 9158 | 0060 1262 2377 4208 5429 7438 8834 | 0011 2292 3912 5326 7019 8410 9083 | 0043 2255 3974 5135 6558 8244 9193 |
| 0250 1734 2769 4690 6300 7766 9237 | 0115 1279 2470 4380 5447 7493 8884 | 0062 2339 3914 5379 7094 8429 9093 | 0428 2368 4034 5344 6563 8377 9228 |
| 0398 1750 2869 4697 6336 7806 9298 | 0174 1414 2507 4419 5521 7542 9086 | 0218 2467 4111 5601 7116 8624 9134 | 0579 2389 4056 5833 6593 8509 9339 |
| 0437 1788 3173 4832 6387 7852 9312 | 0194 1441 2895 4508 5525 7601 9158 | 0402 2468 4147 5654 7195 8655 9163 | 0620 2439 4141 5850 6821 8522 9427 |
| 0472 1848 3373 4983 6459 8072 9348 | 0218 1552 3130 4514 5672 7673 9276 | 0504 2511 4268 5687 7258 8696 9197 | 0828 2573 4170 5934 6890 8624 9429 |
| 0481 1960 3396 5020 6485 8192 9568 | 0279 1554 3201 4542 6023 7964 9380 | 0669 2518 4401 6062 7371 8728 9288 | 0940 2728 4719 6049 6959 8666 9579 |
| 0560 1981 3406 5028 6637 8197 9691 | 0323 1710 3210 4779 6052 8004 9558 | 0802 2539 4424 6143 7454 8733 9325 | 1013 2729 4746 6066 7077 8732 9582 |
| 0626 2132 3890 5087 6774 8250 9704 | 0349 1742 3453 4815 6369 8041 9620 | 0872 2542 4474 6459 7463 8819 9535 | 1109 2895 4873 6080 7107 8811 9593 |
| 0796 2186 3978 5210 6863 8318 9831 | 0358 1753 3500 4837 6784 8077 9718 | 0891 2840 4590 6588 7526 8836 9567 | 1131 3202 4909 6126 7220 8937 9798 |
| 1058 2265 4224 5375 6941 8459 9974 | 0397 1769 3610 4867 6819 8176 9911 | 1012 2918 4638 6700 7626 8851 9877 | 1188 3363 4973 6175 7347 8974 9919 |
| 1212 2321 4248 5451 6992 8466 | 0548 1806 3747 5053 6893 8190 | 1053 3070 4696 6743 7674 8882 | 1321 3721 5015 6247 7604 9017 |
| 1317 2402 4469 5537 7063 8598 | 0632 1995 3760 5093 6918 8255 | 1434 3376 4828 6830 7881 8894 | 1392 3768 5043 6447 7625 9022 |
| 1402 2494 4529 5748 7180 8702 | 0767 2075 3957 5200 7047 8338 | 1536 3542 4865 6888 8070 8909 | 1943 3803 5061 6488 7853 9053 |
| 1418 2581 4591 5749 7337 8737 | 1236 2111 4110 5343 7083 8377 | 2128 3559 4974 6920 8080 8939 | 1997 3836 5070 6521 8034 9063 |
| 1541 2753 4629 5920 7371 8751 | 1251 2149 4194 5398 7122 8824 | 2219 3900 5183 6995 8320 9009 | 2236 3880 5090 6532 8235 9104 |

| KUMARAN VISHNU MOON TUESDAY DrawDate on:21/11/23 | | SWARNALAXMI LION CORAL TUESDAY DrawDate on:21/11/23 | |
|---|---|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:214 | DAY - VISHNU SERIES Dr No:214 | SWARNALAXMI SERIES Dr No:214 | DAY - LION SERIES Dr No:73 |
| 1st Prize Rs.50000/- 739769 | 1st Prize Rs.50000/- 265471 | 1st Prize Rs.50000/- 657557 | 1st Prize Rs.50000/- 424986 |
| 2nd Prize Rs.7000/- 45738 | 2nd Prize Rs.7000/- 67429 | 2nd Prize Rs.7000/- 79815 | 2nd Prize Rs.7000/- 12232 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03329 03454 13959 22879 26882 | 04660 05043 07866 09273 14703 | 15236 29785 45962 47294 57490 | 14784 26983 35746 47127 57852 |
| 32064 41339 50231 78495 84533 | 15324 16082 45544 49478 60004 | 68063 72257 85572 89365 96501 | 63474 73471 88523 95789 97528 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0741 0780 1882 1947 3800 6783 7065 | 0365 1027 3556 4395 5568 5676 5922 | 1545 3481 3642 5196 5956 6488 6511 | 0639 1806 1937 2182 2222 4980 5269 |
| 7945 8337 8453 | 6196 6303 7812 | 6801 8574 8699 | 5893 9020 9825 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0412 0694 1316 1763 2231 3869 5717 | 0433 0622 0957 1332 4326 5496 6531 | 0292 1088 1842 3031 4138 5559 5739 | 1337 1472 1620 1656 3291 6421 6538 |
| 6916 8863 9697 | 8517 8829 9701 | 6140 6160 6438 | 7810 7972 9235 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0066 1984 3332 4713 6134 7655 8908 | 0035 1572 2573 4178 5911 7660 9240 | 0064 1930 2988 4134 5959 7570 9182 | 0002 1291 3371 4850 6095 7768 9078 |
| 0148 2015 3348 4980 6153 7701 8910 | 0093 1635 2595 4282 5919 7684 9488 | 0173 1940 3228 4202 5984 7828 9482 | 0005 1306 3382 4923 6124 7829 9144 |
| 0455 2066 3430 5135 6247 7708 9085 | 0143 1877 2830 4285 6159 7728 9546 | 0297 1985 3246 4229 6002 8012 9634 | 0138 1343 3443 4981 6315 7949 9229 |
| 0572 2100 3485 5310 6265 7791 9088 | 0295 1892 2864 4870 6231 7839 9580 | 0415 1986 3265 4339 6311 8048 9688 | 0507 1381 3534 5005 6424 7959 9292 |
| 0608 2108 3507 5354 6323 7928 9221 | 0435 1980 3024 4936 6232 7843 9645 | 0416 1989 3326 4353 6690 8126 9811 | 0608 1538 3594 5275 6456 8042 9330 |
| 0763 2161 3583 5585 6346 7952 9355 | 0574 2047 3205 4950 6454 7921 9647 | 0530 1993 3461 4380 6827 8157 9824 | 0691 1650 3595 5360 6549 8052 9363 |
| 0859 2207 3641 5598 6355 8119 9488 | 0652 2067 3256 4993 6474 7964 9729 | 0606 2024 3659 4567 6939 8221 9871 | 0730 1845 3612 5381 6654 8189 9418 |
| 0943 2420 3881 5780 6553 8395 9507 | 0761 2118 3317 5180 6570 8257 9837 | 0961 2149 3661 4591 6941 8327 9875 | 0838 2113 3967 5450 6686 8240 9518 |
| 1039 2551 3902 5929 6615 8450 9672 | 0943 2337 3358 5213 6713 8682 9855 | 1003 2161 3744 4650 6959 8604 9965 | 0936 2323 4223 5470 6786 8313 9775 |
| 1083 2647 4071 5946 6774 8493 9837 | 0980 2375 3360 5250 6794 8738 9895 | 1087 2363 3838 5056 7027 8702 9976 | 1049 2548 4239 5471 7002 8442 9861 |
| 1210 2851 4075 5965 6943 8511 | 1175 2377 3398 5294 6796 8918 | 1248 2477 4048 5144 7103 8749 | 1088 2633 4257 5678 7093 8539 |
| 1400 2948 4332 6024 7056 8528 | 1224 2455 3541 5423 6951 8963 | 1405 2611 4050 5462 7211 8763 | 1184 2729 4286 5785 7100 8598 |
| 1503 3012 4358 6028 7151 8628 | 1322 2513 3565 5610 7127 9071 | 1437 2688 4079 5616 7227 8766 | 1220 2737 4452 5898 7524 8778 |
| 1532 3040 4424 6076 7217 8790 | 1366 2515 3836 5691 7260 9207 | 1560 2820 4095 5837 7387 8807 | 1230 2846 4688 5917 7544 8866 |
| 1566 3206 4464 6115 7450 8832 | 1524 2555 4131 5811 7367 9231 | 1724 2871 4115 5935 7426 9038 | 1275 3184 4751 6092 7708 9043 |

# వైకుంఠద్వార దర్శనంలో తప్పని కష్టాలు!

>> 25వేల టిక్కెట్లు మహాలఘుదర్శనంకోసమే దేశవిదేశాల్లోని భక్తులు ముందుగానే పొందారు. వీరితోబాటు 10వేల రూపాయలు దర్శనాలు శ్రీవాణి బ్రేక్ దర్శనాలు ముందుగానే ఆన్‌లైన్‌లో రోజుకు 2వేల టిక్కెట్లు లెక్కన జారీచేసేశారు. వీరికి మహాలఘులోనే వైకుంఠద్వార దర్శనాలు కల్పించనున్నారు.ఇప్పటికే పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి రోజుకు 27వేలమంది భక్తులకు అవకాశం కల్పించారు. ఇదేగాక రాజ్యాంగహోదాలో ఉన్న ప్రముఖులు నేరుగా వస్తేనే విఐపి బ్రేక్ దర్శనాలు జారీచేస్తారు. సుప్రీంకోర్టు, రాష్ట్రాల హైకోర్టులన్యాయమూర్తులు, ఐఎఎస్,ఐపిఎస్ ఉన్నతాధికారులు, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు,టిటిడి బోర్డు సభ్యులు ఆ రెండు రోజులు డిసెంబర్ 23,24వతేదీల్లో వైకుంఠ ఏకాదశి,ద్వాదశితో బాటు అన్ని రోజుల్లో తరలివచ్చే అవకాశం ఉంది. మిగిలిన సామాన్యభక్తులు తమయాత్రకు అనుగుణంగా ఆపదిరోజులకు సంబంధించి ఆఫ్‌లైన్‌లో రోజుకు 50వేల టైమ్‌స్లాట్ సర్వదర్శన టోకెన్లు లెక్కన 4.25లక్షలు విడుదల చేయనున్నారు. ఈ టోకెన్లను తిరుపతిలోని 9చోట్ల వందకౌంటర్లలో భక్తులకు డిసెంబర్ 22వతేదీ నుండి నిరంతరాయంగా జారీచేస్తారు. ఈ వైకుంఠద్వార దర్శనాలకు తమిళనాడు,కర్నాటక, మహారాష్ట్ర,కేరళ రాష్ట్రాలనుండేగాక తెలుగురాష్ట్రాలనుండి కూడా భక్తులు ముందుగానే తిరుపతికి చేరుకోవాల్సిన పరిస్థితి వుంటుంది. ఇక్కడకు చేరుకున్న సామాన్యభక్తులు ఆ పదిరోజుల్లో ఏదోఒకరోజు టైమ్‌స్లాట్ టోకెన్ పొందితే తిరుపతిలోనే బసచేయకతప్పదు. దీనివల్ల సామాన్యభక్తులకు కష్టాలు ఎదురవుతాయి. ఇప్పటికే టిటిడిలో బోర్డు సభ్యులు, అధికారగణం కూడా తమతమ స్థాయిలో ఈ దర్శనాలకు సంబంధించి జాబితా సిద్దం చేసుకున్నారు. ఆ పదిరోజులు టోకెన్, టిక్కెట్ లేని భక్తులకు ఆలయంలోపలకు చేరుకునే అవకాశం కూడా ఉండదు. మరీ ఈ టైమ్‌స్లాట్ టోకెన్లు అందుకోలేని సామాన్య భక్తుల పరిస్థితి ఏంటనేది కూడా టిటిడి వర్గాలు ఆలోచనలో పడ్డాయి.

# స్టూడెంట్ల బాహాబాహీ

>> వర్గాలకు చెందిన ఇరువురు విద్యార్థులకు గాయాలు అయ్యాయి. ఈ వివాదం మరింత ఉద్రిక్తతకు దారి తీయడంతో ఇరు వర్గాలు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు.

**ఘటనపై డిఎస్పీ సమగ్ర విచారణ**

ఒంగోలు రిమ్స్ కళాశాల మెడికల్ విద్యార్థుల ఘర్షణపై ఒంగోలు డిఎస్పీ నారాయణస్వామిరెడ్డి సమగ్ర విచారణ చేపట్టారు. ఘర్షణకు బాధ్యులైన విద్యార్థులను పిలిపించి విచారించారు. సోదరభావంతో మెలగాల్సిన విద్యార్థులు ఘర్షణకు దిగి వీధిరౌడిల్లా వ్యవహరించడం ఏమిటంటూ విద్యార్థులను హెచ్చరించారు. ఈ వివాదానికి బాధ్యులైన విద్యార్థులపై ప్రిన్సిపాల్ వెంకటరమణ చర్యలు తీసుకున్నారు. హాస్టల్ వ్యవహారంలో ఇరువురు విద్యార్థుల మధ్య తలెత్తిన వివాదం ఉద్రిక్తలకు దారి తీయడం, విద్యార్థులు ఒకరిపై ఒకరు దాడులకు దిగడం జరిగింది. ఈ వ్యవహారంపై మరింత సమగ్ర విచారణ చేసి బాధ్యులైన విద్యార్థులపై సత్వరమే చర్యలు తీసుకొని, ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రుల కోరుతున్నారు. కళాశాల యాజమాన్యం తొలుత గట్టి చర్యలు తీసుకుని ఉంటే ఈ వ్యవహారం ఇంత వరకు దారి తీసేది కాదని వారు పేర్కొన్నారు. మరో సంవత్సర కాలం తరువాత వైద్య వృత్తి చేపట్టనున్నట్లు ఈ విద్యార్థులు ఈ దాడులకు పాల్పడి కేసులు నమోదు కావడం బాధాకరమని పలు సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. విద్యార్థుల మధ్య నెలకొన్న వివాదాన్ని చక్కదిద్ది తిరిగి మంచి వాతావరణాన్ని నెలకొల్పేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# 'సుప్రీం'కు సిఐడి

>> బెయిల్‌ను ఇచ్చింది.

**జడ్జిల దూషణ కేసులలో విచారణ రెండు వారాలకు వాయిదా వేసిన హైకోర్టు**

స్కిల్ స్కామ్ కేసులో చంద్రబాబుకు విజయవాడ ఏసీబీ కోర్టు రిమాండ్‌ను విధించింది.ఈ ఆదేశాలను ఇచ్చిన న్యాయమూర్తి హిమబింధు పైన, హైకోర్టులో చంద్రబాబు కేసుల్లో ప్రతికూల ఆదేశాలు ఇచ్చిన న్యాయమూర్తిపైన తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులకు చెందిన సామాజిక మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలను,చిత్రాలను కొందరు పోస్టు చేసారు.వీటిపై సర్వత్రా వ్యతిరేకత వ్యక్తమైంది.ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వం చంద్రబాబు అరెస్ట్, రిమాండ్, బెయిల్ తిరస్కరణ అనంతరం జడ్జిలను దూషించారంటూ ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేయాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

**మద్యం కేసులో విచారణ నేటికి వాయిదా**

చంద్రబాబు కీలక నిందితునిగా ఉన్న మద్యం కేసులో ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరుపై విచారణను ఈ నెల22కు వాయిదా వేసింది.ఈ కేసులో మరో నిందితునిగా చంద్రబాబు హయంలో ఎక్సైజ్‌శాఖా మంత్రిగా ఉన్న కొల్లు రవీంద్ర ఉన్నారు.ఆయన దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ కుడా బుధవారానికి వాయిదా పడింది.ఈ కేసులో చంద్రబాబు,రవీంద్రల తరపున న్యాయవాది నాగముత్తు వాదనలు విన్పించారు.ఈ కేసులో చంద్రబాబు,రవీంద్రను అన్యాయంగా ఇరికించారని ఆయన వాదనల్లో ఆరోపించారు. మద్యం కంపెనీలకు అప్పటి ప్రభుత్వ అనుమతులన్ని పారదర్శకంగా జరిగాయన్నారు.ఆ నాడు ఈ అంశాన్ని అప్పటి ప్రతిపక్షంగా ఉన్న నేటి అధికార పార్టీ ఎటువంటి అభ్యంతరం తెలపలేదని హైకోర్టుకు వివరించారు.ఈ కేసులో సీఐడీ న్యాయవాది తన వాదనలను విన్పిస్తారు.

## వారం - వర్జ్యం

తేది : 22-11-2023, బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
దశమి రా.11.04, పూర్వాభాద్ర
సా.6.37, వ.రా.3.40-5.11,
దు.ఉ.11.30-12.15, అనురాధ కార్తె
శుభసమయం ఉ.6.15-6.45,
రాహుకాలం మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** నిర్మాణ వ్యవహారాలలో ప్రత్యక్ష పర్యవేక్షణకు ప్రాముఖ్యతనిస్తారు. ఆధిక్యం కలిగి ఉంటారు.

**వృషభం :** విదేశాలలో స్థిరపడిన ఆత్మీయ వర్గం యొక్క సహాయ సహకారాలు లభిస్తాయి.

**మిథునం :** నూతన వ్యాపారానికి ఏర్పడిన ప్రతిబంధకాలు తొలగిపోతాయి. ముఖ్యమైన రహస్యాలు తెలుసుకుంటారు.

**కర్కాటకం :** నిరాధారమైనటువంటి పుకార్లను ఏమాత్రం నమ్మరు. ఖర్చులు అదుపులో ఉంటాయి.

**సింహం :** లక్ష్య సాధన దిశగా పట్టుదలతో ముందుకు సాగుతారు. చర్చలు ఫలవంతంగా సాగుతాయి.

**కన్య :** ముఖ్యమైన విషయాలను ఇతరులకు అప్పగిస్తారు. సాఫ్ట్‌వేర్ రంగంలోని వారికి అనుకూలం.

**తుల :** స్వల్పమైన ఒడిదుడుకులు ఉన్నప్పటికీ వాటిని అధిగమించి పనులను చక్కబెట్టుకోగలుగుతారు.

**వృశ్చికం :** సెల్ఫ్ డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు అవసరం. వృత్తి ఉద్యోగాల పరంగా ఉన్నతిని సాధిస్తారు.

**ధనుస్సు :** న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరుపుతారు. వస్తువుల మరమ్మత్తుల సూచన.

**మకరం :** ఇతరుల బాధ్యతను కూడా మీరే నిర్వహించవలసి వస్తుంది. వాహన యోగం.

**కుంభం :** ఎదుటివారి లోపాలను ఎత్తి చూపి, మీలోని లోపాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నాలు చేస్తారు.

**మీనం :** స్వలాభం లేకుండా ఏపనీ చేయరు. పరిస్థితులు అందుకు కారణం అవుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

22-11-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 292, పేజీలు : 12 వెల : 6.50



నేషనల్ హెరాల్డ్ కేసులో రూ. 751 కోట్ల ఆస్తులు సీజ్ 2లో

విభజన చట్టంలోని అంశాల అమలుపై కేంద్రం సమీక్ష 7లో


## చంద్రబాబుకు బెయిలుపై 'సుప్రీం'కు సిఐడి



**విజయవాడ,నవంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్‌డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు ఎపి హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంపై సిఐడి సుప్రీంకోర్టును ఆశ్రయించింది. బెయిల్‌మంజూరు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సిఐడి సుప్రీంలో సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేసింది, స్కిల్ డెవలప్‌మెంట్ కుంభ కోణం కేసులో చంద్రబాబు కీలక నింది తునిగా ఉన్నారు.52 రెండు రోజుల పాటు ఆయన రాజమండ్రి సెంట్రల్ జైల్‌లో జ్యూడిషియల్ రిమాండ్‌లో ఉన్నారు.ఆయనకు హైకోర్టు పూర్తిగా ఆరోగ్య కారణాలపై నాలుగు వారాల మధ్యంతర బెయిల్ ఈ నెల28వరకు ఇచ్చింది.ఈ క్రమంలో ఆయనకు సోమవారం ఏపీ హైకోర్టు పూర్తి స్థాయి బెయిల్ ఇచ్చింది.

చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ సందర్భంలో ఇచ్చిన షరతులు మాత్రం ఈ నెల28 వరకు అమలులో ఉంటాయని స్పష్టం చేసింది.ఈ నెల 29 తరువాత ఆయన రాజకీయ సమావే శాలు, ర్యాలీల్లో పాల్గొన వచ్చునని తెలిపింది. ఇందుకు చంద్రబాబు అనారోగ్య కారణాలను ఆయన తరపు న్యాయవాదులు లేవనెత్తిన కొన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుంది.ఈ క్రమంలో హైకోర్టు చంద్రబాబుకు బెయిల్ ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్‌ను దాఖలు చేసింది. పిటిషన్‌ను భారత అత్యున్నత న్యాయస్థానం విచారణకు స్వీకరించింది.

**ఐఆర్ఆర్ కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ 23కి వాయిదా**

ఐఆర్ఆర్ అలైన్‌మెంట్‌లో అవకతవకల అభియో గాలు ఎదుర్కొంటున్న విపక్షనేత చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ ఈనెల 23కి వాయిదా పడింది.రాజధాని రింగ్‌రోడ్డు(ఐఐఆర్) కేసులో టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుపై సిఐడి తీవ్ర అభియోగాలు చేసింది.దాంతో ఆయన ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.

ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్‌పై హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఈకేసులో వాదనలు విన్పించడానికి, కొన్ని డాక్యుమెంట్లు సమర్పించడానికి కొంత వ్యవధి కావాలని సిఐడి న్యాయవాదులు హైకోర్టును అభ్య ర్ధించారు.

దీంతో హైకోర్టు కేసు విచారణను ఈ నెల23కి వాయిదా వేసింది. సిఐడి అభియోగించిన పలుకేసుల్లో నిందితునిగా చంద్రబాబు ఉన్నారు. స్కిల్ స్కామ్ కేసులో విజయవాడ ఏసీబీ కోర్టు ఆయన రిమాండ్ విధించింది. అనంతర పరిణా మాల్లో ఆయనకు హైకోర్టు షరతులతోకూడిన మధ్యంతర బెయిల్‌ఇచ్చింది.ఈ క్రమంలో సోమవారం ఆయన హైకోర్టు సాధారణ ≫2


ఫైబర్‌నెట్ కేసులో ఆస్తుల జప్తునకు ఎసిబి కోర్టు అనుమతి 2లో


## గ్రామీణ రహదార్లకు మహర్దశ

### రూ. 1045 కోట్ల పిఎంజిఎస్‌వై నిధులు మంజూరు

**రాజంపేట అర్బన్, నవంబరు 21 ప్రభాతవార్త :** రాష్ట్రంలో గ్రామీణ రహదారులకు మోక్షం లభించ నుంది. పంచాయతిరాజ్‌శాఖ ద్వారా నిర్మించిన రోడ్లు అస్తవ్యస్థంగా మారాయి. ఈ రోడ్లను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖకు పంపింది. ఈ మేరకు రాష్ట్రంలో పిఎంజిఎస్‌వై ద్వారా గ్రామీణ రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు మంగళవారం పంచాయతిరాజ్‌శాఖ ఇంజనీరింగ్ చీఫ్ టెండరు ఉత్తర్వులను జారీ చేశారు. 1045 కోట్ల రూపాయల వ్యయంతో గ్రామీణ రహదారు లను నిర్మించనున్నారు. ఈనెల 15న రాష్ట్ర ప్రభుత్వం రహదారుల నిర్మాణానికి పరిపాలనపర మైన ఉత్తర్వులు జారీ చేయగా తాజాగా ఇంజనీరింగ్ చీఫ్ రోడ్ల పనులకు సంబంధించి టెండరు నోటిఫికేషన్‌ను ప్రకటించారు. ఈ ఉత్తర్వుల ప్రకారం రాష్ట్రంలో 916.22 కిలోమీటర్ల పొడవైన 115 రహదారులను నిర్మించనున్నారు. ఈ రోడ్ల నిర్మాణానికి 576.15 కోట్లు నిధులు ఖర్చు చేస్తారు.

అలాగే కడప జిల్లాలోని పాపఘ్ని నదిపై 22 కోట్ల వ్యయంతో హైలెవల్ బ్రిడ్జిని నిర్మించనున్నారు. ఇదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లోని పలునదులు, వంకలు, వాగులపై హైలెవల్ వంతెన లను 72 చోట్ల నిర్మించనున్నారు. ఈ బ్రిడ్జిల నిర్మా ణానికి 469 కోట్ల నిధులు ఖర్చు చేయనున్నారు. ఈ మేరకు టెండరు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యం




మంగళవారం విజయవాడలో మత్స్యకారకుటుంబాలకు డిబిటి ద్వారా రూ.161.86కోట్లు జమచేసిన సిఎం. చిత్రంలో మంత్రి సీదిరి అప్పలరాజు ఉన్నారు.

### జీవనోపాధి కోల్పోయిన 24,458 మత్స్యకార కుటుంబాలకు రూ. 161.86 కోట్లు జమ

### రాష్ట్ర వ్యాప్తంగా 26 ఆక్వాహబ్‌లు, 4 వేల రిటైల్ దుకాణాలు ఏర్పాటు: సిఎం జగన్

### ప్రపంచ మత్స్యకార దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సిఎం

**విజయవాడ, నవంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** మత్స్య కారుల సంక్షేమానికి ప్రభుత్వం పరిపూర్ణ సహకారం అందిస్తాం దని సిఎం జగన్ స్పష్టం చేసారు.వారి జీవన ప్రమాణాలు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఓఎన్జీసీ పైపులైన్ వల్ల నష్టపోయిన మత్స్యకార కుటుంబాలకు సిఎం జగన్ తన వ్యక్తిగత కార్యాలయంనుంచి వారి ఖాతాలకు నిధులు విడుదల చేసారు.ముందుగా ఆయన ప్రపంచ మత్స కారుల దినోత్స వం సందర్భంగా సిఎం జగన్ వారికి శుభాకాంక్షలుతెలిపారు. వర్చు వల్ విధానంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాలోని 24,458 మంది కుటుంబాలకు రూ.161.86 కోట్లను సిఎం జగన్ విడుదల చేసారు.ఈ కార్యక్రమాన్ని సూళ్లూరుపేటలోనే జరుపుకోవాలని అనుకున్నామన్నారు. వర్షాల తాకిడి వల్ల అక్కడికి చేరుకొనే పరిస్థితి లేక పోస్ట్‌ఫోన్ చేసుకున్నాం, మనం ఇవ్వాలనుకున్న చేయాలనుకున్న ఆర్థిక సాయం ఆగిపోకూడదనే ఉద్దేశంతో ఓఎన్జీసి పైపులైన ద్వారా నష్టపోతున్న మత్స్యకారులందరికి ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామ న్నారు. తిరుపతిజిల్లా వాకాడు మండలం రాయద ≫2

# వివిధ దేవాలయాల్లో 59 మంది గ్రేడ్-3 ఇఒలు

### నియమిస్తున్నట్లు ప్రకటించిన దేవాదాయ మంత్రి సత్యనారాయణ

### రాష్ట్రంలో టిడిపికి భవిష్యత్తు లేదు: మంత్రి




**విజయవాడ,నవంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని వివిధ దేవాలయాల్లో ఎపిపిఎస్సీ ద్వారా 59 మంది గ్రేడ్-3 ఈవోల నియామకం చేపట్టినట్లు ఎపి ఉపముఖ్యమంత్రి (దేవాదాయ, ధర్మాదాయ మంత్రిత్వశాఖ) కొట్టు సత్యనారాయణ తెలిపారు. ఇప్పటికే వీరిలో 54 మందికి అలాట్ మెంట్ ఇచ్చామన్నారు.రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి భవిష్యత్తు లేదన్నారు.ఆ పార్టీ జనసేనతో కలిసి తమ పార్టీపై పోటీ చేసినా, గెలవలేదని స్పష్టం చేసారు.

మంగళవారం ఆయన ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధి విషయంలో తమ పార్టీ ఒక నిర్దిష్ట కార్యా చరణతో పనిచేస్తుందన్నారు. రూ.549 సిజిఎఫ్ నిధులతో దేవాలయాల పునరుద్ధరణ చేస్తున్నామ న్నారు. కొత్త వాటిని నిర్మిస్తున్నామన్నారు.త్వరలో రాష్ట్రంలోని 8వేల దేవాలయాలకు ధూపదీప నైవేద్య పథకం కింద ఆలయానికి రూ.5వేలు ఇస్తామన్నారు.తిరుపతిలో హాథీరామ్ మఠానికి చెందిన మహంత్ అర్జున్‌దాస్‌ను తొలిగిస్తూ ధార్మిక పరిషత్ నిర్ణయించింది.ఆయనపై 16 అభియోగాలు రుజువు అయ్యాయని తెలిపారు.త్రిమెన్ కమిటీ ఇచ్చిన నివేదిక సిఫార్సు మేరకు అర్జున్ మహంత్‌ను తొలిగిస్తూ ధార్మిక పరిషత్ ఏక గ్రీవంగా నిర్ణయం తీసుకుందన్నారు.ఆయన స్థానంలో రమేష్‌నాయుడు అనే వ్యక్తిని మఠం బాధ్యులుగా నియమించామన్నారు. రాష్ట్రంలో గత మూడు నెలలుగా చోటు చేసుకున్న పరిణామాలు గమనిస్తే చంద్రబాబుకు ప్రజల్లో ఎటువంటి గుర్తింపు ఉందో తెలుస్తుందన్నారు.

అక్రమాలకు పాల్పడి, తప్పులు రుజువై జైలుకు వెళ్లిన చంద్రబాబు చివరికి ఆరోగ్యాన్ని సాకుగా పెట్టుకుని బెయిల్ పొందాడన్నారు.అనేక రోగాలు న్నట్లు వైద్యులు ద్వారా ఎటువంటి వైద్య పరీక్షల నివేదికలు సృష్టించుకొన్నాడో ప్రజలందరికి తెలుసునన్నారు.

ఆయనకు బెయిలు రాగానే కొన్ని ప్రసార మాధ్య మాలు న్యాయమూర్తులు అనని వ్యాఖ్యలనురాసి, ఆయన నీతిమంతుడని నిరూపించే ప్రయత్నం చేస్తున్నాయన్నారు.ఇక టిడిపి-జనసేన నడుమ పొత్తుకుదిరినా అంతర్గతకుమ్ములాటలు ముదురుతు న్నాయన్నారు.వచ్చే ఎన్నికల్లో తమ పార్టీనే గెలు స్తుందన్నారు.మళ్ళీ సీఎం జగన్‌నే అన్నారు.



## మత్స్యకారుల సంక్షేమంపై సర్కార్‌కు ఏదీ చిత్తశుద్ధి?

### ఉమ్మడి ప్రభుత్వం రాగానే ప్రణాళికాబద్ధంగా అడుగులు : పవన్

**అమరావతి, నవంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** కడలినీ, కాయకష్టాన్ని నమ్ముకుని ఆటుపోట్లతో జీవనం సాగిస్తున్న మత్స్యకారులకు ప్రపంచ మత్స్య కారుల దినోత్సవ శుభాకాంక్షలు అని జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపడి సంపూర్ణ ఆనందంతో ఉండాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. రాబోయే ఉమ్మడి ప్రభుత్వంలో ఆ దిశగా అడుగులు వేస్తామన్నారు. మెరైన్ ఫిషింగ్‌కు తగ్గట్టు సుదీర్ఘ తీరం ఉన్న మన రాష్ట్రంలో, ఇన్ ల్యాండ్ ఫిషింగ్‌కు అనువుగా ఎన్నో జల వనరులు ఉన్నాయన్నారు. కానీ మన మత్స్యకారులకు తగిన జీవనోపాధి లేకపోవటంతో ఇతర రాష్ట్రాలకు వలసలు పోతున్నారన్నారు. మత్స్యకా రుల సంక్షేమ, ఉపాధి కల్పనపై రాష్ట్ర ≫2



## వైకుంఠద్వార దర్శనంలో తప్పని కష్టాలు!

### తిరుపతిలో 9చోట్ల ఆఫ్‌లైన్ సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు

### డిసెంబరు 22నుండి మంజూరు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసంలో ఎంతో విశిష్టమైన వైకుంఠ ఏకాదశి,ద్వాదశి ఘడియల్లో తెరచుకునే 'వైకుంఠద్వార దర్శనాలకు' సామాన్యభక్తులకు కష్టాలు తప్పవా?!అనే విమ ర్శలు మొదలయ్యాయి. వైష్ణవాలయాలలో ఎంతో పవిత్రమైన ముక్తి మార్గం వైకుంఠద్వారం దర్శనం కోసం లక్షలాదిమంది సామాన్యభక్తులు విశ్వాసంతో ఆలయాలకు చేరుకుంటారు. ఆ రోజుల్లో సామాన్య భక్తులు చేరుకుంటే వారికి సౌకర్యాలు, సదు పాయాలు కల్పన తలకుమించిన భారంగానే ఉంటుంది. ఈ ఏడాది ముందుగానే తిరుమల తిరు పతి దేవస్థానం తిరుమల ఆలయంలో డిసెంబర్ 23వతేదీ నుండి 2024 జనవరి 1వరకు వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి ఇప్పటికే 300రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు 2.25 లక్షలు టిక్కెట్లు ఆన్‌లైన్‌లోవిడుదల చేయ డంతో బుక్‌అయ్యాయి. రోజుకు సరా సరి ≫2

## ఒంగోలు రిమ్స్‌లో స్టూడెంట్ల బాహాబాహీ



తరగతి గదిలోనే కొట్టుకుంటున్న విద్యార్థులు

### రెండు వర్గాల మధ్య యుద్ధకాండ

### ఒకరిపై ఒకరు ఫిర్యాదు

### ఘటనపై విచారణకు అధికారులు ఆదేశం

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** ఒంగోలు ప్రభుత్వ వైద్యశాలలో వైద్యవిద్యార్థుల పిడిగుద్దుల యుద్ధం కొనసాగింది. తరగతి గదిలోని ఇరు వర్గాలు బాహాబాహీకి దిగి తీవ్ర స్థాయిలో వివాదానికి తెరతీశారు. దేవాలయం లాంటి తరగతి గదిలోనే వీధిరౌడిల్లా వ్యవహరించి ఘర్షణకు దిగారు. ఒక్కసారిగా చోటు చేసుకున్న ఉద్రిక్త వాతావరణంతో ఏం జరుగుతుందోనన్న భయానక వాతావరణంలో విద్యార్థులు పరుగులు తీశారు. వివరాల్లోకి వెళ్తే.. గతంలో రెండు వర్గాల మధ్య ఇదే రీతిలో ఘర్షణ చోటు చేసుకోవడంతో ప్రిన్సిపాల్ వెంకటరమణ సమగ్ర విచారణ చేసి ఒక వర్గం విద్యార్థులను హాస్టల్ నుంచి పంపించి వేశారు. మెడికల్ కళాశాలలో మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు రెండు వర్గాలుగా విడిపోయి హాస్టల్ మెస్ విషయంలో కొంతమంది కాంట్రాక్టర్ ద్వారా నడపాలని, మరికొంత మంది విద్యార్థుల ద్వారా నడపాలని పంతానికి దిగారు. కొంతమంది మద్యం తాగి వచ్చి తరచు వివాదాలు దిగుతున్నందున ఆగష్టు నెలలో ఈ విషయంపై సమగ్ర విచారణచేసి ప్రిన్సిపాల్ కొంత మంది విద్యార్థులపై చర్యలు తీసుకోవడం జరిగింది. తరచు ఘర్షణలకు దిగుతున్న కొంత మంది మూడో సంవత్సరం విద్యార్థులను హాస్టల్ నుంచి బయటకు పంపించివేశారు. ప్రవేటు హాస్టల్‌లో ఉంటూ ఆ వర్గం విద్యార్థులు క్లాసులకు హాజరవుతూ ఉన్నారు. ప్రభుత్వ హాస్టల్‌లో లేకుండా బయటకు పంపించేందుకు కారణమైన కొంత మంది విద్యార్థులపై అక్కసు పెంచుకున్నారు.

ఈ నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్న సమయంలో సెమినార్ జరుగు తుండగా ఇద్దరు విద్యార్థులు ఒకరిపై ఒకరు హేళన చేసుకోవడం జరిగింది. ఈ విషయం మరింత ఘర్షణకు దారి తీసింది. కళాశాల అధ్యాపకులు క్లాస్ నుంచి వెళ్లిపోయిన తరువాత తరగతి గదిలోనే ఒకరిపై ఒకరు కాళ్లు చేతులతో దాడి చేసుకున్నారు. ఈవ్యవహారం ప్రిన్సిపాల్‌కుతెలియడంతో ఇరు వర్గాలను పిలిపించి చర్యలు తీసుకునేందుకు ఉపక్రమించారు. ఆ గొడవలో ఇరు ≫2


ఇజ్రాయెల్‌తో సంధికి చేరువవుతున్నాం 5లో





అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ ఆసియా ఫుట్‌బాల్ కన్ఫెడరేషన్ ప్రత్యేక అవార్డు అందుకున్న దృశ్యం

## అనంతపురం స్పోర్ట్స్ అకాడెమీకి ఎఎఫ్‌సి అవార్డు

### కౌలాలంపూర్‌లో జరిగిన కార్యక్రమంలో అవార్డు అందుకున్న అకాడెమీ

**అనంతపురం, నవంబరు 21 ప్రభాతవార్త బ్యూరో :** రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ యొక్క అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ (ఎఎస్ఎ), ఆసియా ఫుట్‌బాల్ కన్ఫెడరేషన్ ద్వారా క్షేత్రస్థాయి ప్రత్యేక అవార్డు-2023ను నవంబరు 21న అందుకుంది. కౌలాలంపూర్‌లో నవంబర్ 21న నుంచి 23వ తేది వరకు జరుగుతున్న 3వ ఎఎఫ్‌సికాన్ఫరెన్స్‌లో నిర్వ హించబడిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో ఈఅవార్డును అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ డైరెక్టర్ సాయి కృష్ణ పుల్లూరు అందుకున్నారు. 2000 సంవత్సరంలో అనంతపురంలో ప్రారంభమైన అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ, క్షేత్రస్థాయి ఫుట్ బాల్ అభివృద్ధిలో విశేషకృషి చేసినందుకుగాను ఉత్తమ క్షేత్రస్థాయి ప్రాజెక్టుగా ఈగుర్తింపును అందు కుంది. అనంతపురం స్పోర్ట్స్ అకాడమీలోని ఫుట్ బాల్ ప్రోగ్రామ్‌కు ఆసియా ఫుట్‌బాల్ కన్ఫి డరేషన్ నుంచి ఉత్తమ క్షేత్రస్థాయి ఫుట్‌బాల్‌ప్రాజెక్టు కేటగిరి కింద ఈ ప్రత్యేక గుర్తింపును పొందడం చాలా సంతోషం. ఈ అవార్డు ప్రధానం చేసిన ఆసియా ఫుట్‌బాల్ కాన్ఫెడరేషన్, అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్యలకు కృతజ్ఞతలుఅని అవార్డు అందు కున్న ఏఎస్ఏ డైరెక్టర్ సాయికృష్ణ పుల్లూరు అన్నారు.

వార్త

అశ్రద్ధ చేయబడిన తోట కలుపుతో నిండినట్లే, అశ్రద్ధ చేయబడిన సామర్థ్యం వాడి నశిస్తుంది.

- ఎథెల్ ఆర్ ఏజ్

# పటిష్టమైన విత్తన చట్టమే పరిష్కారం!

భాధపడడం తప్ప బాధించడం తెలియని అన్నదాతల్లో ఇటీవల కాలంలో సహనం, ఓర్పు సన్నగిల్లి ఆందోళనల బాట పడుతున్నారు. తమకు ఎంతటి నష్టంజరిగినా ఎవరు ఎంతగా మోసగించినా తమలోతాము కుళ్లికుళ్లి మనసులోనే బాధపడి చివరకు ప్రాణత్యాగం చేయడానికైనా సిద్ధపడతారేతప్ప తమను దగా చేసినవారిపై కక్షకట్టి దాడులు చేసేందుకు సాహసించకపోయేవారు. పంటలకు గిట్టుబాటు ధర రాకపోయినా దళారుల హస్తలాఘవంతో కోలుకోలేని దగాకు గురవుతున్నా తమ ఖర్మకు తామే బాధపడుతూ మౌనరోదనతో ఇంటిమొఖం పట్టేవారు. కానీ ఇటీవల కాలంలో రోడ్లపైకి రావడం, ధర్నాలు, నిరసనలు లాంటి కార్యక్రమాలుతెలిపేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. అంతేకాదు ఓట్లకోసం తమ దగ్గరికి వస్తున్న వివిధ పార్టీల నాయకులను నిలదీస్తున్నారు. గతంలో ఈ సంప్రదాయం కొంతవరకుఉన్నా ఇప్పుడు పెరిగిందనేచెప్పొచ్చు. ప్రచారాలకు వస్తున్న నాయకులను కొన్ని గ్రామాల్లో నిలదీస్తున్నారు. గతఎన్నికల్లో ఇచ్చిన హామీల గురించి ప్రస్తావించి ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నిస్తున్నారు. సమస్యల ఊబిలో కూరుకుపోతున్న రైతన్నల నుండి నేతలు నిరసనలు ఎదుర్కొంటున్నారు. ఆరుగాలం అష్టకష్టాలుపడి పండించి తెచ్చినపంటలను అమ్ముకోవడంలో వారు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. దేశవ్యాప్తంగా చూసినా అధికశాతం మార్కెట్‌యార్డుల్లో దళారులదే రాజ్యం. కొలతల్లో మోసం, ధరలను నిర్ణయించడంలో దగా, ఒక్కటేమిటి ఎక్కడవీలైతే అక్కడ చేతివాటం ప్రదర్శించేందుకు దళారులు నిత్యంపొంచి ఉంటూనే ఉన్నారు. రైతులు మోసపోతూనే ఉన్నారు. మోసపోయేవారు ఉన్నంతకాలం మోసం చేసేవారు ఉంటారన్నట్టే ఈ దళారీ వ్యవస్థ ఉన్నంతకాలం రైతులకు ఈ బాధలు తప్పవు. అందుకే విత్తేదగ్గర నుంచి విక్రయించేవరకు అన్నిస్థాయిల్లో దగా జరుగుతున్నది. దీనిని నిరోధించేందుకు పాలకులు ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. ఇప్పుడు తెలంగాణలో రబీసీజన్ ఆరంభంకాబోతున్నది. పంటకు విత్తనాలు మూలం. యేటా ఎందరో రైతులు నకిలీ విత్తనాలతో మోసపోయి ప్రాణాలు తీసుకుంటున్నారు. మరొకపక్క నకిలీ, నాసిరకం విత్తనాలు సరఫరా చేసేవారిపై పటిష్టమైన చర్యలు తీసుకుంటామని, వదిలిపెట్టే ప్రసక్తే లేదని, పిడి చట్టాన్ని ప్రయోగించి కటకటల వెనక్కి పంపేందుకు వెనుకాడమని పాలకులు హెచ్చరికల మీద హెచ్చరికలు జారీచేస్తున్నా ఈ నకిలీవిత్తనాలవ్యాపారులు అవేమీ పట్టించుకునే పరిస్థితిలో లేరు. యేడాదియేడాదికి ఈ నకిలీ విత్తన వ్యాపారం దేశవ్యాప్తంగా ముఖ్యంగా తెలుగురాష్ట్రాల్లో అంతకంతకు పెరిగిపోతున్నది. రైతుల అవసరాలను, డిమాండ్‌ను ఆసరాగా తీసుకొని ఈ నకిలీవిత్తనాలు భారీఎత్తున సరఫరాచేస్తున్నారు. ప్రతియేడాది సీజన్ ఆరంభంలో అధికారులు చేస్తున్న దాడుల్లో వేలాదికోట్ల రూపాయలువిలువైన నకిలీ, నాసిరకం విత్తనాలు పట్టుబడుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా టాస్క్ ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేసింది. కేంద్రప్రభుత్వం అనుమతి లేకుండా పర్యావరణానికివిఘాతం కలిగించే హెర్బిసైట్ టాలరెంట్ (హెచ్‌టి)విత్తనాలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, గుజరాత్, కర్ణాటక, తదితర రాష్ట్రాల్లో యధేచ్ఛగా విక్రయాలు జరుగుతున్నాయి. ఈ విత్తనాలు విత్తిన రైతు లు కలుపును నియంత్రించేందుకు గ్లైక్కోసెట్ అనేఅత్యంత విషపూరిత రసాయనాన్నిపిచికారీ చేస్తారు. ఇది చల్లిన ప్రాంతంలో హెచ్‌టి పత్తి మొక్కలు తప్ప మిగతా అన్నిమొక్కలు చనిపోతాయి. ఈ రసాయనాన్ని వాడితే పర్యావరణం దెబ్బతిని మానవజీవనానికి విఘాతం కలుగుతుందనే ఉద్దేశ్యంతో కేంద్రప్రభుత్వం ఈ విత్తనాలను అనుమ తించడం లేదు. అయినా లేబుళ్లను మార్చి రకరకాల పేర్లతో కొన్ని ప్రైవేట్ కంపెనీలు రైతులకు అమ్ముకుంటున్నారు. ఇక కూరగాయలకు సంబంధించిన నకిలీవిత్తనాలకు అదుపే లేకుండాపోతున్నది. రసీదులు, బిల్లులులాంటి ఎలాంటి ఆధారాలు లేకుండా కోట్లాది రూపాయల విలువైన కూరగాయల విత్తనాలు ఇతరరాష్ట్రాల నుంచి తెలుగురాష్ట్రాలకు తెప్పించుకొని అమ్ముకుంటున్నారు. వీటికి రైతులు అడిగినా ఎలాంటి రసీదులు ఇవ్వకుండా ఆధారాలులేకుండా చూసుకుంటున్నారు. ఈ వ్యాపారం ఇక్కడా అక్కడాఅనికాదు. తెలుగురాష్ట్రాల్లో బాహాటంగా జరుగుతున్నా అధికారులకు స్పష్టంగాతెలిసినా మౌనంగా ఉండిపోతున్నారు. రబీ సీజన్‌కు సంబంధించిన సాగు ప్రారంభం కావడంతో పెద్దఎత్తున ఈ నకిలీ, నాసిరకం విత్తనాలు చేరుకున్నట్లు సమాచారం. ప్రభుత్వపరంగా ఎన్ని చర్యలు తీసుకుంటున్నా విత్తనాల కొరత దృష్ట్యా ఈ నకిలీవ్యాపారులపై ఆధారపడక తప్పడం లేదు. అసలు ఈ వ్యాపారాన్ని అడ్డుకునేందుకు గత రెండు, మూడు దశాబ్దాలుగా పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం సఫలీకృతం కావడం లేదు. పోలీసులన్నా, చట్టాలన్నా వ్యవసాయ అధికారులన్నా పాలకులు చేస్తున్న హెచ్చరికలన్నా ఆ వ్యాపారుల్లో భయభక్తులు లేకుండాపోయాయి. ఇందుకు ఎన్నో కారణాలున్నా లోపభూయిష్టమైన విత్తన చట్టమే ప్రధాన కారణంగా చెప్పొచ్చు. ఆ చట్టం రైతుల కంటే దళారులకే ప్రయోజనకరంగా ఉంది. ఆ చట్టాన్ని మార్చాలని, దానిస్థానంలో పటిష్టమైన కొత్తచట్టం తేవాలని ఏనాటి నుంచో ప్రయత్నాలు చేస్తున్నా ఫలించడం లేదు. విదేశాల్లో నకిలీ, నాసిరకం విత్తనాలతో మోసం చేసిన దళారులపై తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నారు. అలాంటి చర్యల కారణంగా చైనా లాంటి దేశాల్లో నకిలీ విత్తనాలు లేవు. దేశంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యల్లో విత్తనాల్లో మోసపోయిన వారిసంఖ్య తక్కువేమీ కాదు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. వారికున్న ఒక్క ఉపాధిని వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన అవసరం ఉంది.

గతాన్ని సమీక్షించుకొనని వాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశలేనివాడు మనిషిగా మనలేడు.



పెంట్రో

చిలుక పలుకుల్లాగా మనం ఎన్నో వల్లెవేస్తూ వాటిని ఆచరించకపోవడానికి శారీరక బలహీనత, బలహీనమైన మనస్సులే ప్రధాన కారణం.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### దిగజారుతున్న రాజకీయాలు!

తెలంగాణ ఎన్నికల తీరుతెన్నులు ఈ రోజుల్లో చూస్తుంటే రాజకీయాలు ఇంత దిగజారిపోతాయని ఊహించలేదు. ఎవరు ఏపార్టీనుండి ఎప్పుడు బయటికిపోతారో, ఎప్పుడు ఇతర పార్టీలో రాత్రికిరాత్రి చేరతారో అంతా రాజకీయ మాయలాగుంది. ఏ పార్టీకి నైతిక, రాజకీయ విలువలు లేవు. అంతా వ్యాపారం. పదవీ వ్యామోహం, మోసపూరిత ఆలోచనలు అధికార పార్టీవారు నయానా భయానా అధికార అండదండలతో అందరిని దగ్గరికి రప్పించుకుంటుంది. ప్రతిపక్షాలు అధికారంలోకి వస్తే పదవి తప్పకుండా ఇస్తామని ఆశలు పెడుతూ ఇతర పార్టీ వారిని ఆకర్షిస్తుంది. ఇకపోతే ప్రజలు కూడా తెలివి మీరి డబ్బుకు దాసోహం. రాజకీయ సమావేశాలు ఎక్కడ చూసినా విపరీత జనం. అన్ని పార్టీల వారికి అంతులేని జనం. ప్రజలు కండువాలు మార్చి దినసరి డబ్బుతో అందరిని తృప్తి పరుస్తున్నారు. రోజు కూలి కంటే ఎక్కువ డబ్బు వస్తుందని ప్రజలు విపరీతంగా సమావేశాలకు హాజరువుతున్నారు. డబ్బు, ఉచిత భోజనం, మద్యం. ఇంకా ఏమి కావాలి? గొప్ప అవకాశం ప్రజలకు. మరి పోలీసు వారు పట్టుకునే డబ్బు, మద్యం ఎవరిది? ఎక్కడి నుండి వచ్చింది. కేవలం ఎన్నికలకు సంబంధం లేని డబ్బును, నగలను పట్టుకొని ఘనకార్యం సాధించినట్లు ఎన్నికల సంఘం ప్రగల్భాలు.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, రామగిరి వీధి, నల్గొండజిల్లా

### ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి

ప్రతీ నెలా మూడో శుక్రవారం ఆర్డీఐడేగా పరిగణించి, దరఖాస్తులను అప్పీళ్లను సత్వరమే పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నట్టు ఆంధ్రప్రదేశ్ సమాచారం కమిషనర్ ఇటీవల మీడియాతో చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో సమాచార హక్కు చట్టం అమలు అవుతున్నదీ లేనిదీ అలాగే ఆర్టీఐ డే సెక్షన్ 4(1)బి అమలు, మొదలగు అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్‌లు ఇబ్బడి ముబ్బడిగా ఆకస్మిక తనిఖీలు జరపాలి.

-శీరాపు శ్రీనివాసరావు, విజయనగరం జిల్లా

### పుస్తక పఠనంపై ఆసక్తి పెంచాలి

నేటి విద్యార్థిలోకం పుస్తక పఠనంపై నిర్లక్ష్యం వహిస్తోంది. పుస్తక పఠనం వల్ల ఎన్నోతెలియని విషయాలు తెలుస్తాయి. ప్రతీ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లోనూ, విశ్వవిద్యాలయాల్లోనూ గ్రంథాలయాలు విధిగా ఉండాలి. ఒక పీరియడ్ పుస్తక పఠనపీరియడ్‌గా ఉండాలి. విద్యార్థులు తమకు నచ్చిన పుస్తకాలుచదువుకొనేలా ఉపాధ్యాయులు చూడాలి.

- వి.కనకమ్మ, విశాఖపట్నం

### వాట్సాప్ గ్రూపుల ప్రయోజనం

జాతి, మత విభేదాలు, ప్రాంతీయాభిమానాలు విస్మరించి అందరూ ఒకే మానవజాతికి చెందినవారమని, అందరూ భారతీయులని భావించాలనే ప్రబోధాలు సర్వత్రా వినబడతాయి. నాయకులు వేదికపై ఉపన్యాసాలు ఇస్తూనే ఉంటారు. సంకుచిత భావాలు ఉండరాదని వాట్సాప్ గ్రూపులలో కులమత సంఘాలు, రాజకీయ పార్టీల సంఘాలు పుట్టడం మంచి శుభపరిణామమే! జాతి సమైక్యతను కోరేవారు ఈ గ్రూపులలో ఉన్నారు. అయితే తమ అభివృద్ధికి పాటుపడినట్లే తమ వాట్సాప్ గ్రూపు అభివృద్ధికి కూడా అన్ని విధాలా కృషి చేయాలి. అప్పుడే మంచి ఫలితాలను చూడగలం. సమాజంలో జరిగే అన్ని మంచి విషయాలనుగ్రూపులోని వారందరికీ తెలియచేసి, సభ్యులను చైతన్యపరచాలి. ఈవాట్సాప్ గ్రూపులద్వారా ఇతరులతోవిరోధం పెట్టుకోకుండా స్నేహాన్ని పెంపొందించుకోవడం ఎంతో అవసరం.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### కాంగ్రెస్ సత్తా చాటేనా?

ఇప్పుడే కాదు గతంలోనూ కాంగ్రెస్‌పార్టీ అపజయాలను చవిచూసింది. ఎమర్జెన్సీ సమయంలో జరిగిన ఎన్నికలలో అయితే మరింత దారుణ పరాజయాన్ని ఎదుర్కొంది. అయితే ఈ పరాజయం ఉత్తరభారతంలోనే కావటం గమనార్హం. దక్షిణ భారతంలో మాత్రం ఘన విజయం సాధించి అందరిని విస్మయానికి గరి చేసింది. తెలుగు ప్రజల ఆదరాభిమానాలతో 42/42 లోక్‌సభ స్థానాలను గెలుచుకుంది కాంగ్రెస్‌పార్టీ. 1980లో జరిగిన ఎన్నికలలో మరోసారి తెలుగుప్రజల ప్రేమాభిమానాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగలిగింది. 1991 తర్వాత ఎన్నికలలో గెలిచిఅధికారాన్ని అందుకోలేకపోయినా అత్యధికలోక్‌సభ స్థానాలను గెలుచుకుని తెలుగునాట తనకు తిరుగులేదని నిరూపించుకుంది. అలానే ఈ మధ్య కర్ణాటక శాసనసభ ఎన్నికలలో అద్భుత విజయాన్ని అందుకుంది. తమకు మంచిచేసినవారిని ప్రజలు ఎన్నటికీ మరిచిపోరని ఫలితాలు రుజువు చేస్తున్నాయి.

-మిథునం, హైదరాబాద్

### సింహం నవ్వుతుంది

తమ నాయకుడు సింహం అని సింహంలా బతుకుతున్నారని, సింహాన్ని ఎవరూ ఏమీ చేయలేరని, సింహంతో పోలుస్తూ మాట్లాడుతుంటారు. సింహం ఒక జంతువు. అడవిలో ఉండేది. క్రూరమైనది. జాలి, దయ, లేనిది. జింకలు, దుప్పిలు, గుర్రాలను చంపి తినేది. మనుషులని ఒక జంతువులా అదీ క్రూర జంతువుతో పోల్చడమేంటి? అంతకన్నా తమ నాయకుడు హుందాగా, ఎవరికి తలవంచకుండా గొప్పగా బతుకుతున్నారని అంటే బావుంటుంది.

-బి.పెంటయ్య, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రధాన పార్టీలకు గల్ఫ్ గుబులు!

**గల్ఫ్ సంక్షేమంపై ఇచ్చిన హామీలను నెరవేర్చని బిఆర్‌ఎస్‌కు గల్ఫ్ కార్మికులు దూరమైనారు. రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేక ఓటు ఎటు మళ్లుతుంది. ఎవరిని వరిస్తుందో చూడాలి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి కూడా గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి పెద్దగా చేసింది ఏమీలేదు. తెలంగాణ ఎన్నికల ప్రణాళికలో గల్ఫ్ సంక్షేమానికి కృషి చేస్తామని బిజెపి హామీ ఇచ్చింది. గల్ఫ్‌బోర్డు ఏర్పాటు చేస్తామని, గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల ప్రణాళికలో ప్రకటించింది. ఆయా నియోజకవర్గాలలో సంబంధిత అభ్యర్థులు సైతం గల్ఫ్ బాధితులకు న్యాయం చేకూరుస్తామని హామీల వర్షం కురిపిస్తున్నారు.**



రామ కిష్టయ్య సంగనభట్ల

గల్ఫ్ దేశాలలో నివసిస్తున్న 15 లక్షల మంది తెలంగాణ ప్రవాసి కార్మికులు, గత పదేళ్లలో గల్ఫ్ నుంచి తిరిగి వచ్చి గ్రామాలలో నివసిస్తున్న మరో 15 లక్షల మంది గల్ఫ్ రిటనీలు, వారి కుటుంబ సభ్యులు నవంబర్ 30న జరిగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తమ ప్రభావం చూపనున్నారు. ఒక ప్రవాసికి తన కుటుంబంలో ముగ్గురు, నలుగురు సభ్యులు ఉంటారనుకుంటే ఒక కోటి గల్ఫ్ ఓటు బ్యాంకు ఉన్నట్లే. ప్రధాన పార్టీల గెలుపు, ఓటములను ప్రభావితం చేయగలిగిన పరిస్థితి. తమ హక్కులు, సంక్షేమం కోసం గల్ఫ్‌కార్మికులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై చేస్తున్న పోరాటం ఇప్పుడు రాజకీయ మార్గాన్ని ఎంచుకున్నది. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్‌ఎస్, అధికారం కోసం అర్రులు చాస్తూ వేచి ఉన్న కాంగ్రెస్‌పార్టీలకు ఈ ఎన్నికల్లో గల్ఫ్ గండం పొంచి ఉంది. 1980 దశకంలో ఢిల్లీ కేంద్రంగా గల్ఫ్ గురించి తనకు ఎదురైన చేదు అనుభవాలను మరిచిపోలేని కెసిఆర్ గల్ఫ్ కార్మికుల అంశంపై కోపం, పగ పెంచుకున్నట్లు ఆయన సమకాలీకులు చెబుతుంటారు. గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తానని మాట తప్పడం, గల్ఫ్‌బోర్డు, ఎన్నారై పాలసీ అంశాన్ని మూలకు పడేయడం ఉత్తర తెలంగాణలో బిఆర్ఎస్‌ను ఆత్మరక్షణలోకి నెట్టివేసింది. తమ అభ్యర్థులను ఎలాగైనా గట్టెక్కించేందుకు తప్పనిసరి పరిస్థితుల్లో ఇటీవల డిచ్‌పల్లి సభలో తెల్లరేషన్ కార్డుదారులకు ఇవ్వనున్న రూ. 5లక్షల బీమా పథకాన్ని గల్ఫ్ కార్మికులకు కూడా వర్తింపచేస్తామని కెసిఆర్ హామీ ఇచ్చారు. భారీగా విదేశీ మారక ద్రవ్యాన్ని పంపిస్తూ, దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్న గల్ఫ్ కార్మికులు ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిరసనగా తమ గల్ఫ్ సంఘాల నేతలను ప్రత్యక్ష రాజకీయాల్లోకి దించారు. సిరిసిల్ల నుంచి గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక అధ్యక్షులు దొనికెని క్రిష్ణ ఇండిపెండెంట్‌గా టీవీ రిమోట్ గుర్తుతో మంత్రి కెటిఆర్‌తో తలపడుతున్నారు. నేతాజీ స్థాపించిన ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ టికెట్లపై సింహం





గుర్తుతో నాలుగు నియోజకవర్గాల్లో గల్ఫ్ లీడర్స్ రంగంలో ఉన్నారు. గల్ఫ్ జెఎసి ఛైర్మన్ గుగ్గిల్ల రవిగౌడ్ (వేములవాడ) గల్ఫ్ కార్మికులు, చెరుకు రైతులు, బీడీ కార్మికుల ఉమ్మడి అభ్యర్థి చెన్నమనేని శ్రీనివాస్‌రావు (కోరుట్ల), ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షులు స్వదేశ్ పరికిపండ్ల (నిర్మల్), గల్ఫ్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి బూత్కూరి కాంత (ధర్మపురి) నుంచి పోటీలో ఉన్నారు. ఐదు స్థానాల్లో పోటీలో ఉన్న గల్ఫ్ సంఘాల నాయకులకు ఓటు వేసి గెలిపించాలని సౌదీ అరేబియా, యూఏఈ (దుబాయి), ఓమాన్ (మస్కట్), కువైట్, ఖతార్, బహరేన్, ఆరు అరబ్ దేశాలతో పాటు సింగపూర్, మలేసియా తదితర దేశాల నుంచి గ్రామాలలోని తమ కుటుంబ సభ్యులకు పెద్దఎత్తున వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, జూమ్, బోటిమ్, ఐఎంఒ లాంటి యాప్‌లతో ఆడియో, వీడియో, కాల్స్ చేస్తున్నారు. రాజకీయ యుద్ధానికి స్మార్ట్‌ఫోన్లు ఆయుధాలుగా మారాయి. గల్ఫ్‌దేశాలలో నివసిస్తున్న వారు, గల్ఫ్ రిటనీలు కలిసి విలేజ్ డయాస్పోరా (గ్రామ ప్రవాసి) వాట్సాప్ గ్రూపుల ద్వారా రాజకీయంగా సంఘటితమవుతున్నారు. వివిధ దేశాలలో నివసిస్తున్న వలస కార్మికులు ప్రత్యక్షంగా ఒకరినొకరు కలుసుకోవడం వీలు కానందున వాట్సాప్ గ్రూపులను రాజకీయ వేదికలుగా ఉపయోగించుకుంటున్నారు. గల్ఫ్ వలసలు అధికంగా ఉన్న ముథోల్, ఖానాపూర్ (ఎస్టీ) చొప్పదండి (ఎస్సీ) బాల్కొండ, ఆర్మూర్, జగిత్యాల, ఎల్లారెడ్డి, కామారెడ్డి, నిజామాబాద్ రూరల్‌లతోపాటు గల్ఫ్ వలసలు ఒక మోస్తరుగా ఉన్న ఆదిలాబాద్, మంచిర్యాల, కరీంనగర్, హుజూరాబాద్, హుస్నాబాద్, మానకొండూరు (ఎస్సీ), నిజామాబాద్ అర్బన్, బోధన్, పెద్దపల్లి, దేవరకద్ర, మక్తల్, మెదక్, సిద్ధిపేట, దుబ్బాక, నల్గొండ, మిర్యాలగూడ, భువనగిరి, పరిగిలలో గల్ఫ్ ఓటుబ్యాంకు ఎవరి వైపు మొగ్గుచూపుతుంది అనే చర్చ నడుస్తోంది. ఈ నియోజకవర్గాల్లో గల్ఫ్ సంఘాల నాయకులు పోటీలో లేనందున గల్ఫ్ సంఘాలు ఎలాంటి పిలుపు ఇస్తారో అని కాంగ్రెస్, బిజెపిలు ఆసక్తిగా గమనిస్తున్నాయి. గల్ఫ్ సంక్షేమంపై ఇచ్చిన హామీలను నెరవేర్చని బిఆర్‌ఎస్‌కు గల్ఫ్ కార్మికులు దూరమైనారు. రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేక ఓటు ఎటు మళ్లుతుంది. ఎవరిని వరిస్తుందో చూడాలి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి కూడా గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి పెద్దగా చేసింది ఏమీ లేదు. తెలంగాణ ఎన్నికల ప్రణాళికలో గల్ఫ్ సంక్షేమానికి కృషి చేస్తామని బిజెపి హామీ ఇచ్చింది. గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేస్తామని, గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల ప్రణాళికలో ప్రకటించింది. ఆయా నియోజకవర్గాలలో సంబంధిత అభ్యర్థులు సైతం గల్ఫ్ బాధితులకు న్యాయం చేకూరుస్తామని హామీల వర్షం కురిపిస్తున్నారు. ●

# 'సోషల్ ఫార్మసీ'ని అభివృద్ధి చేయాలి..



డాక్టర్ రాపోలు సత్యనారాయణ

చికిత్సా బృందంలో మెడికల్ ప్రాక్టిషనర్‌లకు యోగ్యులైన సహచరులు ఫార్మసిస్ట్‌లు. అవసరమైన ఔషధాలు సమకూర్చి, ఔషధాలకు సంబంధించిన సమగ్ర సమాచారం అందించేది ఫార్మసిస్ట్‌లు. ముడి ద్రవ్యాలు మొదలుకొని వితరణ వరకు ఉత్పత్తి అన్ని దశలు, నిలువ విధానం, ఔషధాల నాణ్యత, పనితనం, మోతాదు ప్రమాణం, పార్శ్వ ప్రభావాలు, పరస్పర చర్యలు వంటి అనేక విషయాలలో వారు విజ్ఞానం కలిగి ఉంటారు. ఔషధ చికిత్సలో తప్పులు దొర్లితే దుష్పరిణామాలు వాటిల్లి, రోగికి హాని జరగవచ్చు. రోగి భద్రతయే చికిత్స బృందానికి ప్రథమ ప్రాధాన్యత. 50 శాతం రోగులు మందులను ప్రిస్క్రిప్షన్‌లో రాసినట్లు వాడుకోరు. 60 శాతం మంది చెప్పిన సూచనలను తప్పుగా అర్థం చేసుకొంటున్నారు. వైద్యశాలలో 50 శాతం ఔషధ చికిత్స తప్పిదాలు రోగులు తాము ఇంతకుముందు వాడుతున్న మందుల వివరాలు తెలుపనందున జరుగుతున్నాయి. ప్రిస్క్రిప్షన్‌ను సమీక్ష చేయడం ద్వారా 66 శాతం చికిత్సాపరమైన దోషాలు తగ్గినట్లు జర్నల్ ఆఫ్ అమెరికన్ మెడికల్ అసోసియేషన్ (2003) తెలిపింది. ఔషధ దుష్పరిణామాలు, ఔషధ అంతచర్యలు గణనీయంగా తగ్గినట్లు బ్రిటిష్ జర్నల్ ఆఫ్ క్లినికల్ ఫార్మకాలజీ (201న) రాసింది. ఔషధ చికిత్సను సమన్వయం చేసినందువల్ల వ్యత్యాసాలను 84 శాతం సవరించగలిగినట్లు అమెరికన్ జర్నల్ ఆఫ్ హెల్త్ సిస్టమ్ ఫార్మసీ ( 2007) నివేదించింది. ఔషధ చికిత్స నిర్వహణ వల్ల ఔషధ అనుపాలన, చికిత్సా ఫలితాలు మెరుగుపడినట్లు జర్నల్ ఆఫ్ మానేజ్డ్ కేర్ అండ్ స్పెషాలిటీ (2019) గుర్తించింది. సహయోగిత్వ ఆరోగ్య రక్షణ బృందాల వల్ల ఔషధీయ తప్పిదాలు తగ్గి, చికిత్సా ఫలితాలు మెరుగుపడ్డాయని జర్నల్ ఆఫ్ ఇంటర్ ప్రొఫెషనల్ కేర్ (2013) చెప్పింది. ఇదంతా ఫార్మసిస్ట్ పరిధిలోని వ్యవహారం. రోగి భద్రత దృష్ట్యా అంతర్జాతీయంగా ఫార్మస్యూటికల్ కేర్‌కు ప్రాధాన్యత పెరిగింది. మనదేశంలో ఆరోగ్యరంగ వ్యవస్థలు ఫార్మసిస్ట్‌ల విస్తృత పరిజ్ఞానాన్ని వినియోగించుకోకుండా ఔషధాలు సమకూర్చే వరకు పరిమితం చేస్తున్నాయి. విషాదం ఏమిటంటే అది కూడా చాలా వరకు అనర్హుల చేతిలో జరుగుతున్నది. అందువల్ల రోగులకు జరుగుతున్న నష్టం అపారం. అందుకే ఇండియన్ ఫార్మస్యూటికల్ అసోసియేషన్ (ఐపిఎ) 62వ జాతీయ ఫార్మసీ సప్తాహం సందర్భంగా ' జాయిన్ ఫార్మసిస్ట్స్ టు ఎన్స్యూర్ పేషంట్ సేఫ్టీ' అనే నినాదాన్ని ఎంపిక చేసింది. ఇండియన్ ఫార్మస్యూటికల్ అసోసియేషన్ దేశంలోని ఫార్మసిస్ట్‌లు అందరికీ ప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థ. ఐపిఎ 1939లో ఏర్పాటు అయింది. ఫార్మ




సిస్ట్‌ల పక్షాన ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి సలహాలు ఇస్తున్నది. సరైన మార్గదర్శనం చేస్తున్నది. వ్యవస్థలకు అవగాహన కల్పిస్తున్నది. ప్రజలను చైతన్యం చేస్తున్నది. ప్రభుత్వం 1940లో డ్రగ్స్ చట్టం, 1948లో ఫార్మసీ చట్టం తెచ్చింది. డ్రగ్స్ చట్టం ప్రకారం డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ఫార్మసీ చట్టం ప్రకారం ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏర్పడ్డాయి. దేశంలో ఫార్మసిస్ట్‌ల సంఖ్య చాలినంత లేనందువల్ల వృత్తి చాలా వరకు అన్యాక్రాంతం అయింది. ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పిసిఐ) ఫార్మసిస్ట్‌ల సంఖ్య పెంచటమే పరిష్కారమని భావించింది. ఆ దిశగా కృషి చేసి సఫలీకృతం అయింది. ఫార్మసీ కళాశాలలు నెలకొల్పడానికి అనుమతులు ఇచ్చి ప్రోత్సహించింది. ఇప్పుడు పరిశ్రమకు కావలసిన బి ఫార్మ్, ఎం ఫార్మ్ పట్టభద్రులు లభిస్తున్నారు. కమ్యూనిటీ ఫార్మసీ (మెడికల్ షాప్స్) వైపు ఉన్న విద్యార్హతలు ఉన్నవారు అంతగా ఆసక్తి కనపరచనందున డి ఫార్మ్‌ను కొనసాగిస్తున్నది. హాస్పిటల్ ఫార్మసీ సేవల ప్రమాణాలు పెంచడానికి ఫార్మ్ డి కోర్సు ప్రారంభించింది. ప్రభుత్వ అధినేతలు, ఉన్నత అధికారుల అవగాహన రాహిత్యం, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, నేషనల్ మెడికల్ కౌన్సిల్ అభిజాత్యం వల్ల ప్రజలు ఫార్మసిస్ట్‌ల సేవలను సద్వినియోగం చేసుకోలేని దుస్థితి దాపురించింది. కేంద్ర ప్రభుత్వం కొన్ని చట్టాల సవరణ, కొన్నింటి రద్దుకు పూనుకొన్నది. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం సవరణ వల్ల మరింత సరళీకరణ జరిగి ఫార్మసీ వృత్తి పలుచబడింది. ఫార్మసీ చట్టంచేసి 75ఏళ్లు అయినా సరిగా అమలుకు నోచుకోలేదు. తాజాగా దానిని రద్దు చేయడానికి నేషనల్ ఫార్మసీ కమిషన్ బిల్ తెరమీదికి తెచ్చింది. ఫార్మసీ విద్యావంతులలో నిరుద్యోగం సమస్యగా మారింది. ఈ దశలో ఐపిఎ ఆరోగ్యరంగ నిపుణులు, ప్రభుత్వం, పౌరసమాజం పరిష్కారమార్గాలు వెతుకవలసి ఉన్నది. ముఖ్యంగా ఫార్మసిస్ట్‌లు క్రియాశీలకంగా ఉండాలి. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం అన్ని వైద్య కళాశాలలు, వైద్యశాలలో హాస్పిటల్ అండ్ క్లినికల్ ఫార్మసీ డిపార్ట్‌మెంట్స్ నెలకొల్పాలి. ఫార్మసీ డైరెక్టరేట్ ఏర్పాటు చేసి ఔషధ వ్యవహారాలు అన్ని దాని పరిధిలో చేర్చాలి. ఔషధాలు ఉన్నా అన్ని చోట్లా ఫార్మసిస్ట్‌లను నియమించాలి. స్వయం ఉపాధి కోరుకొనే వారికి సహకరించాలి. వినియోగదారుల సంఘాలు ఔషధ వితరణ విధిగా ఫార్మసిస్ట్‌ద్వారా జరిగేటట్లు దృష్టి సారించాలి. కమ్యూనిటీ ఫార్మసీ యజమానులు అదనపు ఫార్మసిస్ట్‌లను నియమించుకొని క్లయింట్‌లకు నాణ్యమైన సేవలు అందించాలి. ఫార్మసిస్ట్‌లు స్వయంఉపాధి మార్గాలు అన్వేషించాలి. స్టార్ట్ అప్ పరిశ్రమలు పెట్టాలి. మోడల్ ఫార్మసీలు ప్రారంభించి ప్రజలకు ఔషధాల వినియోగంపై కౌన్సిలింగ్, ఆరోగ్య విద్య, వ్యాధుల గుర్తింపు, దీర్ఘకాలిక వ్యాధుల నిర్వహణ, వ్యాక్సినేషన్ వంటి సేవలు అందుబాటులోనికి తేవాలి. సోషియల్ ఫార్మసీవైపు ఫార్మసిస్ట్‌లు ఇంతవరకు రాలేదు. కెరీర్‌గా ఎన్నుకొనతగిన మంచి భవిష్యత్తు ఉన్నరంగంసోసియల్ ఫార్మసీ. ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించి సోషియల్ ఫార్మసిస్ట్‌లు ప్రజలమన్నన పొందగలరు. ●

# ఎన్నికల హామీలకు ఓటర్లు మొగ్గుచూపేనా?

గుర్రం రాంమోహన్ రెడ్డి

ప్రధాన రాజకీయ పార్టీలు ఇచ్చిన ఎన్నికల హామీలకు భౌతికంగా ఓట్లు పడుతాయా అన్న వేల ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి. వివిధ రాజకీయ పార్టీలు ఇచ్చిన ఆకర్షణీయమైన వాగ్దానాలకు హామీలకు ఓటర్లు ఎలా మొగ్గు చూపుతారన్న భావన సహంగా అందరిలో కలుగుతోంది. నిర్దిష్టమైన, నిర్ణాయాత్మకమైన కార్యాచరణ లేకుండా ఎన్నికల్లో విజయకేతనం ఎగరవేసేందుకే ఎన్నికల ప్రణాళికరూపొందించి ప్రచారంనిర్వహిస్తూ ప్రజలముందు ఉంచిన ప్రధాన రాజకీయ పార్టీలు తమవైపు ఓటర్లు మొగ్గు చూపుతారన్న భావనతో ఉన్నాయి. బిఆర్‌ఎస్, కాంగ్రెస్, బిజెపి ఇతర రాజకీయ పార్టీలు ఇచ్చిన ఎన్నికల హామీలు ప్రజలు ఎలా అర్థం చేసుకుంటున్నారు. అమలు అవుతాయా? ఎన్నికల్లో గెలిస్తే ఎప్పటిలాగా అమలు చేస్తారన్న ఆలోచన ప్రజల్లో నెలకొంది. ఆయా పార్టీలు ఎన్నికల ప్రణాళికల్లో ఇచ్చిన హామీలపట్ల ఓటర్లు పెదవి విరుస్తున్నారు. ఇప్పటికే అమలు చేస్తున్న పథకాలకు వేల కోట్లు ఖర్చు అవుతుంది. కాగా ఈనెల 30వ తేదీ తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో బిఆర్‌ఎస్, కాంగ్రెస్, బిజెపి, సిపిఐ, బిఎస్‌బి, సిపియం పార్టీలు ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలకు వేలకోట్లు కావల్సివస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన కొత్త పథకాలు అమలు చేయాలంటే ఆర్థిక వనరులు ఎక్కడ నుంచి తెస్తారు? ఎలా నిధులు సమకూర్చుకుంటాయో అన్నఅంశాన్ని రాజకీయ పక్షాలు మచ్చుకైనా వెల్లడించలేదు. ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాలకు బిఆర్‌యస్, ప్రభుత్వం నెలనెలా కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోంది. ఒక్క రైతుబంధు పథకం అమలుకోసం లక్ష కోట్లపైగా వెచ్చించింది. ఆసరా పెన్షన్ కోసం యేడాదికి దాదాపు 10వేల కోట్లుపైగా ఖర్చు చేస్తోంది. నెలనెలకు పెన్షన్ల కోసం 900 కోట్ల రూపాయలు అవసరం అవుతోంది. రైతుబీమా కోసం ప్రభుత్వం దాదాపు 600 కోట్లు ప్రిమియం చెల్లిస్తోంది. షాదీ ముబార్, కళ్యాణలక్ష్మి, కెసిఆర్ కిట్టు పథకంకింద ఆడశిశువు పుడితేరూ.13వేలు, మగశిశువు పుడితే 12వేల రూపాయలు ప్రభుత్వంచెల్లిస్తోంది. ప్రభుత్వ నిర్వహణ ప్రభుత్వం ఉద్యోగులకు వేతనాలు, పథకాలు అమలు కోసం ప్రతి నెలా20వేల కోట్ల నుంచి 25వేల కోట్లరూపాయలు అవసరం అవుతోంది. ఇప్పటికే రూపాయలు నాలుగు లక్షలకోట్లు అప్పులు అయ్యాయి. కాగా కొత్తగా వికలాంగులకు ఆరువేలు, పెన్షన్లు ఆసరా పెన్షన్లు కింద ఐదువేల రూపాయలు, గ్యాస్ సిలిండర్ రూ.400, రైతుబంధు పథకంకింద ఎకరానికి రూ.16వేలు, ఆరోగ్య పథకానికి రూ.15 లక్షలు ఇలా బిఆర్‌ఎస్ ఎన్నికల ప్రణాళికలో కొత్తగా ఇచ్చిన 11పథకాలు అమలు చేయాలంటే అధిక ఆర్థికభారం పడక తప్పదు. ఇప్పటికే ఎఫ్‌ఆర్‌బిఎం తెలంగాణ ప్రభుత్వం చేస్తుంది. పాత కొత్తపథకాలకు కలిపి వేలకోట్లు రూపాయలు ఖర్చుచేయాల్సి ఉంటుంది. కొత్తపథకాలు అమలు చేస్తుందా? ఓట్ల కోసం అన్ని ఓటర్లు పెదవివిరుస్తున్నారు. బిఆర్‌ఎస్ హామీల వర్షం కురిపించగా తాము ఏమన్నా తక్కువ కాదన్నట్లుగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల





ప్రణాళికల్లో పలు హామీలు వాగ్దానాలు ఇచ్చింది. కొత్తగా ఏ ప్రభుత్వంవచ్చినా పథకాలు అమలు చేయాలంటే తలనొప్పే. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని ఓటర్లకు వివరిస్తున్నా ఓట్లు పడతాయా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతినెల రూ. 2,500, గ్యాస్ సిలిండర్ రూ.500, గృహజ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్ల పథకంకింద ఇంటి స్థలం ఉంటే రూ.5 లక్షలు, రైతు భరోసా, కూలీలకు యేడాదికి రూ.12వేలు, వరిపంటకు రూ.500 బోనస్, యువత కోసం కింద ప్రతివిద్యార్థికి రూ.5లక్షలు, చేయూత కింద ప్రతినెలా పెన్షన్ రూ.4000, రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా కావాలంటే వేల కోట్లు అవసరం అవుతోంది. ఇవికాక మైనార్టీల సంక్షేమం కోసం రూ.4000వేల కోట్లు, బి.సి డిక్లరేషన్ ప్రకటించి ఒక్కొక్కరికి రూ.10 లక్షలు ఇస్తామని అదనంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. భారతీయ జనతాపార్టీ హామీల పరంపరం కురిపించింది. సిపిఐ కూడా అనేక హామీలను ఇచ్చింది. ఆచితూచి ఎన్నికల ప్రణాళికలో హామీలు వాగ్దానాలను ఆపార్టీ ఇచ్చింది. అర్హులైన పేద కుటుంబాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, విద్యవైద్యంఉచితం, కేరళ తరహాలో 13రకాల నిత్యావసర వస్తువులు ఉచితంగా పంపిణీ, పేద కుటుంబాలకు సగం ధరకు గ్యాస్ సిలెండర్లు, సొంత స్థలం ఉన్నవారికి రూ.10 లక్షలు, కనీస వేతనం రూ.26వేలు ఇస్తామని సిపిఐ ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం చేసింది. సిపిఎం సైతం రైతులకు, వ్యవసాయ కూలీలకు అసఘంటిత శ్రామికులకు, ఇళ్ల నిర్మాణం కోసం రైతులకు పరిహారం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వంటి పలుపథకాలను అమలుచేస్తామని హామీ ఇచ్చింది. ఎన్నికల్లో విజయదుంధుభి మోగించడానికి ఆయా పార్టీలు ఎన్నికల ప్రణాళికల హామీల వర్షం కురిపించాయి. కాని కింది వర్గాలను ఎలా ఆదుకుంటారు. సామాజిక సమన్యాయం ఎలా కల్పిస్తామన్న అంశాలతో భరోసా ఇవ్వలేకపోయాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అన్నిట్లో వెనుకబడి బతుకుబండి లాగుతున్న సామాజిక వర్గాల ఆర్థికఅభ్యున్నతి సంక్షేమం కోసం ఏంచేస్తారో ఆయా పార్టీలు స్పష్టంగా ప్రకటించలేకపోయాయి. ఎస్సీ జాబితాలోని 50 సామాజిక వర్గాలు, బిసి జాబితాలోని 106 సామాజిక వర్గాలు, ఎస్టీ జాబితాలోని 30సామాజిక వర్గాల సంక్షేమంకోసం, ఆర్థికాభివృద్ధి కోసం ప్రత్యేకహామీలు ఆయా రాజకీయ పార్టీలు ఇవ్వలేదని కొన్నివర్గాలు బాహాటంగా వ్యక్తంచేస్తున్నాయి. అసంఘటిత శ్రామిక వర్గం, శ్రామిక మహిళలు, గుత్తికోయలు, కోయాలు, గొండులు, ఆదివాసీలు, రెల్లీబెండ్ల, బ్యాగరకీ, కాటికాపరులు, చిందులు, వంటి సామాజిక వర్గాల ఊసేలేదని ఆయా పార్టీలపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. నిరుద్యోగులకు చేయూత ఉద్యోగాలు, ఉపాధికల్పన ఎప్పటిలాగే ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేస్తారు అన్న అంశాలపై ఆయా పార్టీలకు స్పష్టత లోపించిందని ఓటర్లు ముఖ్యంగా యువ ఓటర్లు నిరసనగళం వినిపిస్తున్నారు. ప్రధాన రాజకీయ పార్టీలు ఇచ్చిన హామీలు, వాగ్దానాలకు ఓటర్లు ఎలా ప్రభావితం అవుతారు. ఏ పార్టీకి బాసటగా నిలుస్తారు. ఓటర్ల ఆలోచన మనోగతం ఎలా ఉంటుందో నిజంగా అంతుబట్టని ప్రశ్న. ఉదయం ఒకపార్టీ జెండా, మధ్యాహ్నం మరో పార్టీ జెండా, సాయంత్రం ఇంకొకపార్టీ జెండా మోస్తూ జై కొడుతున్న ఓటర్ల తీర్పు ఎలా ఉంటుందో అని ఆయా రాజకీయ పార్టీలకు వెలుగునీడలా భయం వెంటాడుతుంది.

# ఇజ్రాయెల్‌తో సంధికి చేరువవుతున్నాం



గాజా,నవంబరు 21 : ఉత్తర గాజాలో ఆసుపత్రులను హమాస్ తమ స్థావరాలుగా ఉపయోగించుకుంటోందని ఆరోపిస్తోన్న ఇజ్రాయెల్ తీవ్రస్థాయిలో దాడులు చేస్తోంది. ఈ సమయంలో సంధి గురించి హమాస్ అధిపతి స్పందించారు. ఇజ్రాయెల్ -హమాస్ మధ్య భీకర పోరు నేపథ్యంలో రెండింటి మధ్య సంధి కుదిర్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. దానికి సంబంధించి త్వరలో ఒప్పందం కుదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, హమాస్ అధిపతి ఇస్మాయిల్ హానియే నుంచి వెలువడిన ప్రకటనలే ఇందుకు నిదర్శనం. అక్టోబర్ ఏడున ఇజ్రాయెల్‌పై ఉగ్రదాడి జరిపిన హమాస్ మిలిటెంట్లు రెండు వందల మందికి పైగా తమచెరలో బంధించారు. వారి విడుదల కోసం ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయి. మరోపక్క వారిని విడిచిపెట్టేవరకూ దాడులు ఆపమంటూ గాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. ఈ నేపథ్యంలో సంధి ప్రయత్నాలు తుదిదశకు చేరుకుంటున్నట్లు అమెరికా వెల్లడించింది. 'గతంలో కంటే దగ్గరగా ఉన్నాం' అని ఒప్పందాన్ని ఉద్దేశించి అగ్రదేశం స్పందిచింది. ఈ నేపథ్యంలోనే హమాస్ అధిపతి ఇస్మాయిల్ హానియే నుంచి కూడా ఇదే తరహా స్పందన వెలువడింది.'ఇజ్రాయెల్‌తో సంధికి చేరువవుతున్నాం' అని సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. గాజావైపు నుంచి హమాస్ రెండు రాకెట్లను ప్రయోగించిందని ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. ఆ రాకెట్లను తమ రక్షణ వ్యవస్థ అడ్డుకుందని తెలిపింది. ఈక్రమంలో ఇజ్రాయెల్‌లోని పలు ప్రాంతాల్లో ఎయిర్ రైడ్ సైరన్లు వినిపించాయి.

## హమాస్ అధిపతి హానియే

మరోపక్క ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నేతన్యాహు.. బందీల కుటుంబాలతో మాట్లాడారు. 'బందీలను విడిపించే వరకు మేం వెనక్కితగ్గం. అది ప్రభుత్వం బాధ్యత.వారి విడుదల పవిత్రమైన, అత్యున్నత మిషన్' అని బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు. గాజాలో మానవతా సాయం నిమిత్తం యుద్ధంలో స్వల్ప విరామాల కోసం అంతర్జాతీయ సమాజం చేస్తోన్న ప్రయత్నాలను ఐరాసలో భారత్ స్వాగతించింది. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా భారత్ దానిని వ్యతిరేకిస్తుందని తెలిపింది. అంతర్జాతీయ చట్టాలకు కట్టుబడి, శాంతియుత పరిస్థితులు నెలకొనే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చింది. అలాగే బందీలను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేసింది.

**గాజా పాలనాబాధ్యతలు పాలస్తీనా అథారిటీకే!: బైడెన్ వ్యాఖ్య**

ఇన్నాళ్లూ గాజాస్ట్రిప్‌లో హమాస్ పాలన ఉండేది. కానీ.. యుద్ధం మొదలైన తర్వాతి నుంచి హమాస్ కథ కంచికి చేరడంతో, గాజా పరిస్థితి ఏమిటి? అనేది చర్చనీయాంశంగా మారింది. మొదట్లో.. ఇజ్రాయెల్ చేస్తున్న దాడుల్ని బట్టి చూస్తే, అదే ఈ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకుంటుందేమోనని అంతా అనుకున్నారు. గతంలోనూ గాజాను పాలించిన చరిత్ర ఇజ్రాయెల్‌కు ఉంది కాబట్టి, ఈ యుద్ధం తర్వాత అది తిరిగి ఆ ప్రాంతాన్ని పాలించినా ఆశ్చర్యపోనక్కరలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే.. తమకు గాజాను పాలించే ఆసక్తి ఏమాత్రంలేదని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తేల్చి చెప్పారు. మరి.. అలాంటప్పుడు గాజా పాలనా పగ్గాలు ఎవరికి దక్కుతాయి? అనే మిస్టరీగా మారింది.

తాజాగా ఈ మిస్టరీకి తెరదించుతూ.. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. వెస్ట్‌బ్యాంక్‌ను పాలిస్తున్న పాలస్తీనా అథారిటీనే అంతిమంగా గాజా పగ్గాలు చేపట్టాలని ఆయన అభిప్రాయపడ్డారు. తాము శాంతి కోసం తపిస్తున్నామని.. గాజా, వెస్ట్‌బ్యాంక్‌ను ఒకే పాలన ఛత్రం కిందకు తీసుకురావాలని అన్నారు. అలా జరిగితే.. రెండు దేశాల మధ్య సమస్యకు పరిష్కారంపై ముందడుగు వేసినట్లు అవుతుందని పేర్కొన్నారు. పాలస్తీనా అథారిటీని మరింత బలోపేతం చేయాలన్నారు. అయితే.. గాజా నుంచి పాలస్తీనా వాసుల్ని బలవంతంగా పంపించకూడదని సూచించారు. దురాక్రమణలు మళ్లీఉండకూదని.. పరోక్షంగా ఇజ్రాయెల్ ఆ ప్రాంతాన్ని ఆక్రమించకూడదని తెలిపారు. గాజాలో ఎలాంటిఅవాంతరాలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఆయన చెప్పుకొచ్చారు. అయితే.. బెంజిమన్ మాత్రం జోబైడెన్ వ్యాఖ్యలతో ఏకీభవించలేదు. యుద్ధం ముగించిన తర్వాత గాజాను పాలించే సామర్థ్యం పాలస్తీనా అథారిటీకి లేదని ఆయన తేల్చి చెప్పారు.

# జమిలితో అందరికీ ప్రయోజనమే

## - రామ్‌నాథ్ కోవింద్



రాయ్‌బరేలి,నవంబరు 21 : ఒకే దేశం-ఒకే ఎన్నికలతో ఆదా అయ్యే డబ్బును దేశంలో అభివృద్ధి పనుల కోసం ఖర్చు చేయోచ్చని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అన్నారు. దాని వల్ల అందరికీ ప్రయోజనం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. జమిలి ఎన్నికలు దేశ ప్రయోజనాలతో ముడిపడిన అంశమని మాజీ రాష్ట్రపతి రామ్మాథ్ కోవింద్ అన్నారు. దేశానికి మేలు చేసే విధంగా అన్ని రాజకీయ పార్టీలు ఒకే ఎన్నికకు మద్దతు ఇవ్వాలని కోరారు.

ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలిలో ఓప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మీడి యాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఒకే దేశం -ఒకే ఎన్నికకు ఆయన మద్దతు తెలిపారు. ఏ పార్టీకైనా వీటితో ప్రయోజనమేనని అన్నారు. జమిలి ఎన్నికలపై అధ్యయనానికి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన కమిటీకి రామ్‌నాథ్‌కోవింద్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఒకే దేశం -ఒకే ఎన్నికలపై అధ్యయనానికి కేంద్ర ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసి, దానికి నన్ను ఛైర్మన్‌గా నియమించింది. ఈ కమిటీ జమిలి ఎన్నికలు అమలు చేసేందుకు ప్రభుత్వానికి సూచనలుచేస్తుంది. దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరిపి వారి అభిప్రాయాలు, సూచనలు తీసుకున్నాం. ఏదో ఒక సమయంలో అన్ని పార్టీలు జమిలి ఎన్నికలకు మద్దతు తెలిపాయి.

ఇది దేశ ప్రయోజనాలతో ముడిపడిన అంశం. దేశ ప్రయోజనాల కోసం అన్ని రాజకీయ పార్టీలు ఒకేదేశం -ఒకే ఎన్నికపై అధ్య యనానికి కేంద్ర ప్రభుత్వం సెప్టెంబరులో కమిటీని ఏర్పాటు చేసింది. దీనికి మాజీ రాష్ట్రపతి కోవింద్ ఛైర్మన్‌గా వ్యవరిస్తుండగా .. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, లోక్‌సభలో విపక్షనేత అధిర్ రంజన్ చౌదరి, గులాంనబీ అజాద్, 15వ ఆర్థిక సంఘం మాజీ ఛైరనమన్ ఎన్‌కే సింగ్, లోక్‌సభ మాజీ సెక్రెటరీ జనరల్ సుభాష్ కశ్యప్ సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారీ సభ్యులుగా ఉన్నారు. ప్రత్యేక ఆహ్వానితుడిగా కేంద్ర మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్, కమిటీ సెక్రెటరీగా కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి నితిన్ చంద్రలకు బాధ్యతలు అప్పగించారు. జమిలి ఎన్నికలు నిర్వహించాల్సి వస్తే ఎదురయ్యే సవాళ్ళు, ఈ ఎన్నికల వల్ల ప్రయోజనాలను,ఇతర సాధ్యాసాధ్యాలను ఈ కమిటీ పరిశీలించి నివేదిక ఇవ్వనుంది.

# బీహార్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

## ముగ్గురు మృతి, ఇద్దరికి గాయాలు

పాట్నా, నవంబర్ 21: బీహార్‌లో మాధేపురా డిఎం కారు ఢీకొని ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. కాగా ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన ఫుల్‌పరాస్ పోలీస్‌స్టేషన్‌పరిధిలో నమోదయింది. డిఎం కారు మాధేపురా వైపు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ సమయంలో వాహనం అదుపు తప్పింది. దీంతో రోడ్డు పక్కన పనిచేస్తున్న కూలీలను కారు ఢీకొట్టింది. వారిలో ఓ కూలీ, మహిళ, చిన్నారి అక్కడికక్కడే మృతి చెందారు. ఘటన అనంతరం డిఎం డ్రైవర్ కారు వదిలి పారిపోయాడు. దీంతో ఆగ్రహించి స్థానికులు కారును ధ్వంసంచేశారు. ప్రమాదం జరిగిన వెంటనే డిఎం సిబ్బంది బైక్‌పై పారిపోయారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. వాహనం మొదట మహిళను ఆమెబిడ్డను ఢీకొట్టిందని, తరువాత అక్కడే పనిచేస్తున్న కార్మికులను ఢీకొట్టిందని అక్కడి వారు చెప్పారు. కూలీలు రాజస్థాన్ వాసులని, గాయపడిన వారిని చికిత్స కోసం దర్భంగా మెడికల్ కాలేజీ, ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. చనిపోయిన వారిలో 27 యేళ్ల గురియాదేవి, ఆమె 7 యేళ్లకూతురు, డిఎంసిహెచ్ కార్మికుడు రాజస్థాన్‌కు చెందిన అశోక్‌సింగ్‌గా గుర్తించారు. ప్రమాదానికి కారణమైన వారిని అరెస్ట్ చేయాలని, బాధితులకు తగిన పరిహారం ఇవ్వాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు.

# అయోధ్యలో పూజారి పదవికి దరఖాస్తులు

## 20 పోస్టులకు 3 వేల అప్లికేషన్లు

లక్నో, నవంబరు 21: ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామమందిరంలో అర్చకుల పోస్టులకు భారీగా దరఖాస్తులు వెల్లువెత్తాయి. 20 పోస్టులకు దాదాపు 3 వేల దరఖాస్తులు వచ్చాయని రామమందిర తీర్థ క్షేత్ర ట్రస్టు వెల్లడించింది. వీరిలో 200 మందిని మెరిట్ ప్రాతిపదికన ఎంపిక చేసి ఇంటర్వ్యూలు నిర్వహించి అంతిమంగా 20 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేస్తామని ట్రస్టు ప్రతినిధులు వెల్లడించారు. ఈ పోస్టులకు మెరిట్ ఆధారంగా ఎంపిక చేసిన 200 మందికి అయోధ్యలోని విహెచ్‌పి ప్రధాన కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులను పూజారులుగా నియమిస్తారు. అలాగే వీరికి ఆరునెలల శిక్షణ అనంతరం వివిధ పోస్టుల్లో నియమిస్తారు. అయితే ఈ పోస్టులకు ఎంపిక కాని అభ్యర్థులకు సైతం ట్రైనింగ్ ఇచ్చిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వనున్నట్లు ట్రస్టు కోశాధికారి గోవింద్ దేవ్ గిరి తెలిపారు. భవిష్యత్తులో అర్చక పోస్టుల ఖాళీలు ఏర్పడిన వారికే ఛాన్స్ ఉంటుందని పేర్కొన్నారు.

# టెక్సాస్‌లో నైట్‌క్లబ్‌పై విరుచుకుపడిన మెరైన్స్

టెక్సాస్, నవంబరు 21: అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో ఉన్న ఆస్టిన్ నైట్‌క్లబ్‌లో ఘర్షణ చోటుచేసుకున్నది. మెరైన్ దళాలు, సాధారణ పౌరుల మధ్య వాగ్వాదం జరిగింది. ఆ తర్వాత రెండు గ్రూపులు ఘర్షణకు దిగాయి. సిక్త్ స్ట్రీట్‌లో ఉన్న వూడూ రూమ్ నైట్‌క్లబ్ వద్ద ఓ మెరైన్ ఫోన్‌ను తీసి ఓ మహిళ రోడ్డుపై విసిరేసింది. దీంతో వాగ్వాదం చోటుచేసుకుంది.

ఆ సమయంలో వైట్ హుడీ దుస్తులు వేసుకున్న ఓ వ్యక్తి.. మెరైన్స్‌పై పంచ్‌లు విసిరాడు. దీంతో రెండు గ్రూపుల్లోని వ్యక్తులు ఒకరిపై ఒకరు విరుచుకుపడ్డారు. ఓ వ్యక్తిని కిందపడేసి మరీ మెరైన్స్ దాడి చేశారు. ఆ తర్వాత స్థానిక పోలీసులు వచ్చి ఆ గొడవను పరిష్కరించే ప్రయత్నం చేశారు.

# బ్రిక్స్ ప్లస్ సదస్సుకు ప్రధాని గైర్హాజరు..

## ఆ స్థానంలో విదేశాంగమంత్రి

న్యూఢిల్లీ,నవంబరు 21 : ఇజ్రాయెల్-హమాస్ ఘర్షణపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన బ్రిక్స్ ప్లస్ సమావేశానికి హాజరు కాకూడదని మోడీ నిర్ణయించుకున్నారు. ఇప్పటికే ఈ వివాదంలో ఉగ్రదాడిని వ్యతిరేకిస్తూ ఇజ్రాయెల్‌కు భారత్ మద్దతు ప్రకటించినా గాజాలో అమాయకులు మరణాన్ని కూడా వ్యతిరేకిస్తోంది. నేడు జరుగనున్న సదస్సుకు నరేంద్ర మోడీ గైర్హాజరవుతున్నారు. ఈ సదస్సులో ఇజ్రాయెల్ -హమాస్ యుద్ధంపై చర్చించనున్నారు. ప్రధాని తరపున విదేశాంగ మంత్రి జైశంకర్ ఈ సదస్సుకు హాజరుకానున్నారు. ఈ విషయాన్ని అధికారులు ధ్రువీకరించారు. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం, ఇతర పనులు ఉండటంతో ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధాని మోడీ నిరాకరించారు.

ఈ కార్యక్రమంలో రష్యా, చైనా, దక్షిణాఫ్రికా, బ్రెజిల్ దేశాధినేతలు పాల్గొంటున్నారు. మరోవైపు భారత్ నుంచి ఇజ్రాయెల్-హమాస్ యుద్ధ విషయంలో ఆచితూచి అడుగులు వేస్తోంది. బ్రిక్స్ ప్లస్ గ్రూపులోని దేశాలతో పోలిస్తే భారత్ ఈ వివాదంపై భిన్నంగా స్పందిస్తోంది. ఇప్పటి వరకు ఇజ్రాయెల్ బాంబింగ్‌నుగైర్హాజరైంది. ఇక బ్రిక్స్‌లోని రష్యా, చైనా, దక్షిణాఫ్రికా దేశాలు బహిరంగంగానే ఇజ్రాయెల్‌ను తప్పుపట్టాయి. దక్షిణాఫ్రికా టెల్‌అవీవ్ నుంచి తన రాయబారిని వెనక్కి పిలిపించింది. మరోవైపు ఇజ్రాయెల్ బాంబింగ్ ఆపాలని ఐరాసా భద్రతా మండలి తీర్మానం కోసం ఒత్తిడి చేసేందకు ఈ సమావేశం జరుగనుంది. ఇక గాజా మానవతా సాయం నిమిత్తం యుద్ధంలో స్వల్ప విరామం కోసం అంతర్జాతీ సమాజం చేస్తున్న ప్రయత్నాలు ఐరాసాలో నేడు భారత్ స్వాగతించింది.

ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా న్యూఢిల్లీ వ్యతిరేకిస్తుందని తెలిపింది. అంతర్జాతీయ చట్టాలకు కట్టుబడి,శాంతియుత పరిస్థతులు నెలకొనే దిశగా కృషి చేయాలని పిలుపు నిచ్చింది. అలాగే బందీలను బేషరతుగా విడుదల చేయాలని డిమాడ్ చేసింది. ఈసంక్షోభంలో కాల్పుల విరమణ ఒప్పందానికి వచ్చేందుకు ఇజ్రాయెల్-హమాస్ మరింత దగ్గరవుతున్నాయి. ఈ విషయాన్ని అమెరికా అధికారిక వర్గాలు ధ్రువీకరించాయి. హమాస్ రాజకీయ విభాగానికి అధికారి హానియే కూడా ఈ డీల్‌కు అంత్యత దగ్గర్లో ఉన్నామని ప్రకటించారు.

# 26/11 ముంబయి పేలుళ్లకు 15యేళ్లు

## 'లష్కరే'ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించిన ఇజ్రాయెల్



న్యూఢిల్లీ,నవంబరు 21 : పాక్ కేంద్రంగా పని చేస్తున్న లష్కరే తోయిబాను ఉగ్రవాద సంస్థ జాబితాలో ఇజ్రాయెల్ అధికారికంగా ప్రకటించింది. ముంబయి పేలుళ్లకు 15 యేళ్ల పూర్తికావొస్తున్న వేళ.. ఇజ్రయెల్ ఈ నిర్ణయం తీసుకుంది. భారత వాణిజ్య రాజధాని ముంబయిలో భీకర ఉగ్రదాడి జరిగి 15యేళ్లు కావస్తోంది. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ ప్రభుత్వ కీలకనిర్ణయం తీసుకుంది. ఈ మారణహోమానికి కారణమైన 'లష్కరే తోయిబా'ను ఉగ్ర సంస్థగా అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. లష్కరే తోయిబాను ఉగ్రవాద సంస్థల జాబితాలో చేర్చుతున్నాం. దీనికోసం భారత ప్రభుత్వం నుంచి ఎలాంటి అభ్యర్థన రాకపోయినప్పటికీ ..ఇజ్రాయెల్ ఈ నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం అవసరమైన అధికారిక ప్రక్రియను పూర్తిచేశాం. లష్కరే తోయిబా ఓ భయానక ఉగ్రసంస్థ. భారత పౌరులతోపాటు వందలాది మందిని పొట్టన బెట్టుకుంది. 2008 నవంబర్ 26 ఈ ఉగ్రసంస్థ చేపట్టిన క్రూరమైన దాడి తాలుకూ భయాలు ఇంకా మన గుండెలోలన ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయి. అని ఇజ్రాయెల్‌ఎంబసీ తమ ప్రకటనలో పేర్కొంది. తమ దేశంలో నరమేధానికి పాల్పడిన హమాస్‌ను అంతమొందించేందుకు గాజాలో ఇజ్రాయెల్ భీకర పోరు సాగిస్తున్న విషయం తెలిసిందే. ఇదే సమయంలో హమాస్‌ను ఉగ్ర సంస్థగా ప్రకటించాలని ఇటీవల ఇజ్రాయెల్ రాయబారి భారత్‌నుకోరారు. ఆ తర్వాత కొన్నాళ్లకే .. లష్కరే తోయిబాను ఉగ్రసంస్థగా ప్రకటిస్తూ ఇజ్రాయెల్ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. పాకిస్తాన్ కేంద్రంగా పని చేసే లష్కరే తోయిబా ముఠాకు చెందిన 10 మంది ఉగ్రవాదులు.. నవంబర్ 26, 2008 సాయంత్రం కొబా సముద్రతీరం నుంచి ముంబయిలోకి చొరబడ్డారు. ఆ తర్వాత బృందాలుగా విడిపోయి ఛత్రపతి శివాజీ మహరాజ్ టెర్మినస్ రైల్వేస్టేషన్, తాజ్ హోటల్, నారిమన్ లైట్‌హౌస్.. ఇలా వరుసగా 12చోట్ల ఏకధాటిగా బాంబుల మోత మోగించారు. దాదాపు 60గంటలపాఉట సాగిన మారణ హోమంలో 166 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో18 మంది భద్రతా సిబ్బంది కూడా ఉన్నారు. మృతుల్లో భారతీయులతోపాటు 14 దేశాలకు చెందిన పౌరులు ఉన్నారు. ఇందులో నలుగురు ఇజ్రాయెల్ దేశస్థులున్నారు.


రేఖా నెం. 1429/2023/జి2 తేది 18.11.2023 కలెక్టర్ వారి కార్యాలయం, విజయనగరం

ఫారం నెం.VII

( 2013 వ సంవత్సరము 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం లో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 25. సబ్ రూల్ (1) ననుసరించి )

రూఢి ప్రకటన

ఈ క్రింద షెడ్యూలులో నిర్దిష్టపరిచిన భూములును మరియు వాటి విస్తీర్ణంలను ప్రజా ప్రయోజనముకై అనగా కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయము నుండి జాతీయ రహదారి వరకు లింక్ రోడ్ నిర్మాణము కొరకు భూమి కావలయునని జిల్లా కలక్టర్, విజయనగరం వారు భావించినందున, 2013వ సంవత్సరము 30వ చట్టంలోని 15వ విభాగం ననుసరించి సంబంధిత వ్యక్తులనుండి వచ్చిన అభ్యంతరంలపై విచారణ జరిపిన పిమ్మట విజయనగరం జిల్లా కలక్టరు వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూల్ దాఖలా భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూమి కావలసిన విభాగం అనగా కేంద్ర గిరిజన యునివర్సిటీ వారు భూసేకరణ కొరకు అవసరమైన ప్రభుత్వనిధులు లభ్యముగా యున్నవని తెలిపియున్నారు . ఈ క్రింది రూఢి ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి చేయబడినది.

రూఢి ప్రకటన

విజయనగరం జిల్లా కలక్టరు వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి ఈ దిగువ నుదహరించిన షెడ్యూల్ దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణంలను ప్రజా ప్రయోజనమునకై అనగా కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయము నుండి జాతీయ రహదారి వరకు లింక్ రోడ్ నిర్మాణము కొరకు భూమి అవసరమైనదని ఇందు మూలముగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

జిల్లా :విజయనగరం

గ్రామము : కి.కొత్తవలస మండలం : దత్తిరాజేరు

| వ. సం. | సర్వే నెం. | మొత్తము విస్తీర్ణము | భూసేకరణ క్రింద విస్తీర్ణం | భూ వర్గీకరణ | భూమితో సంబంధం కలిగి ఉన్న వ్యక్తి పేరు మరియు చిరునామా | హద్దులు ఉత్తర | దక్షిణ | తూర్పు | పడమర | చెట్లు మరియు కట్టడముల వివరములు ఉన్నచో |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 3-1బి | 0.37 | 0.22 | స పుం. | కనుమూరి మురళీకృష్ణంరాజు తండ్రి వెంకటనరసింహరాజు , కనుమూరి సంజీవరాజు తండ్రి వెంకటనరసింహరాజు | 3-1ఎ | 3-2ఎ | 3-4ఎ, 3-6బి | యస్.బూర్జ వలస | మామిడి-6 |
| 2 | 3-2ఎ | 0.27 | 0.11 | స పుం. | కనుమూరి మురళీకృష్ణంరాజు తండ్రి వెంకటనరసింహరాజు,కనుమూరి సంజీవరాజు తండ్రి వెంకటనరసింహరాజు | 3-1బి | 3-2బి | 3-4ఎ | యస్.బూర్జ వలస | మామిడి-7, టేకు-4 |
| 3 | 3-4ఎ | 0.44 | 0.07 | స పుం. | కనుమూరి మురళీకృష్ణంరాజు తండ్రి వెంకటనరసింహరాజు,కనుమూరి సంజీవరాజు తండ్రి వెంకటనరసింహరాజు | 3-6బి | 3-4బి | 3-5ఎ | 3-1బి, 3-2ఎ | మామిడి- 8 |
| 4 | 3-5ఎ | 0.23 | 0.06 | స పుం. | కనుమూరి మురళీకృష్ణంరాజు తండ్రి వెంకటనరసింహరాజు,కనుమూరి సంజీవరాజు తండ్రి వెంకటనరసింహరాజు | 3-6బి | 3-5బి | 3-8, 3-9ఎ | 3-4ఎ | మామిడి- 5,టేకు-1 |
| 5 | 3-6బి | 0.34 | 0.21 | స పుం. | కనుమూరి మురళీకృష్ణంరాజు తండ్రి వెంకటనరసింహరాజు,కనుమూరి సంజీవరాజు తండ్రి వెంకటనరసింహరాజు | 3-6ఎ | 3-4ఎ ,3-5ఎ | 3-7బి, 3-8 | 3-1బి | మామిడి- 8 |
| 6 | 3-7బి | 0.23 | 0.14 | స పుం. | కనుమూరి మురళీకృష్ణంరాజు తండ్రి వెంకటనరసింహరాజు,కనుమూరి సంజీవరాజు తండ్రి వెంకటనరసింహరాజు | 3-7ఎ | 3-8 | 5-2 | 3-6బి | మామిడి- 5 |
| 7 | 3-8 | 0.22 | 0.22 | స పుం. | కనుమూరి మురళీకృష్ణంరాజు తండ్రి వెంకటనరసింహరాజు,కనుమూరి సంజీవరాజు తండ్రి వెంకటనరసింహరాజు | 3-7బి | 3-9ఎ | 5-2 | 3-6బి | మామిడి- 7 |
| 8 | 3-9ఎ | 0.35 | 0.03 | స పుం. | కనుమూరి మురళీకృష్ణంరాజు తండ్రి వెంకటనరసింహరాజు,కనుమూరి సంజీవరాజు తండ్రి వెంకటనరసింహరాజు | 3-8 | 3-9బి | 3-9బి | 3-5ఎ | మామిడి- 4 |
| 9 | 5-2 | 6.07 | 1.86 | స పుం. | పెదపెంకి శారద భర్త హిమకర్ | 5-1 | 5-3 | 6-6బి | 3-7బి, 3-8 | మామిడి-59,తాటి-2 , జీడి-5, టేకు-35, కాము -3 , నీలగిరి -2,నేరేడు-1 , మర్రి -1, బూర్గ-1, అకేషియా -1, సపోటా-1, తగురు-1 |
| 10 | 6-6బి | 0.30 | 0.17 | స పుం. | పెదపెంకి శారద భర్త హిమకర్ | 6-6ఎ | 6-7ఎ | 7 | 5-2,5-3 | మామిడి-7,తాటి-17 , జీడి-2, టేకు-2, నేరేడు-1 , మర్రి -1 |
| 11 | 6-7ఎ | 1.00 | 0.07 | స పుం. | ఆనాల మంగతాయారు భర్త సత్యనారాయణ | 6-6బి | 6-7బి | 7 | 6-6బి | మామిడి-3, తాటి-3 |

గ్రామము : యస్.బూర్జవలస మండలం : దత్తిరాజేరు

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 46-6 ఎ | 0.70 | 0.33 | స పుం. | గేదెల పాదాలమ్మ భర్త లేటు రామస్వామి | 46-15, 46-7బి | 46-6బి | 46-7బి | 46-15 | జీడి-18, అకేషియా-1, టేకు-10,మామిడి-6, వేప -3,తాటి -8, రెట్ట-1, సిరిపిడి-1, ఇప్ప-2 |
| 2 | 46-7 బి | 1.20 | 0.36 | స పుం. | బిల్లాన పైడపు నాయుడు తండ్రి సన్యాసి , బిల్లాన అప్పలనాయుడు తండ్రి సన్యాసి | 46-7ఎ | 46-7సి | 46-8బి | 46-6ఎ, 46-15 | జీడి-1, అకేషియా-1, టేకు-3,మామిడి-22, వేప -1, తాటి -4 |
| 3 | 46-8 బి | 0.66 | 0.15 | స పుం. | కనుమూరి మురళీకృష్ణంరాజు తండ్రి వెంకటనరసింహరాజు, కనుమూరి సంజీవరాజు తండ్రి వెంకటనరసింహరాజు | 46-8ఎ | 46-8సి | 46-11 బి, 46-12ఎ | 46-7బి | జీడి-6, అకేషియా-1, మామిడి-4, వేప -2, తాటి -4, |
| 4 | 46-11బి | 0.46 | 0.20 | స పుం. | కనుమూరి మురళీకృష్ణంరాజు తండ్రి వెంకటనరసింహరాజు, కనుమూరి సంజీవరాజు తండ్రి వెంకటనరసింహరాజు | 46-11ఎ | 46-12ఎ | కె.కొత్తవలస | 46-8బి | మామిడి-12, జీడి-3 |
| 5 | 46-12ఎ | 0.26 | 0.23 | స పుం. | కనుమూరి మురళీకృష్ణంరాజు తండ్రి వెంకటనరసింహరాజు, కనుమూరి సంజీవరాజు తండ్రి వెంకటనరసింహరాజు | 46-11బి | 46-12బి | కె.కొత్తవలస | 46-8బి | జీడి-6, టేకు-2, మామిడి-6, వేప -1,తాటి -1 పనస-1 |
| మొత్తం | | | 1.27 | | | | | | | |

గ్రామము : అరికతోట మండలం : రామభద్రాపురం

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | 371-4బి | 6.10 | 0.98 | ఇ.మెట్టు | గొబ్బి పాపమ్మ భర్త నచ్చన్న (0.15) | 371-4ఎ | 364-2 | యస్.బుర్జ వలస | 371-3 | మామిడి - 8 ,జీడి-3,పాచి-1 |
| | | | | | కిక్కర రాము తండ్రి సత్యం ( 0.16) | | | | | మామిడి -3, టేకు-1, వేప -4, జీడి-18 |
| | | | | | గొబ్బి పైడితల్లి భర్త సన్యాసి (0.48) | | | | | టేకు-28, వేప-6, మామిడి-28, విప్ప-2, రేటు-1, జీడి-20 |
| | | | | | గొబ్బి రామస్వామి తండ్రి రామస్వామి (0.15) | | | | | జీడి-1, మామిడి -4 |
| | | | | | గొబ్బి రాము తండ్రి తాత (0.04 ) | | | | | జీడి-6 |

ఈ భూముల ప్లాను, భూసేకరణ అధికారి & రెవెన్యూ డివిజనల్ అధికారి, బొబ్బిలి వారి కార్యాలయములో ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పని వేళలలో ఏ సమయంలోనైన తనిఖీ చేసుకోవచ్చును. ఈ భూసేకరణ వలన నిర్వాసితులయిన లేదా నష్టపోయిన కుటుంబములు ఏమియును లేవు.

బొగ్గు గనులు, ఇనుప రాయి, పలక రాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రోజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగమును మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయవలెను.

సం/- నాగ లక్ష్మి .యస్., ఐ.ఎ.యస్.,

జిల్లా కలక్టరు, విజయనగరం



# తూర్పుగోదావరి, కాకినాడ
# డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
22 బుధవారం, నవంబర్ 2023


## కార్తికేయునికి నక్షత్ర హారతి

**శంకవరం నవంబర్ 21 ప్రభాతవార్త**




పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని కార్తికేయ ఆలయంలో నక్షత్ర హారతి ఘనంగా నిర్వహించారు. మండలంలోని కత్తిపూడి లో గల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం పురస్కరించుకొని ఉదయం స్వామివారికి పంచామృత అభిషేకం నిర్వహించి విశేషా అలంకరణ చేపట్టారు సాయంత్రం ఆలయ ఆవరణలో గల ధ్వజస్తంభం వద్ద ఆకాశ దీప పూజలు నిర్వహించారు అదే విధంగా స్వామివారికి నక్షత్ర హారతిని పూజారి సత్యనారాయణ శర్మ నిర్వహించారు నక్షత్ర హారతుల వెలుగులో స్వామివారు దేదీప్యమానంగా దర్శనమిచ్చారు అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొని స్వామివారి దర్శించుకున్నారు.

## ఆశ్రమ పబ్లిక్ స్కూల్లో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

**కాకినాడ రూరల్ ,నవంబర్ 21(ప్రభాతవార్త):**



కాకినాడ నాగమల్లి తోట జంక్షన్ సమీపం ఆశ్రమ పబ్లిక్ స్కూల్లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న దువ్వల మౌనిక.(16) మూడవ అంతస్తు నుండిదూకి ఆత్మహత్య కు పాల్పడింది.మృతదేహన్ని కాకినాడ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. సర్పవరం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.



## సముద్రంలో మత్స్యకారులు ఇద్దరు గల్లంతు



### బాధితులకు పది లక్షలఎక్స్ గ్రేషియా ప్రకటించిన సీఎం జగన్

**కాకినాడ రూరల్, నవంబర్ 21 (ప్రభాతవార్త):**

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం రోజున కాకినాడలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. చేపల వేట నిమిత్తం సోమవారం సాయంత్రం ఐదుగురు మత్స్యకారులు వేటకు వెళ్లడం జరిగింది. రాత్రి సమయం సముద్రంలో అలల తాకిడి , గాలి వేగంగా వీచడం వల్ల బోటు తిరగబడడంతో ముగ్గురు జాలర్లు సురక్షితంగా చేరుకున్నారు. సూర్యాపేటకు చెందిన గరికెన సత్తిరాజు(56,)దుమ్ములపేటకు చెందిన మైలపల్లి కృప దాసు( 38) ఇద్దరు చనిపోయారు. సూర్యారావుపేట గ్రామ సర్పంచ్ సూరాడ చిన్ని రాజు గరికిన సత్తిరాజు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. జరిగిన సంఘటన స్థానిక ఎమ్మెల్యే కురసాల కన్నబాబుకు తెలిపారు. ఎమ్మెల్యే కన్నబాబు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లిన వెంటనే సీఎం జగన్ తక్షణం స్పందించి చనిపోయిన కుటుంబాలకు 10 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. వైసీపీ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని సూర్యారావుపేట గ్రామ వైసీపీ నాయకులు సూరాడ రాజు అన్నారు.



## మెగాస్టార్ చిరంజీవి ని "మహాచండీ సహిత రాజశ్యామల" యాగానికి ఆహ్వానించిన "బత్తుల"

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో నవంబర్ 21 (ప్రభాతవార్త):**



సినీనటుడు పద్మభూషణ్ మెగా స్టార్ డాక్టర్ కొణిదెల చిరంజీవి ని రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ బత్తుల వెంకటలక్ష్మి దంపతులు కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా హైదరాబాద్ లో కలిసి దుస్సాలువాతో సత్కారం చేసి పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వాన పత్రిక అందించినట్లు బలరామకృష్ణ తెలిపారు.ఈ నెల 22 నుండి 27 వతేది వరకురాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం గాదరాడలో ప్రతిష్టాత్మకంగా కనుల పండుగలా జరగబోతున్న శ్రీ శతకుండాత్మక, మహారుద్ర, శతసహస్ర మహాచండీ సహిత శ్రీరాజ శ్యామల యాగంలి కార్యక్రమానికి విశిష్ట అతిధిగా విచ్చేయాలని ఆహ్వానించినట్లు తెలిపారు.గోదావరి జిల్లాల మీద ప్రేమతో స్థానిక విషయాలపై ఇష్టా గోష్టిగా అనేక విషయాలపై ముచ్చటిస్తూ, ఇక్కడి స్థానిక రాజకీయ పరిస్థితుల గురించి వివరాలు అడిగి తెలుసుకుని, జనసేన పార్టీలో మీరు చేస్తున్న కార్యక్రమాలు గురించి విన్నానని, ప్రజల కోసం మీరు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల వల్ల ప్రజలు పడుతున్న బాధలు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అందరూ బాగుండాలని తలంపుతో లోక కళ్యాణం, ప్రజల సౌభాగ్యం కోసం ఈ ఈ విశిష్ట యాగం తలపెట్టినందుకు అభినందిస్తూ వారి సంతోషాన్ని వ్యక్తపరిచారన్నారు.ఈ కార్యక్రమంలో చిరంజీవి ని కలిసిన వారిలో జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డాల శివ సూర్య చక్రవర్తి , యువనాయకులు తోట పవన్, అడ్డాల దొరబాబు, "బత్తుల" కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## దళితుల గొంతు నొక్కిన జగన్ సర్కార్

### - కొత్తపేట దళిత శంఖారావంలో టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు, మాజీ ఎమ్మెల్యే సత్యానందరావు

**కొత్తపేట, నవంబర్ 21, (ప్రభాత వార్త):**

దళితుల ఓట్లతో గద్దె నెక్కిన జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాకా దళితుల గొంతు నొక్కారని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు సత్యానందరావు, టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఎస్.రాజు అన్నారు. దళితులపై జరుగుతున్న దమనకాండకు నిరసనగా మంగళవారం కొత్తపేట కాపు కళ్యాణమండపంలో జరిగిన దళిత శంఖారావం కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో వైద్య సహాయం అందించేందుకు మాస్క్ అడిగిన సుధాకర్ ని పొట్టన పెట్టుకున్న ఈ వైసీపీ ప్రభుత్వం దళిత వ్యతిరేక ప్రభుత్వం అని అన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరిజిల్లాలో దళిత డ్రైవర్ ని చంపిన ఎమ్మెల్సీ ని తన పక్కన పెట్టుకు తిరుగుతున్న జగన్ రెడ్డిని ఏం చెయ్యాలో దళితులు ఒకసారి ఆలోచించుకోవాలన్నారు. ఇసుక అక్రమాలను ప్రశ్నించిన దళిత యువకుడుకి శిరోముండనం చేసిన ఈ ప్రభుత్వానికి దళిత సోదర, సోదరీమణులంతా గుండు కొట్టి ఇంటికి సాగనంపేందుకు కృషి చేయాలని కోరారు. చరిత్రలో ఏనాడూ జరగని విధంగా కొత్తపేట ఎమ్మెల్యే జగ్గిరెడ్డి స్వగ్రామం గోపాలపురంలో అంబేద్కర్ కి అవమానం జరిగిన ఘటనపై ప్రశ్నించిన దళిత యువకులను అక్రమంగా అరెస్టు చేసి జైలుకి పంపించడం బాధకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ విషయం అంతా తనకు తెలిసే జరిగినా ఏమీ తెలియనట్టు నాటకాలు ఆడి దళితులను మోసం చేయడానికి ప్రయత్నించినా ఎమ్మెల్యేను నమ్మలేదని గుర్తు చేసారు. విభజిత ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధిలో నడిపేందుకు చంద్రబాబునాయుడు తీసుకొచ్చిన విధానాల్లో, యువతకు ఉద్యోగ కల్పన కోసం ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ లో ఎటువంటి అవినీతి జరగకపోయినా రాజకీయ కక్షతో జగన్ మోహన్ రెడ్డి చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయించారన్నారు. హైకోర్టు ఇచ్చిన బెయిల్ తీర్పులో కూడా స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అవినీతికి ఎటువంటి ఆధారాలు చూపించ లేకపోయారని తీర్పు



కాపీలో పేర్కొన్నారని తెలిపారు. దళితులకు జగన్ మోహన్ రెడ్డి అన్యాయం చేస్తున్నారని గుర్తించిన దళిత సోదర, సోదరీమణులు తమ కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు,పధకాలు తీసుకొచ్చిన చంద్రబాబుకి మద్దతు ఇవ్వబోతున్నారని గమనించి ఈ విధంగా ఆయనపై అక్రమ కేసులు పెట్టి అవినీతి మరకలు వేయాలని ప్రయత్నించారన్నారు. దళితుల ప్రాణాలు తీసినా పట్టించుకోని దళిత వ్యతిరేకి జగన్ మోహన్ రెడ్డిని ఇంటికి పంపేలా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి దళిత బాధవుడు చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసే విధంగా దళిత సోదరులంతా కృషి చేయాలని సత్యానందరావు కోరారు. అలాగే మాజీ మంత్రి కె.ఎస్. జవహర్, టీడీపీ అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి గంటి హరీష్ మాధుర్, శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, అయితాబత్తుల ఆనందరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో అధిక సంఖ్యలో పార్టీ ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 4831మందికి శాశ్వత భూహక్కు పత్రాలు.

### పంపిణీలో జాయింట్ కలెక్టర్, ఎమ్మెల్యే.

**సీతానగరం నవంబర్ 21 ప్రభాతవార్త.**

నియోజకవర్గంలో దశాబ్దాలుగా ఉన్న భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ రోజు 1091ఎకరాల భూమిని 4831మంది లబ్దిదారులకు అందజేసామని రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా అన్నారు. మండలంలో కాటవరం వద్ద భూ పంపిణీ కార్యక్రమం జరుగగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్ లు పాల్గొని హక్కు పత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సుదీర్ఘ కాలం గా ఉన్న భూ సమస్యలన్నీ పరిష్కరించేందుకు , పేదలకు భూమి పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైఎస్సార్ సీపీ దని అన్నారు. అసైన్డ్ భూములు, ఈనాం భూములు, ఎస్సీ కార్పొరేషన్ భూములు నిషేధిత జాబితానుంచీ తొలగించడం, భూమిలేని నిరుపేదలకు పట్టాలు అందించామని అన్నారు. జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్ మాట్లాడుతూ జిల్లాలో 1650కోట్ల విలువ గల 5500ల ఎకరాలను పంపిణీ చేశామని లంక భూములకు సంభందించిన సి, బి క్లాస్ పరిధిలో 274ఎకరాలను 1488మందికి అందించామని అన్నారు. బీసీ,ఎస్సీ మైనార్టీలకు చాలా కాలం నుండి వారి ఆధీనంలో ఉండి భూమి మీద పూర్తి హక్కు లేక అనేక ఇబ్బందులు పడుతున్న వారందరికీ ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న సాహోసపేతమైన నిర్ణయాల వల్ల నిరుపేదలకు పెద్ద ఊరట కల్పించారన్నారు. ముఖ్యంగా గిరిజనులకు సంబంధించి రోపర్ లాండ్స్,బీసీ లకు సంబంధించి ప్రధానంగా సర్వీస్ ఈనాం భూములు, ఎస్సీలకు సంబంధించి అసైన్డ్ మెంట్ భూముల పట్టాల మీద సర్వ హక్కులు కల్పించదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుర్రాల జ్యోస్న, జెడ్పీటీసీ చల్లమళ్ల వెంకటలక్ష్మి, కన్వీనర్ గంటా శ్రీను, పెదపాటి రమేష్ బాబు, వైస్ ఎంపిపి లు సురేష్ రాజు, మదన్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలకు చిరునామా టిడిపి..

### క్లస్టర్-9 ఇన్చార్జి డివి

**అంబాజీపేట, నవంబర్ 21, ప్రభాతవార్త..**



పేదవర్గాల అభ్యున్నతి కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టంది టిడిపి ప్రభుత్వమేనని, ఇటీవల ఉమ్మడి కలయికలో టిడిపి, జనసేన పార్టీలు ప్రకటించిన 11 సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు టిడిపి ప్రభుత్వాన్ని మరోసారి అధికారం తీసుకొచ్చేందుకు ప్రజలు సహకరించాలని పుల్లేటికుర్రు క్లస్టర్-9 ఇన్చార్జి దాసరి వీర వెంకట సత్యనారాయణ కోరారు. మండలంలోని పుల్లేటికుర్రు 147 బూత్ లో కన్వీనర్ కొండ్రెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బాబు షూరిటీ..భవిష్యత్తు గ్యారెంటీ.. కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివి మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు చిరునామా టిడిపియేనని, వైసిపి ప్రభుత్వం నాలుగున్నరేళ్ల నిర్లక్ష్య పాలనలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. అభివృద్ధిని,సంక్షేమాన్ని రెండు కళ్ళుగా భావించే టిడిపిని అధికారంలో తీసుకొచ్చేందుకు సమాయత్తం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పబ్బినీడి రాంబాబు, గ్రామశాఖ కార్యదర్శి దొమ్మేటి సురేష్, గోడా సత్యనారాయణ, గొర్రెల నాగరాజు, కముజు శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

# తైక్వాండో రాష్ట్ర స్థాయి పోటీలలో వరించిన పతకాలు..

**అంబాజీపేట, నవంబర్ 21, ప్రభాతవార్త..**

ఈ నెల 18,19న తెనాలిలో జరిగిన రాష్ట్ర స్థాయి న్యూ ఆంధ్రప్రదేశ్ తైక్వాండోచాంపియన్ షిప్ పోటీల్లో అంబాజీపేట శ్రీనివాస తైక్వాండో క్లబ్ విద్యార్థులు ప్రతిభ కనబర్చి ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచారనితైక్వాండో సీనియర్ కోచ్ పితాని త్రిమూర్తులు తెలిపారు. అంబాజీపేటలో తైక్వాండోక్రీడాకారులను పలువురు మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా సీనియర్ కోచ్ త్రిమూర్తులు మాట్లాడుతూ 41వ సబ్ జూనియర్, 6వకెడిట్ ఇంటర్ డిస్ట్రిక్ పోటీలు నిర్వహించారన్నారు. సబ్ జూనియర్ విభాగంలోకె.లాస్య అద్విక,జి.లాహితి తేజ, కెడిట్ విభాగంలో జి.పూజితాదేవి,ఆర్.హెచ్.వి.మూర్తిలు తృతీయ స్థానాల్లో నిలిచారని త్రిమూర్తులు తెలిపారు. విద్యార్థులకు తర్ఫీదునిచ్చిన పి.భార్గవి, పి.మణికంఠ లతోపాటుతైక్వాండో విద్యార్థులను హెచ్ఎం కె.సాయిరామ్, ఉపాధ్యాయులు, క్రీడాకారులుఅభినందించారు.



# మరోసారి సీఎం గా జగన్ ను గెలిపిద్దాం..

## బంగారు ఆంధ్రప్రదేశ్ ను నిర్మించుకుందాం..

## -జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

**గండేపల్లి నవంబర్ 21 (ప్రభాతవార్త):**

అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి సీఎం గా గెలిపించుకుని బంగారు ఆంధ్రప్రదేశ్ ను నిర్మించుకుందామని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు సూచించారు. గండేపల్లి మండలం మురారి లో వైయస్సార్ పార్టీ యువ నాయకులు జాస్తి వసంత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమానికి ఎమ్మెల్యే చంటిబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం సచివాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి అభివృద్ధి సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంటిబాబు మాట్లాడుతూ మురారి గ్రామంలో సుమారు వంద కోట్ల రూపాయలతో అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించడం జరిగిందని ఏ ప్రభుత్వం చేపట్టిన విధంగా జగన్ ప్రభుత్వం ప్రతి కుటుంబం ఆర్థిక పరిపుష్టి సాధించే విధంగా ఆదుకోవడం జరిగిందన్నారు. అనంతరం ఇంటింటా పర్యటించి ఆయా కుటుంబాలు లబ్ధి పొందిన పత్రాలను అందజేసి వివరించారు. మరోసారి సీఎంగా జగన్మోహన్ రెడ్డిని ఆదరించాలని అదేవిధంగా జగ్గంపేట ఎమ్మెల్యేగా తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చలగళ్ళ దొరబాబు, కందుల చిట్టిబాబు,కుంచే రాజా, జాస్తి వసంత్, కుక్కల ఆనందబాబు, ఎంపిడిఓ వెంకట్రామన్, ఈవోపిఆర్డి మూర్తి, కార్యదర్శి శిరీష, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.





# యువగళం ని విజయవంతం చేయాలి.

**అమలాపురం,నవంబరు21, ప్రభాతవార్త.**

అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో ఈనెల 28 వ తేదీనుండి జరగనున్న యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని తెలుగు దేశం పార్టి సమావేశం నిర్ణయించింది.మళ్ళీ పునఃప్రారం భిస్తున్న సందర్భంగా ఈ విషయాన్ని అమలాపురం టౌన్ కార్యకర్తలకు,నాయకులకు తెలియజేయడానికి పార్టీ ఇంచార్జ్ అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్లమెంట్ అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి,శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం హాజరయ్యారు.యువగళం పాదయాత్ర ను విజయవంతంకి అందరూ బాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఇందులోరాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడ స్వామి నాయుడు,తెలుగు మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, పట్టణ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ సుభాష్ చంద్ర బోస్,మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, టి ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు కుసుమ సూర్య మోహన్ రావు,మాకిరెడ్డి పూర్ణిమ, కాశిన జయనాద్, బొర్రా వెంకటేశ్వరరావు,ఆశెట్టి ఆదిబాబు,టౌన్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ల రామకృష్ణ,దున్నాల దుర్గ,జంగా అబ్బాయి వెంకన్న,వలవల శివరావు తదితరులు పాల్గొన్నారు



# ఎమ్మెల్యే అసమర్ధత వల్లే నియోజకవర్గంలో రోడ్లన్నీ అద్వాన్నం

## -యల్లమిల్లి గండేపల్లి సింగరంపాలెం రోడ్డులో పాదయాత్ర

## -జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ గుంతల ఆంధ్రప్రదేశ్ గా మారింది

## -మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**గండేపల్లి నవంబర్ 21 (ప్రభాతవార్త):**

జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ గుంతల ప్రదేశ్ గా మారిందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు.తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ ఆద్వర్యంలో జ్యోతుల నెహ్రూ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి సూరంపాలెం బాలు జనసేన, టిడిపి నాయకులకు తో కలిసి గండేపల్లి మండలం యల్లమిల్లి రోడ్డు వద్ద నుండి గండేపల్లి శివారు సింగరంపాలెం రోడ్డు వరకు నాలుగు కిలోమీటర్ల పాదయాత్ర చేసి అధ్వానంగా ఉన్న రోడ్ల పరిస్థితిపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నెహ్రూ రాష్ట్రంలో అధ్వానంగా ఉన్న రోడ్లపై టిడిపి జనసేన సంయుక్తంగా నిర్వహిస్తున్న గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారి ఇది కార్యక్రమంలో భాగంగా మూడోరోజు గండేపల్లి మండలంలో నిర్వహించామని పెద్దాపురం మండలం, గండేపల్లి మండలం, కోరుకొండ, గోకవరం మండలాలకు అతి ముఖ్యమైన లింకు రోడ్డుగా ఉన్న ఈ రోడ్డు అద్వాన్న పరిస్థితిలో ఉందని దీనిని వెంటనే మరమ్మతులు చేసి ప్రజలను ప్రమాదాల నుండి కాపాడాలని కోరుతూ ఈ కార్యక్రమం చేపట్టామని ఈ అసమర్ధ ఎమ్మెల్యే వల్లే ఈరోజు నియోజకవర్గంలో రోడ్లన్నీ అధ్వానంగా ఉన్నాయని ఎన్నికల ముందు ఐదు కోట్ల రూపాయలు కేటాయించి నియోజకవర్గం లోని రోడ్లన్నీ గుంతలు ,గొయ్యిలు పూడ్చాలని కోరారు. రాష్ట్రంలో 1200 కోట్ల రూపాయలు ఈ ముఖ్యమంత్రి కేటాయిస్తే రాష్ట్రం రోడ్లన్నీ తాత్కాలిక మరమ్మతులు చేయవచ్చని అన్నారు. ప్రతి మంగళవారం నువ్వు తీసుకువచ్చే రిజర్వ్ బ్యాంక్ అప్పులో 1200 కోట్ల రూపాయల కేటాయిస్తే రాష్ట్రం రోడ్లన్నీ తాత్కాలిక రిపేర్లు పూర్తవుతాయని ఎన్నికల ముందు ఈ



కార్యక్రమం తీసుకుని మీరు ఓట్లు కోసం ఎన్నికల ప్రచారం చేయాలని జ్యోతుల నెహ్రూ డిమాండ్ చేశారు. లేదంటే రేపు రాబోయే జనసేన, టిడిపి సంకీర్ణ ప్రభుత్వంలో రోడ్లన్నీ పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, కోర్పు సాయి తేజ, అడబాల భాస్కరరావు, బొల్లం రెడ్డి రామకృష్ణ, పాలకుర్తి ఆదినారాయణ, వెలమాటి కాశి, య ర్రంశెట్టి బాబ్జి, షీలామంతుల వీరబాబు, చాగంటి సత్యనారాయణ మూర్తి, కంటిపూడి సత్య నారాయణ, బోండా శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన టిడిపిల ఆధ్వర్యంలో రోడ్ల దుస్థితిపై నిరసన

**గండేపల్లి నవంబర్ 21 (ప్రభాతవార్త):**

జగ్గంపేట నియోజకవర్గంలో అధ్వానంగా ఉన్న రోడ్లను వెంటనే నిర్మించాలని జనసేన టిడిపి పార్టీల ఆధ్వర్యంలో గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామం నుండి సుబ్బయ్యపేట వరకు గండేపల్లి నుండి రామయ్యపాలెం వరకు పాదయాత్ర చేసి సంయుక్త నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి సూర్యచంద్ర మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా చాలా అధ్వానంగా ఈ రోడ్లను ఏ నాయకుడు పట్టించుకోకపోవడం చాలా దురదష్టకరం అని అసహనం వ్యక్తం చేశారు. గర్భిణీ స్త్రీలు ఎవరైనా ఇలాంటి రోడ్లపై వైద్య పరీక్షల నిమిత్తం హాస్పిటల్ కి వెళ్ళాలంటేనే చాలా భయపడుతున్నారని చెప్పారు. అంతే కాకుండా జగ్గంపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ గెలిచిన నెల రోజులలోనే అన్ని రోడ్లు నిర్మించే ప్రక్రియ మొదలుపెట్టి పక్కా రోడ్లుగా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గోన శివరామకృష్ణ ఉపాధ్యక్షులు యరమళ్ళ రాజు, సొడసాని కామరాజు,తమటం నాగేంద్ర,మొగిలి గంగాధర్,గుత్తుల గంగాధర్,పెదకాపు,ఆంజనేయులుఅక్కిరెడ్డి శ్రీను పాల్గొన్నారు.



# భవిష్యత్ తరాల నిర్మాణానికి ఓటే పునాది - ఆర్డిఓ ముక్కంటి

**కొత్తపేట నవంబర్ 21 (ప్రభాత వార్త)**

భవిష్యత్తు తరాల నిర్మాణానికి ఓటే పునాది అని ఆర్డీవో ఎం ముక్కంటి విద్యార్థులకు ఉద్బోధించారు కొత్తపేట శతాబ్ది డిగ్రీ కళాశాలలో మంగళవారం ఓటు పై అవగాహన ఓటు నమోదు కార్యక్రమాలను నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల సెమినార్ హాల్లో జరిగిన సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ కట్టా నాగమోహన్ అధ్యక్షత వహించగా ఆర్డిఓ ముక్కంటి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆర్డీవో ముక్కంటి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశాలకు మాతృక అయిన భారతదేశంలో ఓటు ప్రాధాన్యత ఎంతో ఉందని అన్నారు ఓటు విలువను అర్థం చేసుకుని దానిని సార్థకం చేసుకున్నట్లయితే భావితరాలకు మంచి భవిష్యత్తు ఏర్పడుతుందని అన్నారు మంచి ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడానికి ఓటు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు తాసిల్దార్ కిషోర్ బాబు మాట్లాడుతూ మనం ఎన్నుకునే ప్రజా ప్రతినిధులు సక్రమంగా పరిపాలించకపోతే దేశాల ఆర్థిక వ్యవస్థలు కుప్పకూలిపోతాయని అన్నారు 1బి1బి 2024 నాటికి 18 సంవత్సరాలు నిండబోయే ప్రతి ఒక్కరు ఓటును నమోదు చేసుకో వాలని తెలిపారు కళాశాల ప్రిన్సిపాల్ నాగమోహన్ మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ అధికారులను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నారు వయోజనులైన విద్యార్థులు ఇతర ఓటర్లను ప్రభావితం చేయడం ద్వారా మంచి ప్రజాప్రతినిధులను ఎన్నుకోవచ్చు అన్నారు ఆ దిశగా విద్యార్థులు అడుగులు వేయాలన్నారు కార్యక్రమంలో ఆర్ ఐ కె ఏడుకొండలు ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ అజ్జమ్మ వీఆర్వోలు ఏసుబాబు వీరేంద్ర సీనియర్ అధ్యాపకులు జి శ్రీనివాస్ వి వి వి ఎస్ సుబ్బారావు ఎం సుధ తదితరులు పాల్గొన్నారు



# ఆదిత్య బిజినెస్ స్కూల్ విద్యార్థులకు ఉద్యోగాలు

**గండేపల్లి నవంబర్ 21 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం ఆదిత్య విద్యా ప్రాంగణంలో గల ఆదిత్య గ్లోబల్ బిజినెస్ మేనేజ్మెంట్ స్కూల్ కు చెందిన ఐ.ఎం.బి.ఎ, ఎం.బి.ఎ. విద్యార్థులు ఏసియన్ పెయింట్స్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉద్యోగాలు సాధించారు అని ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ డా. ఎన్.సుగుణ రెడ్డి తెలిపారు. ఏసియన్ పెయింట్స్ సంస్థ ప్రతినిధులు వ్రాత పరీక్ష, మౌఖిక పరీక్షలు నిర్వహించి అందు ప్రతిభ కనబరిచిన డి.వి.పి. సాయి వీర కుమార్,డి.వంశీ శ్రీధర్,కె.రామచంద్ర వంశీ రెడ్డి, పి. వెంకటాచలం,కె. వి.ఎస్.కుమార్,ఎం.వి.వి.చైతన్య, టి. నవీన్ లు 7.8 లక్షల వార్షిక వేతనం తో కొలువులు సాధించారని డాక్టర్. సుగుణా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు మొదటి సంవత్సరం నుండి ప్లేసెమెంట్ ట్రైనింగ్, పరిశ్రమలకు అవసరమగు మెళుకువలను, టెక్నికల్ శిక్షణ ఇవ్వడం వల్ల మెరుగైన ఫలితాలను సాధించడం జరుగుతుందని ఉద్యోగాలు సాధించడం కష్టతరమవుతున్న నేటి తరుణంలో ఆదిత్య విద్యార్థులు వివిధ కంపెనీలలో ఉద్యోగాలు సాధించి తమ సత్తా చాటుతున్నారని అందుకు తమ ఆదిత్య సంస్థ నిష్ణాతులైన ఉపాధ్యాయులు,నిపుణులు,పారిశ్రామిక వేత్తలచే సదస్సు ల నిర్వహణ ద్వారా, పరిశ్రమల సందర్శన ద్వారా నైపుణ్యాభివృద్ధి కొరకు శిక్షణ ఇస్తూ విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి కృషిచేస్తున్న కారణంగా మెరుగైన ఫలితాలు పొందడం జరుగుతుందని వివరించారు. ఇందుకు సహకరించిన ఉపాధ్యాయ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. సంజయ్ కుమార్,వైస్ ప్రిన్సిపాల్ విజయ భార్గవి,విభాగాధిపతి డా. ఎం.గోవర్ధన్ రెడ్డి ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.




# ఆదిత్య లో విజ్ఞాన దాయకం గా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

**గండేపల్లి నవంబర్ 21 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణం లో ఇంజనీరింగ్ ఫార్మసీ పాలిటెక్నిక్ డిగ్రీ కళాశాలలకు చెందిన గ్రంథాలయాలలో నవంబర్ 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా విజ్ఞానదాయకంగా ముగిసాయి. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఈ వారోత్సవాలలో నిర్వహించిన కార్యక్రమాలు మరింత మంది విద్యార్థులు ఆసక్తి చూపి పాల్గొనే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొనడం వల్ల విద్యార్థులు నలుగురితో మాట్లాడడం, ఒకరి అభిప్రాయాలు ఒకరు తెలుసుకుని గౌరవించుకోవడం ఎటువంటి భయం, సంకుచిత భావం లేకుండా తమ తమ అభిప్రాయాలను వెల్లడించి గలగడం, భాషపై పట్టు తదితర అంశాలు ప్రావీణ్యం పెంపొందించు కొనుటకు ఎంతో ఉపయోగపడతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. . ఈ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ టైటిల్ హంట్, బుక్ రివ్యూ, వక్తృత్వ,వ్యాసరచన,తదితర పోటీలను నిర్వహించారు.గెలుపొందిన విజేతలకు ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ డా. ఎం.శ్రీనివాస రెడ్డి,డా. డోలా సంజయ్,డా. ఆదిరెడ్డి రమేష్,డా. కె.రవిశంకర్,డా.డి.సతీష్ కుమార్, ఎస్.టి.వి.ఎస్.కుమార్,' డా. సంజయ్ కుమార్, శ్రీ విలాస్ చవాన్ గ్రంథాలయ ప్రధాన అధికారి కె. అశోక్ కుమార్, ఆయా గ్రంథాలయ విభాగాల సిబ్బంది , భోధనా సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# జె.ఎన్.టీ.యు కాకినాడకు 400 మీటర్స్ సిన్థాటిక్ ట్రాక్

## -రూ 9.50.కోట్లు మంజూరు

## -ఎంపి వంగా గీతావిస్వానాధ్

**కాకినాడ కలెక్టరేట్ నవంబర్ 21 (ప్రభాతవార్త):**



కాకినాడ జె. ఎన్ టీ. యు లో ఎనిమిది లైన్లతో 400 మీటర్లు సింథటిక్ ట్రాక్ ను తొమ్మిది కోట్ల యాభై లక్షల కేంద్ర మంత్రి వర్యులు అనురాగ్ ఠాకూర్ ఖేలో ఇండియా పథకం క్రింద మంజూరు చేశారని కాకినాడ ఎంపి వంగా గీతా విశ్వనాథ్ తెలిపారు. సుమారు 10 జిల్లా లో 160 కళాశాలతొ అత్యంత ఉన్నత విద్య ను రాష్ట్ర విద్యార్థులకు యూనివర్సిటీ ద్వారా ఉన్నత విద్య ను, పరిశోధనలు ప్రోత్సహిస్తుంది. వైస్ చాన్సలర్ ప్రసాద రాజు నేతృత్వంలో రిజిస్టర్ , సంబంధిత అధికారులు సమన్వయ%శీ% తొ ప్రాజెక్ట్ రిపోర్ట్ ను ఈ ట్రాక్ కోసం కేంద్ర ప్రభుత్వం 13.50 కోట్లు తో రూపొందించి 4.00కోట్లు జేఎన్టీయూ ద్వారా గ్రాంట్ చేసుకుంటామని మిగిలిన రూ.9.50 కోట్లు కేంద్ర ప్రభుత్వం నుండి మంజూరు చేయాలని కోరారు. ఈ ప్రతిపాదన హను కాకినాడ రూరల్ శాసన సభ్యులు కురసాల కన్నబాబు, కాకినాడ అర్బన్ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి చర్చించి కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ మంత్రి వర్యులు అనురాగ్ ఠాకూర్ , సెక్రటరీ సుజాత కు విన్నవించగా మంజూరు చేసిన నందుకు జేఎన్టీయూ తరుపున క్రీడాకారులు తరుపున, ప్రజల తరుపున హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.

# జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన శ్రీ ప్రకాష్ విద్యార్థిని తనూజ

**తుని ( శంకవరం) నవంబర్ 21 ప్రభాతవార్త**

శ్రీ ప్రకాష్ జూనియర్ కళాశాల విద్యార్థిని కర్రి తనూజ జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనదని విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి.కె.నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 16 నుండి 18 వరకు గవర్నమెంట్ బి క్యాంపు హైస్కూల్ కర్నూల్ లో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ - 19 బాలికల హ్యాండ్ బాల్ పోటీలనందు శ్రీ ప్రకాష్ జూనియర్ కళాశాల విద్యార్థిని కర్రి తనూజ అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను జాతీయ స్థాయి పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు తరుపున డిసెంబర్ మొదటివారం లో హర్యానా రాష్ట్రం - సిరసా లో జరగనున్న పోటీలలో పాల్గొననున్నదని తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి జట్టు కి ఎంపికైన తనూజ మాట్లాడుతూ వరసగా రెండవ సంవత్సరం కూడా జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం ఆనందంగా ఉందని, తమ కళాశాల నందు హ్యాండ్ బాల్ కోచ్ సురేష్ ఇస్తున్న కోచింగ్ మరియు తాను చేస్తున్న సాధన ద్వారా తనకు ఈ అవకాశం లభించిందని తెలిపింది. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని ని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.



# ఓటర్ల నమోదు క్యాంపుని పరిశీలించిన ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానం నవంబర్ 21, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానాం ఓటర్ల నమోదు క్యాంపుని స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పరిపాలనాధికారి మునిస్వామితో కలిసి మంగళవారం పరిశీలించారు. ఓటర్ల నమోదు, సవరణ కొరకు మంగళవారం సంత మార్కెట్ వద్ద ఓటర్ నమోదు క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంప్ ని స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పరిపాలన అధికారి మునిస్వామి పరిశీలించి ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ శాఖ డిప్యూటీ తాసిల్దార్ దండయాపాణి, బి సాగర్, తిరుకోటి అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.



# పశువిజ్ఞాన బడి అవగాహన సదస్సు

**అమలాపురం,నవంబరు21,ప్రభాతవార్త.**

పశువులలో అధిక పాడి రైతులకు పశుపోషణ కోసం అవగాహన కల్పించడానికి పశువిజ్ఞాన బడి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ వెంకట్రావు,అమలాపురం సహాయ సంచాలకులు డాక్టర్ విజయ రెడ్డి తెలిపారు.బోడసకుర్రులో గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి, పశు వైద్య సహాయకులు వెంకటేశ్వరరావు ఏర్పాటు చేసిన ఈశిబిరాన్ని వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పశువులలో అధిక పాలు దిగుబడి పొందుటకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. పరిశుభ్రమైన పాల ఉత్పత్తి పొందుటకు ప్రతి రైతు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు.పాకలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.ఒక పశువు పాలు పితికిన తర్వాత చేతులు పరిశుభ్రంగా కడిగిన తర్వాత మాత్రమే వేరొక పాడి పశువు పాలు పితకాలని తెలిపారు.పొదుగువాపు లేదా వ్యాధిగ్రస్తు పాడి పశువుల పాలను ఇతర అన్ని పశువుల పాలు పితికిన తర్వాత మాత్రమే పితకాలి అని సూచించారు. పశువులు పాలు పితికిన తర్వాత పది నిమిషాలు పశు వును పడుకోనివ్వరాదని తెలిపారు. ప్రతి రైతు వట్టి గడ్డిని యూరియా తో సుపోషకం చేసి మేపినట్లయితే పోషక విలువలు పెరిగి పాల దిగుబడి తగ్గకుండా ఉంటుందని తెలిపారు.అనంతరం పాడి రైతులకు పసి ఆరోగ్య సంరక్షణ కార్డులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నారాయణ రావు,పశువైద్యాధికారి వెంకటేష్, పశు వైద్య సహాయకులు వినయ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానాం నవంబర్ 21,ప్రభాతవార్త:**

యానాం నియోజకవర్గం యానాం విద్యార్థుల మధ్యాహ్నం భోజనాన్ని స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పరిపాలన అధికారి మునిస్వామితో కలిసి పరిశీలించారు. విద్యార్థుల మధ్యాహ్నం భోజనం పై పలు ఫిర్యాదులు రావడంతో క్షేత్రస్థాయిలో తిని రుచి చూసి నాణ్యత లేకపోవడం చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మధ్యాహ్నం భోజనం పథకానికి కోట్ల రూపాయలు ప్రభుత్వం కేటాయిస్తున్న కొంతమంది అధికారుల అలసత్వం వల్ల తినే ఆహారం నాణ్యత లోపిస్తుంది అని అన్నారు. మధ్యాహ్నం భోజనాన్ని మళ్లీ అకస్మాత్తుగా తనిఖీ చేస్తానని నాణ్యత లేకపోతే చర్యలు ఉంటాయని హెచ్చరించారు



# రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## -సిఐ లక్ష్మణరావు

**గండేపల్లి నవంబర్ 21 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం నీలాద్రిరావుపేటలోని భగీరథుని కమ్యూనిటీ హాల్ వద్ద యువకులతో జగ్గంపేట సిఐ లక్ష్మణ్ రావు,గండేపల్లి ఎస్సై వై గణేష్ కుమార్ సమావేశమై గ్రామంలో ని పరిస్థితుల గురించి ముచ్చటించారు. రోడ్డు ప్రమాదాలు పట్ల ఏ విధంగా జాగ్రత్త పడాలో అవగాహన కల్పించి రాబోయే ఎలక్షన్లలో యువత ఏ విధమైన గొడవలు జోలికి వెళ్లకుండా , ఉండాలని,యువత ఎటువంటి చెడు వ్యసనాల బారిన పడకుండా ఉండాలని సూచించినారు.. వాహనాలు లైసెన్స్ లేని యువతకు త్వరితగతిన లైసెన్సులు వచ్చే విధంగా సహకరిస్తామని, వాహనం నడిపి ప్రతి ఒక్కరు లైసెన్సులు కలిగి ఉండాలని జగ్గంపేట సిఐ లక్ష్మణరావు సూచించారు.



# రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధిని చూసి జగన్ కు ఓటెయ్యండి..

## ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

**గోకవరం నవంబర్ 21ప్రభాత వార్త**

రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ చేసిన అభివృద్ధిని చూసి వైఎస్ఆర్సిపి కి ఓటు వేసి గెలిపించాలని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు అన్నారు.మంగళవారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కొత్తపల్లి గ్రామంలో వైయస్సార్సిపి జెండాను ఆవిష్కరించారు. ఇరవై ఐదు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన బిసి కమ్యూనిటీ హాల్ ను,మరో పాతిక లక్షల రూపాయలు వ్యయంతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాలును ఎమ్మెల్యే చంటిబాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంలో జగన్ నాయకత్వంలోని వైఎస్ఆర్సిపి ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేస్తుందన్నారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ప్రజలకు విద్యుత్ అందుబాటులో ఉండే విధంగా విద్యుత్ సబ్ స్టేషన్ మరియు ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండటం కోసం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని కూడా నిర్మిస్తున్నామన్నారు. ప్రజలకు కావలసిన మౌలిక వసతుల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం ముందంజలోఉందన్నారు.రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం ద్వారా పేద, బలహీన వర్గాలకు ప్రభుత్వం చేయూతని ఇస్తుందన్నారు.కావున ప్రభుత్వం చేపడుతున్నపలు సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను చూసి రానున్న ఎన్నికలలో వైఎస్ఆర్సిపికి ఓటు వేసి జగన్ ను ముఖ్యమంత్రి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, జడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్, గ్రామ సర్పంచ్, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, చింతల అనిల్ కుమార్, పిడిం సతీష్, సింబోతుల శ్రీను అధికారులు ఎండిఓ పద్మజ్యోతి,తాసిల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మౌలిక సదుపాయాలు కల్పించాలని ఐటిఐ విద్యార్థులు ఎమ్మెల్యే గొల్లపల్లికి ఫిర్యాదు

**యానం నవంబర్ 21, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటిఐ లో చదువుతున్న విద్యార్థులు ఫ్యాషన్ డిజైన్ కోర్సు సంబంధించి మిషన్లు పని చేయకపోవడం, వాష్ రూమ్ లేకపోవడం, మంచినీరు లేక పోవడం సమస్యలను గొల్లపల్లికి ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే గొల్లపల్లి ప్రభుత్వ ఐటిఐ ని పరిపాలనాధికారి మునిస్వామితో కలిసి ఐటిఐ ప్రాంగణాన్ని, తరగతి గదులను పరిశీలించారు. వెంటని ఎమ్మెల్యే గొల్లపల్లి,పరిపాలనాధికారి మునిస్వామి, ఐటిఐ ప్రిన్సిపల్ సుధాకర్, విద్యార్థులతో కలిసి సమావేశం నిర్వహించి మిషన్లు రిపేరు చేయించాలని వాష్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.విద్యార్థులకు మంచినీటిని తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ బాగా చదువుకుంటే మంచి అవకాశాలు వస్తాయని బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపల్ సుధాకర్ పాల్గొన్నారు.



# దాళ్వా కు పూర్తి స్థాయిలో నీరు అందిస్తాం...

దాళ్వా పంటకు మార్చి 31 వరకు పూర్తి స్థాయిలో నీరు అందిస్తామని ఇరిగేషన్ ఎ.ఇ.డి.సుందర్ సింగ్ రైతులకు హామీ ఇచ్చారు. మంగళవారం నగరం గ్రామంలోని రైతు భరోసా కేంద్రం వద్ద రైతులతో సమావేశం జరిగింది.ఈ సమావేశంలో అమలాపురం ఆర్డీఓ జి.కేశవర్ధన్ రెడ్డి కూడా పాల్గొని రైతులతో మాట్లాడారు.గత ఏడాది పూర్తి స్థాయిలో నీరు అందక పోవడంతో అనేక సమస్యలు ఎదుర్కొన్నామని రైతులు ఆర్డీఓ కి వివరించారు. అటువంటి సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని ఆర్డీఓ అధికారులకు సూచించారు.అనంతరం ఆర్డీఓ నగరం, మామిడికుదురు లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.ఎం.ఎస్.ఓ.శ్రీనివాస్, డిప్యూటీ తహశీల్దార్ శరణ్య, వ్యవసాయ అధికారి మృదుల, రెవెన్యూ అధికారి అలీ పాల్గొన్నారు.



# ప్రతీ పాఠశాల సమగ్ర అభివృద్ధి ప్రణాళిక సిద్ధం చేయాలి.

## - ఆత్రేయపురం ఎంపీడీవో నాతి బుజ్జి.

**ఆత్రేయపురం, నవంబర్ 20( ప్రభాతవార్త )**

రాబోయే విద్యా సంవత్సరం 2024-2025 కు సంబంధించి ప్రతి పాఠశాల సమగ్ర అభివృద్ధి ప్రణాళిక, బడ్జెట్ సిద్ధం చేయాల్సిందిగా ఆత్రేయపురం ఎంపీడీవో నాతి బుజ్జి ఆదేశించారు. ఆమెఆత్రేయపురం మండల పరిషత్ కార్యాలయం లో సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులతో జరిగిన సమావేశంలో ప్రసంగించారు. అవసరమైన మౌలిక సదుపాయాలు గుర్తించి, బడ్జెట్ తయారు చేయాలన్నారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు పి. వరప్రసాదరావు, పి సాహెబ్, ప్రధానోపాధ్యాయులు రవికుమార్, జ్ఞానేశ్వరి, ఎస్ వి ఎస్ ప్రసాద్, ఏం రాంబాబుతదితరులు పాల్గొన్నారు. -ఆడుదాం ఆంధ్రా టోర్నమెంట్ 2023. ఆత్రేయపురం మండల పరిషత్ కార్యాలయంలో ఆడదాం ఆంధ్ర టోర్నమెంట్ పై సోమవారం జరిగిన సమీక్ష సమావేశంలో ఎంపీడీవో నాతి బుజ్జి మాట్లాడుతూ ఈ టోర్నమెంటు డిసెంబర్ 15 నుంచి ప్రారంభమవుతుందని, 15 సంవత్సరాల నిండిన ఎవరైనా ఆటలలో పాల్గొనవచ్చని అన్నారు. సచివాలయ సిబ్బంది, స్పోర్ట్స్ వాలంటీర్లుకు పోటీలు నిర్వహణకు కబడ్డీ, కోకో, క్రికెట్, వాలీబాల్, బ్యాట్మెంటన్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఈవో పి ఆర్ ఎన్ ఆర్ డి శ్రీనివాసరావు, మండల విద్యాశాఖఅధికారి పి. వర ప్రసాదరావు, మండల పరిషత్ ఏవో టీవీ సురేంద్ర రెడ్డి, పీఈటీలు రవిరాజు, సుబ్బారావు, సల్మాన్, శోభారాణి, మంగా లక్ష్మి, శ్రీనివాసులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు,సచివాలయ సిబ్బంది , స్పోర్ట్స్ వాలంటీర్లు పాల్గొన్నారు.



# జగనన్న కాలనీకి రోడ్లు కరెంటు వేయించండి. జనసేన టిడిపి

**గోకవరం నవంబర్ 21 ప్రభాత వార్త**

గోకవరం మండలం గుమ్మళ్ళదొడ్డి గ్రామపంచాయితీ కి సంబంధించి బావజీపేట వేదురుపాక, గుమ్మళ్ళ దొడ్డి గ్రామాలకు సంబంధించి దాదాపుగా 500 లేఅవుట్ లతో స్థలాలు ఇవ్వడం జరిగింది. కానీ ఇక్కడ వచ్చిన సమస్య ఏంటంటే స్థలాలు అయితే ఇచ్చారు కాని లేఅవుట్ నుంచి బయటికి మెయిన్ రోడ్డు వెళ్ళడానికి రోడ్ మార్గం చూపించలేదు అధికారులు.. మరీ మేము ఎవరైతే కాలనీ వాసులం గత 4 సంవత్సరాలుగ అధికారులు చుట్టూ తిరుగుతూ సమస్య పరిష్కారం కాకపోవడంతో మన జగ్గంపేట జనసెన పార్టీ ఇంఛార్జి గ ఉన్నటువంటి మా అన్నయ్య శ్రీ పాఠంశెట్టి సూర్యచంద్ర ని మాకు అండగా నిలబడమని అడగడంతో వెంటనే అన్నయ్య ఎక్కడో కాత్రవులపల్లి లో డోర్ టు డోర్ తిరగడం ఆపేసి మరి మా కాలనీ వచ్చి మాకు అండగా నిలబడ్డారు. రోడ్ సమస్యపై ఎమ్మార్వో తో మాట్లాడడం జరిగింది. రోడ్ సమస్య పరిష్కారం అయ్యేవరకు మాకు అండగా ఉంటానని మాకు మాట ఇచ్చారు. జై పాఠంశెట్టి శ్రీ దేవి సూర్య చంద్ర జై జనసేన. జై హింద్



# రెక్కల పురుగు నివారణ చర్యలు చేపట్టాలి..

## కొబ్బరి రైతులకు అవగాహన కల్పించిన రావేప్ విద్యార్థులు..

**అంబాజీపేట, నవంబర్ 21, ప్రభాతవార్త..**

కొబ్బరి చెట్లను పట్టిపీడిస్తున్న కొమ్ము పురుగును అరికట్టేందుకు నివారణ చర్యలుచేపట్టాలని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన యూనివర్సిటీ (రావేప్) విద్యార్థులు వి.కె.శిరీష, డి.శ్రీలక్ష్మి, కె.శృతి, కె.శ్వేత.కె.భావనలు రైతులకు వివరించారు. మండలంలోని గంగలకుర్రు అగ్రహారంలో సర్పంచ్ దొంగ నాగేశ్వరరావుఅధ్యక్షతన గ్రామీణ ఉద్యాన కృషి అనుభవ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రావేప్ విద్యార్థులు మాట్లాడుతూకొమ్ము పురుగు ఆశించిన కొబ్బరి తోటల్లో రెక్కల పురుగుల వలన జరిగే పంట నష్టం,లక్షణాలనివారణలను రైతులకు వివరించారు. క్షేత్రస్థాయిలో లింగాకర్షిత ఎరలను అమర్చిప్రదర్శన ద్వారా వ్యవసాయ క్షేత్రంలో రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు మట్టపర్తి బాలాజీ,ఉప్పుగంటి భాస్కరరావు, కొండ సత్యనారాయణ, సమయమంతుల వి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# మత్స్య కారుల సంక్షేమానికి పెద్దపీట



**కాకినాడ కలెక్టరేట్ నవంబర్ 21 (ప్రభాతవార్త):**

మత్స్యకారుల సంక్షేమానికి గతంలో కనీవినీ ఎరుగని రీతిలో రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తెలిపారు. మంగళవారం ప్రపంచ మత్స్య దినోత్సవం పురస్కరించి తాళ్లరేవు మండలం పటవల గ్రామంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అధ్యక్షత వహించగా, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణ, కాకినాడ ఎంపి వంగా గీత ముఖ్య అతిధులుగాను, పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టబ్బాయి, కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్ర శేఖరరెడ్డి విశిష్ట అతిధులుగా హాజరైయ్యారు. కార్యక్రమంలో ప్రపంచ మత్స్య దినోత్సవం పురస్కరించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తమ తాడేపల్లి కాంపు కార్యాలయం నుండి వర్చువల్ విధానంలో రాష్ట్ర మత్స్యకారులకు శుభాకాంక్షలు తెలిపి, అందించిన సందేశాన్ని అతిధులు, సభికులతో కలిసి బిగ్ స్క్రీన్ పై తిలకించారు. అలాగే ఓఎన్జీసీ సంస్థ పైపులైన్ ఏర్పాటు పనుల కారణంగా కాకినాడ, డా.బిఆర్ అంబేత్కర్-కోనసీమ జిల్లాల్లో జీవనోపాది కోల్పోయిన 23,458 మంది మత్స్యకార కుటుంబాలకు నాల్గవ విడత పరిహారంగా 161 కోట్ల 86 లక్షల మొత్తాన్ని లబ్దిదారుల ఖాతాలకు జమ చేసే ప్రక్రియను ముఖ్యమంత్రి బటన్ నొక్కి ప్రారంభించిన అనంతరం సంబంధిత మొత్తం మెగా చెక్ ను అతిధులు ఇరు జిల్లాల లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పినిపే విశ్వరూప్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు మత్స్యకారుల జీవితాల్లో వెలుగు నింపుతున్నాయన్నారు. ఇచ్చిన ప్రతి హామీనీ తమ ప్రభుత్వం నెరవేర్చిందని, గత ప్రభుత్వాలకు తమ ప్రభుత్వానికి మధ్య తేడాను మత్స్యకారులు గమనించి, అండగా నిలిచి ఆదుకుంటున్న వారిని ఆదరించాలని కోరారు. మత్స్యకారుల పట్ల అభిమానం, గౌరవంతో ముఖ్యమంత్రి ఆ వర్గానికి చెందిన మోపిదేవి వెంకట రమణకు రాజ్యసభ సభ్యుని గాను, పొన్నాడ సతీష్ కుమార్ కు టిటిడి పాలక మండలి సభ్యునిగాను ఉన్నత అవకాశాలను కల్పించారన్నారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యరంగ అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమానికి చేపట్టిన కార్యక్రమాల ద్వారా మన రాష్ట్రం జాతీయ స్థాయిలో బెస్ట్ ఫిషరీస్ రాష్ట్రంగా అవార్డు అందుకుందన్నారు. నిర్ల్యక్షానికి గురైన మత్స్యకార సామాజిక వర్గానికి సముచిత స్థానం, సాధికారత కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిదే నన్నారు. దేశంలో గుజరాత్ తరువాత అత్యధిక సముద్ర తీర రేఖ అంధ్రప్రదేశ్ కే ఉందని, మత్స్యకారుల ఆర్ధిక ప్రగతి కోసం రాష్ట్ర తీరం వెంబడి ఎన్నో పిష్షింగ్ హార్బర్లు, జెట్టీలను ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందన్నారు. మత్స్యకారులకు ఏ ఆపద ఎదురైనా జగన్ మోహన్ రెడ్డి అండగా నిలబడి ఆదుకుంటున్నారని, సోమవారం వైజాగ్ పిష్షింగ్ హార్బర్ దుర్ఘటనలో దగ్ధమైన బోట్ల మత్స్యకారులు అందరికీ బోటు విలువలో 80 శాతం మొత్తాన్ని ఆర్ధిక సహాయంగా అందించడం ఇందుకు నిదర్శన మన్నారు. కాకినాడ ఎంపి వంగా గీత మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రతీ పేదవాడిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటోందన్నారు. పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందుబాటులోకి తెచ్చిన ముఖ్యమంత్రులు డా.వైఎస్ రాజశేఖరరెడ్డి, వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి లేనన్నారు. అలాగే ఎంఎల్సీ డా.పండుల రవీంద్రబాబు, ఎమ్మెల్యేలు కొండేటి చిట్టబ్బాయి, ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మత్స్యకారులకు శుభాకాంక్షలు తెలియజేసి, ప్రభుత్వ పధకాలను సద్వినియోగం చేసుకోవాలని, తమ కోసం తపించే ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. ముమ్మిడివరం శాసన సభ్యులు పొన్నాడ వెంకట సతీష్ కుమార్ మాట్లాడుతూ మత్స్యకారుల పట్ల ముఖ్యమంత్రి చూపుతున్న ఆదరణకు, ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు తెలియజేశారు. తీరంలో ఆయిల్ కంపెనీల కార్యకలాపాల వల్ల జరుగుతున్న మత్స్యసంపదకు వాటిల్లుతున్న ముప్పు వల్ల మత్స్యకారుల జీవనోపాదికి అపార నష్టం కలుగుతోందని, ఇకపై ఆయిల్ కంపెనీలు ఏ అనుమతులు అడిగినా, మత్స్యకారుల ప్రయోజనాలకు భగం లేకుంటేనే జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. డీజిల్ ఆయిల్ ధర పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని, సబ్సిడీకి బదులు సేల్ టాక్స్ రాయితీ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, బిఆర్ అంబేత్కర్-కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్, మత్స్యశాఖ జేడి షేక్ లాల్ మహ్మద్, కాకినాడ ఆర్డిఓ ఇట్ల కిషోర్, జడ్పి వైస్ చైర్ పర్సన్లు బొర్రా అనుబాబు, మేరుగు పద్మలత, జడ్పిటిసిలు, యంపిపిలు, యంపిటిసిలు, సర్పంచ్ లు, పలువురు రాజకీయ, మత్స్యకార ప్రముఖులు పాల్గొన్నారు.



## ఆంధ్రప్రదేశ్ చేపలు రొయ్యలు ఉత్పత్తి లో దేశంలోనే అగ్రగామి

### -జిల్లా కలెక్టర్ డాక్టర్ మాధవీలత

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో నవంబర్ 21 (ప్రభాతవార్త):**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో చేపలు, రొయ్యల ఉత్పత్తి లో దేశం లోనే అగ్రగ్రామి గా వున్నదని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత, ఎంపి మార్గాని భరత్ రామ్ లు అన్నారు..మంగళవారం ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా ఈరోజు తూర్పు గోదావరి జిల్లా , రాజమహేంద్రవరం రూరల్ మండలం, ధవళేశ్వరం గ్రామం, కంచర్ల లైన్ రేవు లో కడియం మత్స్య విత్తన క్షేత్రం లో ఉత్పత్తి చేసిన 29.83 లక్షల చేప పిల్లలు విడుదల చెయ్యడమైనది. అలాగే బోట్స్ మెన్ అండ్ ఫిషెర్మెన్ మత్స్య సహకార సంఘం లిమిటెడ్ నెం.బి.1105, ధవళేశ్వరం, రాజమహేంద్రవరం రూరల్ సంఘం వారు 5 లక్షల స్కాంపి రొయ్య పిల్లలను వారి సొసైటీ తరపున కలెక్టర్, ఎంపి వారి చేతుల మీదుగా గోదావరి నదిలో విడుదల చేయడం జరిగినది. ఈ సందర్భంగా కలెక్టర్ డా కె. మాధవీలత మాట్లాడుతూ, ఈ చేప, రొయ్య పిల్లల విడుదల వలన గోదావరి లో మత్స్య సంపద పెంపొందింపబడి గోదావరి పరివాహక ప్రజలు మంచి ప్రోటీన్ గల చేపలు, రొయ్యలు ఆహారం విరివిగా లభించుటకు అవకాశం కలదన్నారు. అలాగే గోదావరి నది పై చేపల వేట సాగిస్తునటువంటి 5000 కుటుంబాలు ప్రత్యక్షంగా ఉపాధి పొందుచున్నట్లు తెలిపారు. చేపల మార్కెటింగ్ ద్వారా 3500 కుటుంబాలు పరోక్షంగా ఉపాధి పొందుచున్నారన్నారు. ఆక్వా రైతు లకు ఒక యూనిట్ విద్యుత్తును రూ.1.50 పైసలకు ప్రభుత్వం ఇవ్వడం జరుగు తుందని దీనివలన ఆక్వా రంగం సుస్థిరత సాధిస్తుందని తెలిపారు. జిల్లాలో4,500 ఎకరాల విస్తీర్ణం గల 67 మైనర్ ఇరిగేషన్ చెరువులు మత్స్య సహకార సంఘాలకు నామమాత్రం లీజుకు ఇచ్చుట ద్వారా వారి జీవన ప్రమాణాలు పెంపొందించడం జరుగుతుందని తెలిపి యున్నారు. చేప పిల్లలు మరియు రొయ్య పిల్లల విడుదల వలన మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు బాగుంటాయని, పి.జి.యు.జి స్టూడెంట్స్ ఇంటర్న్ షిప్ లో కడియం మత్స్య విత్తన క్షేత్రం లో తయారుచేసిన నాణ్యమైన చేప పిల్లలను వారే గోదావరిలో విడుదల కార్యక్రమం పాల్గొనుట చాలా మంచి పరిణామమని అన్నారు. ఈ సందర్భంగా 29.83 లక్షల చేప పిల్లలు గోదావరిలో విడుదల చేయడమైనది. అలాగే ధవళేశ్వర%శీ% మత్స్య సహకార సంఘం సభ్యులు 5 లక్షల స్కాంపి రొయ్య పిల్లలు గోదావరిలో విడుదలకు ఏర్పాటు చేయుట ద్వారా మత్స్య సంపద సుస్థిరతకు వారి యొక్క అంకితభావం ఆదర్శమని పేర్కొన్నారు. కొత్త రకాలు ఏమైనా గోదావరి జలా లలో పెరుగుటకు అవకాశం గల వాటిని కూడా భవిష్యత్తులో కడియం విత్తన క్షేత్రంలో తయారుచేసి విడుదల చేయుట జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ మత్స్య పరిశ్రమ దినదినాభివృద్ధి చెందే ముఖ్యమైన పరిశ్రమని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని వేల కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పి%శీ%చబడుచున్నది. ఈ మత్స్య పరిశ్రమ పై రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వాలు నూతన సాంకేతిక పరిజ్ఞానం ప్రజలకు అందుబాటులో తీసుకుని రావడం జరుగుతుందని ఇందులో భాగంగా "సీ కేజ్ కల్చర్" ముఖ్యమైనవి అని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా భూమి మీద గల 75 శాతం నీటి వనరులను సమర్ధవంతంగా వినియోగించు కొనుట ద్వారా ప్రజలందరికీ మత్స్య అనుబంధ ఆహార పదార్థాలను వలన ప్రోటీన్ భద్రత చేకూరుతుందని తెలిపారు. వాటి వినియోగం పెరగడం పై మరింత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాగా పనిచేసిన మత్స్య సహకార సంఘం ప్రెసిడెంట్ లను, ఫీల్డ్ స్టాఫ్ ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి వి. కృష్ణారావు , అసిస్టెంట్ డైరెక్టర్ అఫ్ ఫిషరీస్ దిల్షాద్ , మాజీ రూడా చైర్ పర్సన్ ఎమ్. షర్మిలా రెడ్డి, ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్ లు యస్.బి. గణేశ్వర రావు, డి.గోపాలరావు మత్స్య శాఖ సహాయ తనిఖీ అధికారులు వి.దేవానందం, కే.హరీష్ , పి. కృష్ణవేణి , గ్రామ మత్స్య సహాయకులు, రైతులు , విద్యార్థులు పాల్గొన్నారు.



## గాదరాడలో మహాచండి సహిత రాజశ్యామల మహాయాగం

- రాష్ట్రం నలుమూలల నుండి తరలిరానున్న అతిరథ మహారధులు
- అశేష భక్త జనవాహినితో పులకరించనున్న "గాదరాడ"
- "బ్రహ్మోత్సవం" మాదిరి కనుల పండుగ లా అబ్బుర పరుస్తున్న అద్భుతమైన ఏర్పాట్లు...
- భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక విభాగాలు, ప్రత్యేక కౌంటర్లు, వసతులు భారీగా ఏర్పాటు
- వందలాదిమంది శ్రమతో అత్యంత వేగంగా నిర్మాణం అవుతున్న "యాగశాల"
- రాజానగరం జనసేనపార్టీ ఇన్చార్జి
- బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో సన్నాహాలు



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో నవంబర్ 21 (ప్రభాతవార్త):**

దేశం, రాష్ట్రం, మన ప్రాంతం సుభిక్షంగా ఉండాలని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కి రాజకీయంగా సకల యోగాలు సిద్ధించాలని దేశ చరిత్రలోనే అతికొద్ది ప్రముఖ నేతలు మాత్రమే చేసిన, తలపెట్టిన "మహా చండి సహిత రాజశ్యామల" యాగం ఈనెల 22 నుండి 27 వరకు తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం గాదరాడ లో "ఓం శివశక్తి పీఠం" నందు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు శివశక్తి పీఠం వ్యవస్థాపక ధర్మకర్త, రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ బత్తుల బలరామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భూలోకంలో కైలాస వైకుంఠ మహాశక్తి విశిష్ట పుణ్యక్షేత్రం ఓం శివశక్తి పీఠం వద్ద 9 ఎకరాల విస్తీర్ణంలో తమిళనాడు, కేరళ, కర్ణాటక కు చెందిన 300 మంది శైవాగమ, వైష్ణవగమ శాస్త్ర పండితులచే లోక కళ్యాణార్థం ఈ మహా యాగాన్ని నిర్వహించ



తలపెట్టామన్నారు. శ్రీ శత కుండాత్మక, మహా రుద్ర, శత సహస్ర, మహా చండీ సహిత శ్రీ రాజశ్యామల మహాయాగము సహస్ర కన్యకా పూజ, సహస్ర సుమంగళీ పూజ, సహస్ర దీప పూజ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 22వ తేదీ బుధవారం శ్రీ షోడశ మహాగణపతి హోమం తో ప్రారంభ మవుతుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి హోమాలు ప్రారంభమై రాత్రి 10 గంటలకు వరకు నిర్వహించడం జరుగు తుందన్నారు. 27వ తేదీ సోమవారంతో ఈ హోమాలు ముగుస్తాయని ప్రతీ రోజు ఈ హోమాలను వీక్షించేందుకు వచ్చే వేలాది మంది భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలుగు రాష్ట్రాలలోని నలు మూలల నుండి పలువురు ప్రజా ప్రతినిధులు ప్రముఖులు స్వామీజీలు హాజరవుతారని అదేవిధంగా జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్, చిరంజీవి, నాదెండ్ల మనోహర్, కొణిదెల నాగబాబు కందుల దుర్గేష్,తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ లతో పాటు తెలుగు రాష్ట్రాలలోని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిలు ప్రముఖులు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించి బలరామకృష్ణ దంపతులకు కోరారు.

## రాష్ట్రంలో రోడ్లన్నీ గుంతల మయమే జ్యోతుల నెహ్రూ

**గోకవరం నవంబర్ 21 ప్రభాత వార్త**

తెలుగుదేశం జనసేన ఉమ్మడి కార్యాచరణలో భాగంగా గోకవరం మండలంలో గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది అనే కార్యక్రమం చేపట్టిన తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జగ్గంపేట మాజీ శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ, జనసేన నాయకులు... మండలంలో రంపయర్రంపాలెం, తంటికొండ గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారులలో నాలుగు కిలోమీటర్ల పాదయాత్ర చేసి నిరసన తెలియజేసిన జ్యోతుల నెహ్రు, జనసేన నాయకులు ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ... జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ గుంతలప్రదేశ్ గా మారిందని అన్నారు స్థానిక వైసీపీ శాసనసభ్యులకు రోడ్ల కోసం కనీసం అవగాహన కూడా లేదని నెహ్రూ అన్నారు. గోకవరం రోడ్డులు అద్వాన్న పరిస్థితిలో ఉన్నాయని వీటిని వెంటనే మరమ్మతులు చేసి ప్రజల ను ప్రమాదాల నుండి కాపాడాలని కోరుతూ ఈ కార్యక్రమం చేపట్టామని ఈ అసమర్థ ఎమ్మెల్యే వల్లే ఈరోజు నియోజకవర్గంలో రోడ్లన్నీ అధ్వానంగా ఉన్నాయని ఎన్నికల ముందు ఐదు కోట్ల రూపాయలు కేటాయించి నియోజకవర్గం లోని రోడ్లన్నీ గుంతలు ,గొయ్యలు పుట్చాలని కోరారు. అదే విధంగా ఈ రాష్ట్రంలో 1200 కోట్ల రూపాయలు ఈ ముఖ్యమంత్రి కేటాయిస్తే రాష్ట్రం రోడ్లన్నీ తాత్కాలిక మరమ్మతులు చేయవచ్చని అన్నారు. ప్రతి మంగళవారం నువ్వు తీసుకువచ్చే రిజర్వ్ బ్యాంక్ అప్పులో 1200 కోట్ల రూపాయల కేటాయిస్తే రాష్ట్రం రోడ్లన్నీ తాత్కాలిక రిపేర్లు పూర్తవుతాయని అన్నారు. ఎన్నికల ముందు ఈ కార్యక్రమం తీసుకుని మీరు ఓట్లు కోసం రావాలని, ఎన్నికల ప్రచారం రావాలని డిమాండ్ చేసిన జ్యోతుల నెహ్రూ లేదంటే రేపు రాబోయే జనసేన, టిడిపి సంకీర్ణ ప్రభుత్వంలో రోడ్లన్నీ పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, మంగరౌతు రామకృష్ణ, ఉంగరాల రాము, అడపా భరత్ కుమార్, పాలూరి బోసి బాబు టిడిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనగా.. జనసేన నుండి నాయకులు సూరంపాలెం బాలు, మిర్యాల గాంధీ, తోట వీరబాబు, అమర రాజా, చింతల సూర్య, మేడిపూడి అయ్యప్ప,కన్న, చల్లపల్లి ప్రసాద్,దొంతల శివ, గంటా తేజ,నవనాసి రాజా, గంట శ్రీను,పుల్లయ్య,కుంచె రామకృష్ణ,కోరుమిల్లి కాంతరాజు తదితరులు పాల్గొన్నారు



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# దుర్గమ్మను దర్శించుకున్న ఇంగ్లండ్ క్రికెట్ టీం



**ఇంద్రకీలాద్రి, నవంబర్ 21, ప్రభాతువార్త' :** అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ ను ఇంగ్లండ్ క్రికెట్ టీం మంగళవారం దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారికి వేదాశీర్వచనం పలికారు. తదుపరి శ్రీ అమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. శ్రీ మల్లేశ్వర స్వామివార్ల సన్నిధిలో అర్చకస్వాములు లోకసంక్షేమార్థం సహస్ర లింగార్జనను మంగళవారం నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో అర్చించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు. దుర్గమ్మకు భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను మంగళవారం లెక్కించగా రు.3,34,32,887ల నగదుతో పాటు 935 గ్రాముల బంగారం, 7కెజిల 328 గ్రాముల వెండి, ఈ హుండీ ద్వారా రు.89,817లు లభించినట్లు ఇఓ కెఎస్ రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. దుర్గమ్మ ఆలయంలో జరిగిన నృత్య నీరాజనం భక్తులను అలరించింది. ప్రణవం ఆర్ట్స్ అకాడమికి చెందిన సిహెచ్ టాన్య, టి వర్ణిక, జి ప్రాజ్ఞవి, హిరణ్య, మోనిక, భాన్వితలు ఎం ప్రశాంతి నేతృత్వంలో హృద్యంగా సాగిన కీర్తనలకు అనుగుణంగా నర్తించి తమ కౌశలాన్ని ప్రదర్శించారు.

# దళిత యువకుడి ఆత్మహత్యపై సిఎం జగన్ అసహనం

- దళితులపై అరాచకాలను, అన్యాయాలను సహించను
- మంత్రులు తానేటి వనిత, మెరుగు నాగార్జునలతో సిఎం



**విజయవాడ,నవంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** దళితలపై అరాచకాలకు ,దాడులకు పాల్పడే వారెవ్వరైనా సహించేది లేదని సీఎం జగన్ హెచ్చరించారు.దళితులపై దాడులకు బాధ్యులను వెంటనే అదుపులోకి తీసుకుని కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.దాడులకు ఫలానా వారు అభియోగాలు వస్తే ఆ దిశలో స్పందించాలన్నారు. కొవ్వూరు నియోజకవర్గంలో ఇటీవల పోలీసులు దాడిలో మహేంద్ర అనే యువకుడు చిత్రహింసలకు గురై,ఆ మనస్తాపంతో మరణించాడన్న అంశాన్ని సీఎం జగన్ చాలా సీరియస్‌గా తీసుకున్నారు.ఈ అంశంపై డీజీపీ రాజేంద్రనాథ్‌కు ఫోన్ చేసి తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం.ఈ ఘటనపై శాఖా పరమైన విచారణ జరపాలని ఆదేశించారు.ఇందుకు సంబంధించి కథనాలు నిజమైతే బాధ్యులెవ్వరిని వదిలిపెట్టవద్దని ఆదేశించినట్లు సమాచారం. ఈ క్రమంలో హోంమంత్రి తానేటి వనిత,సాంఘిక సంక్షేమశాఖా మంత్రి మెరుగ నాగార్జునలను ఇప్పటికే తన కార్యాలయానికి సీఎం జగన్ పిలిపించుకుని విచారించినట్లు సమాచారం.హోంమంత్రి తానేటి వనతి ప్రాతినిధ్యం వహిస్తున్న కొవ్వూరులో ఈ ఘటన జరగడం వెనుక కారణాలపై ఆయన ఆమెను ఆరా తీసారు.దళిత యువకుడు బొంతా మహేంద్ర ఆత్మహత్య చేసుకున్న ఘటన తరువాత మృతునికి గ్రామానికి వెళ్ళినప్పుడు ఎదురైన పరిస్థితుల గురించి ఆయన మంత్రి అసహనంతోనే ప్రశ్నించారంటున్నారు. మీరు అక్కడ ఎంఎల్ఏ ఎందుకు స్థానిక ఎస్సీలు రోడ్డున ఎందుకు నిలబెట్టారనే పరిస్థితి ఎందుకు వచ్చిందో సమీక్ష చేసుకోవాలన్నారు ,పార్టీలో వర్గపోరు మహేం ద్ర ఆత్మహత్యకు కారణమనే కథనాలు నిజమేనా అని ప్రశ్నించినట్లు సమాచారం.పార్టీలో వర్గపోరు ఈ స్థాయిలో ఉండా?,పద్ధతి మార్చుకోవాలని, సొంత పార్టీల్లో ముఠా రాజకీయాలుండ కూడదని సూచించినట్లు సమాచారం.మంత్రి మెరుగ నాగార్జునతో సీఎం జగన్ ఇదే విషయంపై మాట్లాడారంటున్నారు.మనం దళితుల పక్షాన నిలుస్తున్నాము,వారికి చిన్న అన్యాయం జరిగినా మనం అక్కడ ఉండాలని వ్యాఖ్యానించారు,మనం ఎస్సీ.ఎసీ ,బీసీ, మైనార్టీలకు నిరంతరం అండగా ఉండాలన్నారు.

# మారిటైమ్ బోర్డు మళ్లీ కాయల వెంకటరెడ్డికే

## - నిజాయితీ, విధేయత, సమర్ధతలకు మరోసారి పట్టం

**విశాఖపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త** నిజాయితీ, విధేయత సమర్ధతలకు మరోసారి పట్టం కడుతూ రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంటరెడ్డి రెండవసారి నియమితులయ్యారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలను అనుసరించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధారణ పరిపాలన విభాగం ఈమేరకు వారం ఉత్తర్వులను విడుదల చేసింది. ఈ ఉత్తర్వులను విడుదల చేసింది ఈ ఉత్తరువ్లఉ విడుదలైన నాటినుంచి ఏళ్లపాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు అంతకుముందు 2021 ఆగస్టు 11వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి మారిటైం బోర్డు చైర మ్‌న్ కాయల వెంకటరెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఉత్తరాంధ్ర రియల్ ఎస్టేట్ రంగంలో రారాజుగ ఆవెలుగొందుతున్న కె వి ఆర్ గ్రూప్ చైర్మన్ గా వ్యాపార రంగంలో ఊపిరి సలపనంత బిజీగా ఉన్నప్పటికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తనపై నమ్మకం తో అప్పగించిన బాధ్యతలను సమర్ధ వంతంగా నిర్వహిస్తూ చైర్మన్ గా మారిటైమ్ బోర్డు అభివృద్ధికి తద్వారా రారష్ట అభివృద్ధికి కాయల వెంకటరెడ్డి నిరంతరం శ్రమతో అతి తక్కువ కాలంలోనే ఆంధ్ర ప్రదేశ్ లో మారిటైమం రంగం గణనీయమైన పురోగతిని సాధించింది. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హయాంలో రాష్ట్రంలో పోర్టులు , ఫిషింగ్ హార్బర్‌లు నిర్మాణం శరవేగంగా సాగుతోంది స్వాతంత్రం సిద్ధించిన నాటి నుంచి నేటి వరకు మన రాష్ట్రంలో ఆరు పోర్టులు ఉండగా ఈయన హయాంలో మరో నాలుగు పోర్టుల నిర్మాణాలు మొదలయి వడివడిగా పనులు జరుగుతున్నాయి మచిలీ పట్నం రామాయపట్నం భావనపాడు మూలపేట లో సుమారు 20వేల కోట్ల రూపాయల వ్యయంతో నాలుగు పోర్టుల నిర్మాణాలను ప్రారంభించారు నిర్మాణం పూర్తయితే స్థానికంగా అనేక మందికి ఉపాధి అవకాశాలు మెరుగు పడడమే కాక ఎగుమతులు ద్వారా రాష్ట్రానికి ఇతోధికంగా విదేశీ మారకద్రవ్యం కూడా సమకూ రుతుంది పోర్టుల నిర్మాణంతోపాటు మత్స్య కారుల జీవితాలలో వెలుగులు నింపేందకు గుడ గట్టపాలెం పూడిమడక ఉప్పాడ, బియ్యపుతిప్ప, మచిలీపట్నం, నిజాం పట్నం, ఓడరేవు కొత్త పట్నం, జవ్వలదిన్నెలలో 9ఫిషింగ్ హార్బర్లు కూడా తయారువుతున్నాయి. ఇవి పూర్తయితే లక్ష లాదిగా ఉన్న మత్స్యకారులు చేపలు వేట నిమి త్తం గుజరాత్‌కు వలసలు పోకుండా స్థానికంగానే వారికి ఉపాధి దొరుకుతుంది.

# బిటెక్ రవిని హతమర్చాలనుకున్నారు: సిఎం రమేష్



**అమరావతి, నవంబర్ 21, ప్రభాతవార్త** ప్రతినిధి: పులివెందుల టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవిని మంగళారంభాజపా నేత సిఎం రమేష్ పరామర్శించారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. బిటెక్ రవిని ఈనెల 14న కిడ్నాప్‌చేసి హతమార్చాలనుకున్నారని వ్యాఖ్యానించారు. కడప శివారులో పోలీసుల వాహనంలో మూడు గంటలపాటు ఆయన్ని తిప్పిరన్నారు. ఆ తర్వాత ఒక పాడుబడిన భవనంలోకి తీసుకెళ్లారని పేర్కొన్నారు. నిజం చెప్పకుంటే రవిని చంపేస్తామని బెదిరించారని తెలిపారు. బతికి ఉంటే కదా నువ్వు నీ నియోజకవర్గంలో పోటీ చేసేది అని బెదిరించారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంమంతా మీడియాలో వస్తుందనే తెలియగానేన ఈ కేసు పెట్టారని రమేష్ తెలిపారు,. వైకాపాకు తొత్తుగా వ్యవహరిస్తున్న అశోక్‌రెడ్డికి కచ్చితంగా బుద్ధిచెబుతామన్నారు. ఈ ఘటనను సీరియస్‌గా పరిగణిస్తామని పేర్కొన్నారు. అశోక్‌రెడ్డి అండ్ టీం బిటెక్ రవిని కిడ్నాప్ చేసిందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన సాక్ష్యాధారాలు ఉన్నాయన్నారు. బిటెక్ రవిని అరెస్టు చేసిన తీరుపై కేంద్రహోం మంత్రికి తాము ఫిర్యాదుచేస్తామని సిఎం రమేష్ వెల్లడించారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ 23 నుంచి ప్రారంభం

- సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్ రెడ్డి

విజయవాడ,నవంబరు21,ప్రభాతవార్తప్రతినిధి: జర్నలిస్టు ఇళ్ళ స్థలాల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ నవంబర్ 23 నుండి ప్రారంభిస్తున్నారు.సమాచార పౌర సంబంధాల శాఖ కమీషనర్ తుమా ్మ విజయ్‌కుమార్ రెడ్డి మంగళవారం ఈ విషయాన్ని ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్రంలో వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తూ అక్రిడిటెషన్ కలిగిన అర్హులైన జర్నలిస్టులకు హౌసింగ్ స్కీమ్ కింద ఇంటి స్థలాలను అందించేందుకు ప్రభుత్వం జీవో నెంబరు 535 ద్వారా వీలు కల్పించిందన్నారు.అర్హులైప జర్నలిస్టులు ఇళ్ళ స్థలాలు మంజూరు కోసం తమ వివరాలను హెచ్‌టిటిపి//ఐపిఆర్.ఎపి.జీవోవి.ఐఎన్/ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు.నవంబర్23వ తేది నుంచి ఈ వెబ్‌సెట్ అందుబాటులో ఉంటుందని,45 రోజుల్లోగా అంటే 2024 జనవరి6వ తేదిపైన తెలియజేసిన వెబ్‌సైట్‌లో జర్నలిస్టులు సంబంధిత వివరాలతో ఆన్‌లైన్‌లో తమ దరఖాస్తును సమర్పించాలన్నారు.అక్రిడిటేటెడ్ జర్నలిస్టులకు కేటాయిస్తున్న ఇళ్ళస్థలం విలువలో 60శాతం ప్రభుత్వం,40శాతం జర్నలిస్టులు చెల్లించాలని ఆయన తెలిపారు.రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిన తరువాత జర్నలిస్ట్ అక్రిడిటేషన్ వివరాలను,జర్నలిస్ట్‌గా వారి వృత్తి అనుభవాన్ని ప్రాథమికంగా పరిశీలించి, అరు ్హలైన జర్నలిస్ ్టల జాబితాలను రాష్ట్ర సమాచార ,పౌర సంబంంధాల శాఖ కమీషనర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్లకు అందజేస్తామని ఆయన తెలిపారు.తదనంతరం జిల్లా కమిటీలు నిబంధనల మేరకు జర్నలిస్టుల అర్హతను పరిశీలించి ఇళ్ళ స్థలాలను కేటాయించడానికి సరైన స్థలాలను జిల్లా పరిధిలోనే గుర్తిస్తారని తెలిపారు.ఇప్పటికే తాము సరైన స్థలాలను గుర్తించే విధంగా జిల్లా స్థాయి కమిటీలను వారం రోజుల్లోగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు లేఖలు రాసామని ఆయన తెలిపారు.అర్హులైన అక్రిడిటేడ్ జర్నలిస్టులందరూ నిర్ణీత సమయంలో ఆన్‌లైన్‌లో తమ దరఖాస్తులను నమోదు చేసుకోవాలని ప్రభుత్వం జర్నలిస్టుల సేవలను గుర్తించి ఇస్తున్న ఈ సదవకాశాన్ని వినియోగించు కోవాలని తుమ్మా విజయకుమార్ రెడ్డి ప్రకటనలో వివరించారు.



# పోలీసు వ్యవస్థకే మచ్చతెస్తున్న కొందరు ఖాకీలు: లోకేష్

**అమరావతి, నవంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** అధికార పార్టీ నేతలకు తొత్తులుగా మారిన కొందరు ఖాకీలు పోలీసు వ్యవస్థకే మచ్చ తెస్తున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. మంత్రాలయం నియోజకవర్గం కోసిగి ఐటిడిపి అధ్యక్షుడు షేక్. హుస్సేన్‌సాబ్‌పై ఎస్ఐ విచక్షణా రహితంగా దాడిచేసి గాయపరిచారని పేర్కొన్నారు.. టిడిపి అంటే అంత ఇష్టమా అని ఎస్ఐ సతీష్‌కుమార్ దుర్భాషలాడటం, స్టేషన్‌కు పిలిచి కొట్టటం దారుణమని పేర్కొన్నారు.. అంబులెన్స్ డ్రైవర్‌గా పనిచేస్తున్న హుస్సేన్‌సాబ్‌ను రోగిని ఆసుపత్రికి తీసుకెళ్లాలని అబద్ధం చెప్పి పోలీసులు స్టేషన్‌కు తీసుకెళ్లారన్నారు.

# ఖో-ఖో క్రీడాకారులు రాష్ట్ర జట్లకు ఎంపిక



**బంగారుపాళ్యం, నవంబర్ 21 ప్రభాతవార్త:** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో రాష్ట్ర ఖో-ఖో జట్ల ఎంపిక జరిగింది. మంగళవారం జరిగిన 67వ స్కూల్ గేమ్స్ క్రీడా పోటీల అనంతరం ఈ జట్లను ఎంపిక చేశారు. బాలికల విభాగంలో దివ్య(చిత్తూరు), కీర్తన(చిత్తూరు), అమృత(చిత్తూరు), రెడ్డిసరస్వతి(శ్రీకాకుళం), భావన(శ్రీకాకుళం), గుర్రమ్మ(ప్రకాశం), తులసీ(విజయనగరం), లాస్య(విశాఖపట్నం), మహాలక్ష్మీ(గుంటూరు), సుప్రజ(కృష్ణా), కృష్ణవేణి(తూర్పుగోదావరి), వినూత్న(నెల్లూరు)లు ఎంపికైనట్లు రాష్ట్ర ఖో-ఖో పరిశీలకులు కెఎం నాయుడు ప్రకటించారు. అలాగే బాలుర విభాగంలో జశ్వంత్(చిత్తూరు), ప్రవీణ్‌కుమార్(చిత్తూరు), బద్రీనాధ్(చిత్తూరు), నవీన్(కర్నూలు), ఎల్లప్ప(కర్నూలు), వెంకటమనోజ్(ప్రకాశం), జానకీరామ్(విశాఖపట్నం), రైన్‌ఫోల్(గుంటూరు), భాస్కర్(కృష్ణా), యుగంధర్(విజయనగరం), ఉజ్వల్(నెల్లూరు), యోగేష్(చిత్తూరు)లు ఎంపికైనట్లు కెఎం నాయుడు తెలిపారు. రాష్ట్ర జట్లకు క్రీడాకారుల ఎంపిక పట్ల రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ ఛైర్మన్ ఎంబి కుమార్‌రాజా, డిఇఓ విజయేంద్రరావు, డిఎస్‌డిఓ బాలజీలు అభినందలు తెలిపారు.

# ఎపి విభజన చట్టంలోని అంశాల అమలుపై కేంద్రం సమీక్ష

## హాజరైన ఎపి అధికారులు, ఎన్నికల కారణంగా గైర్హాజరైన తెలంగాణ అధికారులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్21:** ఏపీ విభజన చట్టంలోని అంశాలు-అమలుపై కేంద్ర హోంశాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో మంగళవారంనాడు ఢిల్లీలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ప్రత్యేక హోదా, పోలవరం, విద్యా సంస్థల ఏర్పాటు,మౌలిక వసతుల కల్పన, 13వ షెడ్యూల్ అనుసరించి ఆస్తుల విభజన తదితర అంశాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. కేంద్ర హోం శాఖ కార్యదర్శి అజయ్ బల్లా నేతృత్వంలో ఏపీ ఉన్నతాధికారుల సమీక్ష సమావేశం చేశారు. విభజన చట్టం స్ఫూర్తిని పరిగణనలోకి తీసుకుని తోడ్పాటు అందివ్వాలని కేంద్రాన్ని ఏపీ ప్రభుత్వం తరఫున అధికారులు కోరారు. మొత్తం 11 విద్య సంస్థల్లో ఇప్పటి వరకు 'శాశ్వత క్యాంపస్'లు సమకూర్చుకుని ప్రారంభమైన 6 విద్యా సంస్థలు... మరో 4 విద్యాసంస్థలకు 'తాత్కాలిక క్యాంపస్'లు... ఇంత వరకు మంజూరు కాని వ్యవసాయ విశ్వవిద్యాలయం... కేంద్రం నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నామని ఏపీ ప్రభుత్వం తరఫున అధికారులు తెలిపారు. మౌలిక వసతుల కల్పనలో 8 అంశాలు పురోగతిపై కేంద్ర హోం శాఖ కార్యదర్శి సమీక్ష సమావేశం నిర్వహించింది. మౌలిక వసతుల కల్పనకు సంబంధించి పురోగతిలో ఉన్న రెండు అంశాలు... మౌలిక వసుతుల కల్పనలోని 8 అంశాల అమలుకు సంబంధించి,చట్టంలో పేర్కొన్న మేరకు 'పరిశీలించండి' అన్న పదాన్ని కాకుండా విభజన చట్టం స్ఫూర్తిని పరిగణలోకి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఏపీ ఉన్నతాధికారులు కోరారు. దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఈ సమావేశానికి ఏపీ తరఫున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, ఉన్నతాధికారులు శ్రీలక్ష్మి, ప్రేమచంద్రారెడ్డి, ఎస్ఎస్ రావత్ తదితరులు హాజరయ్యారు. ఎన్నికల కారణంగా తెలంగాణ అధికారులు ఈ సమావేశానికి హాజరు కాలేకపోయారు.

# మాజీ మంత్రి బండారుపై మంత్రి రోజా పరువు నష్టం కేసు

## గాలి భానుప్రకాశ్, ఒక ఛానల్ ఎడిటర్‌పై కూడా కేసు



**పుత్తూరు, నవంబరు 21 ప్రభాతవార్త :** తనను అసభ్య పదజాలంతో దూషించినందుకు గాను తెలుగుదశం పార్టీకి చెందిన మునిసిపల్ శాఖ మాజీ మంత్రి బండారు సత్యనారాయణపై రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా కోర్టులో పరువు నష్టం కేసు దాఖలు చేశారు. మంగళవారం నగరి జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో దావా వేశారు. అలాగే టిడిపి నగరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గాలి భానుప్రకాశ్, టివి5 అసోసియేట్ ఎడిటర్ రాజేంద్రప్రసాద్‌పై కూడా కేసు పెట్టారు. విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బండారు సత్యనారాయణమూర్తి మంత్రి రోజాపై బహిరంగంగా అసభ్యకర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ టివి ఛానల్‌లో ఎడిటర్ పదేపదే బండారు అన్న మాటలను ఉద్దేశ్యపూర్వకంగా వ్యాఖ్యానించారని దావాలో పేర్కొన్నారు. అదే విధంగా నగరిలో జరిగిన ఒక కార్యక్రమంలో విలేకరులతో మాట్లాడుతూ భానుప్రకాశ్ తనను దూషించారని న్యాయమూర్తికి మంత్రి రోజా తన స్టేట్‌మెంట్‌లో తెలిపారు.

మంత్రి తరపున ఈ కేసును వాదిస్తున్న ప్రభుత్వ మాజీ న్యాయవాది బి.రవీంద్ర మాట్లాడుతూ వచ్చే వారంలో కోర్టు ప్రతివాదులైన బండారు సత్యనారాయణమూర్తి, గాలి భానుప్రకాశ్, రాజేంద్రప్రసాద్‌లకు నోటీసులు జారీ చేస్తుందని తెలిపారు. ప్రస్తుతం వీరిపై క్రిమినల్ కేసు దాఖలు చేశామని, త్వరలోనే పరువునష్టంపై పరిహారం కోరుతూ సివిల్ కేసు కూడా దాఖలు చేస్తామని తెలిపారు.

# రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న సిఎం జగన్

- ఆంధ్రప్రదేశ్ అధికార భాష సంఘం, తెలుగుభాషాభివృద్ధి ప్రాధికార సంస్థ అధ్యక్షుడు పి.విజయబాబు



సాహితీవేత్తలను సన్మానం

**అనంతపురం, నవంబర్ 21 ప్రభాతవార్త బ్యూరో** రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అందించడం జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం, తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ అధ్యక్షులు పి.విజయబాబు పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం నగరంలోని ఆర్ అండ్‌బి అతిథి గృహంలో ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం, తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ అధ్యక్షులు పి.విజయబాబు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనా వ్యవహారాల్లో తెలుగుభాష అమలుకు కట్టుబడి ఉన్నారన్నారు. గత ప్రభుత్వంలో అధికార భాష సంఘం ఏర్పాటు చేయలేదని, సుప్తచేతనావస్థలో ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన అనంతరం ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం తెలుగుభాషాభివృద్ధి ప్రాధికార సంస్థని ఏర్పాటు చేశామన్నారు. ఆయా ప్రాంతాల్లో సాహితీ వేత్తలను గౌరవిస్తున్నామని, సాహితీ వేత్తలు, కళాకారులను సత్కరిస్తున్నామన్నారు. డిసెంబర్ తొలివారంలో జిల్లా సమగ్ర సాహితీ మూల్యాంకనం కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్న సాహితీ వేత్తలను ఒకే వేదికపై ఆహ్వానించి కవులు, రచయితలను సత్కరించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. డిసెంబర్ తొలి వారంలో జరగనున్న అనంత తెలుగు భాషా వికాస సదస్సు సన్నాహక సమావేశం నిర్వహించారు. జిల్లా సమగ్ర సాహిత్య మూల్యాంకనంపై ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం, తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ అధ్యక్షులు సాహితీ వేత్తలతో చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని సాహిత్య సంస్థలు, సాహితీ వేత్తలు సాగిస్తున్న కృషిని ప్రస్తావించారు. సాహిత్య భారతి నిరంతర సేవలను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం పలువురు సాహితీ వేత్తలను ఆయన శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి నాగేశ్వరరెడ్డి, జిల్లా సాహితీవేత్తలు, ప్రొ.రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి, డా. శాంతినారాయణ, తూమచెర్ల రాజారామ్, డా.పతికి రమేష్‌నారాయణ, గుత్తా హరి సర్వోత్తమనాయుడు, షేక్ రియాజుద్దీన్, జగర్లపూడి శ్యామసుందర శాస్త్రి, గిరిధర్ ప్రసాద్, గుంటి మురళీకృష్ణ, భరద్వాజ్, తదితరులకు ఆత్మీయ సత్కారం చేశారు. వీరి నుంచి డిసెంబర్ మాసంలో నిర్వహించబోయే సాహితీ సదస్సుకు సూచనలు సలహాలు తీసుకున్నారు.

# అవినీతి మీడియాలో న్యాయస్థానాలు, న్యాయమూర్తులపై విషప్రచారమా?

## - టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, మండలి మాజీ చైర్మన్ మొహమ్మద్ షరీఫ్



**అమరావతి, నవంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాబుకు హైకోర్టు రెగ్యులర్ బెయిన్ మంజూరుచేయటం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారితోపాటు చంద్రబాబు అభిమానుల్ని ఆనంద డోళికల్లో ఊగిసలాడించేలా చేసిందని, ఈ సంతోష సమయంలో అవినీతి పత్రిక న్యాయం స్థానం తీర్పుపూ న్యాయ వ్యావస్థపై బురదజల్లుతూ విషపూరితరాతలు రాసిందని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు, శాసన మండలి మాజీ చైర్మన్ మొహమ్మద్ షరీఫ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన టిడిపి జాతీయ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.. వైకాపా ప్రభుత్వ వికృత చేష్టలకు వంత పాడేలా జగన్ సొంత పత్రిక వివక్షతతో వ్యవహరిస్తోందని దుయ్యట్టారు.. తప్పుడు రాతలతో, దుష్ప్రచారంతో న్యాయస్థానాల్ని తప్పుపట్టటం క్షమించరాని తప్పిదమని పేర్కొనాననరు.. చేయని తప్పుకు చంద్రబాబు అన్యాయంగా 52 రోజులు జైల్లో ఉన్నారన్నారు. ఆ తప్పు చేసినందుకు జగన్‌రెడ్డి అతని జేబుసంస్థ సిఐడి భేషారుతుగా క్షమాపణ చెప్పాలన్నారు. చంద్ర బాబుపై సిఐడి, జగన్‌రెడ్డి ప్రభుత్వం చేసిన ఆరోపణల్లో ఒక్కదానికి కూడ న్యాయస్థానం ముందు సరైన ఆధారం చూపలేక పోయారన్నారు. సాక్ష్యాలు, ఆధారాలు చూపలేక కోర్టు ముందు పరువు పోగొట్టుకుని సిగ్గులేకుండా అవినీతి మీడియాల్లో విషప్రచారం చేస్తారా? అని ప్రశ్నించారు. చంద్రబాబు ప్రజల్లోకి వెళ్తే తనకు , తన ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవన్న భయంతోనే జగన్‌రెడ్డి తన అవినీతి మీడియాలో న్యాయస్థానాలపై విషపు రాతలు రాయిస్తున్నారని దుయ్యబట్టారు. జగన్‌రెడ్డి ఫ్యాక్షన్ పానలో తమ మాన ప్రాణాలు, ఆస్తులకు రక్షణలేదని మైనార్టీలు గ్రహించారన్నారు.

# అటవీ ప్రాంతంలో సారాబట్టీపై పోలీసులు దాడులు 1,000 లీటర్లు బెల్లం ఊట ధ్వంసం : 20 లీటర్ల సారాతో ఒకరు అరెస్టు : మరో ముగ్గురు పరార్



**రాజవొమ్మంగి, నవంబరు 21, ప్రభాతవార్త** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం బడదనాంపల్లి గ్రామపంచాయతీ లక్కవరప్పాడు గ్రామ సమీప అటవీ ప్రాంతంలో సారా బట్టీ నిర్వహిస్తున్నట్లు మంగళవారం సమాచారం వచ్చిందని రాజవొమ్మంగి సిఐ షేక్ బాజీలాల్ తెలిపారు. తమ ఎస్ఐ వెంకయ్య సిబ్బందితో కలిసి దాడులను నిర్వహించారని సిఐ అన్నారు. సి.ఐ. తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సారాబట్టీ దాడుల్లో 1,000 లీటర్లు బెల్లం ఊటను ధ్వంసం చేసి, 20 లీటర్లు సారాతో అదే పంచాయతీ రాజుపేటకు చెందిన వి.నాగేశ్వరరావును పట్టుకుని అరెస్టు చేయడం జరిగిందని అన్నారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నారన్నారు. 12 డ్రమ్ములు, పాత్రలను స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు. సారాతో పలుమార్లు పట్టుబడితే పిడి యాక్టు ప్రకారం కేసు నమోదు చేయడం జరుగుతుందని సి.ఐ.అన్నారు. ఈకార్యక్రమంలో సిఐ షేక్ బాజీలాల్, రాజవొమ్మంగి ఎస్ఐ వెంకయ్య, యస్‌బి హెడ్‌కానిస్టేబుల్, రమణలు ఉన్నారు.

# గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరిస్తాం

## రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల హామీ



**విజయవాడ,నవంబర్21,ప్రభాతవార్త** గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను పరిష్కరిస్తామని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం ఏపి రెవెన్యూ జెఏసి చైర్మన్ విఎస్ దివాకర్ ఆధ్వర్యంలో జరిగిన గ్రామరెవెన్యూ సహాయకుల సమస్యలపై సమావేశంలో పలు సమస్యల పరిష్కారానికి కార్యాచరణ చేసి తదుపరి విజ్ఞాపన పత్రాన్ని సజ్జల రామకృష్ణారెడ్డికి అందించారు. విఆర్ఎలకు కనీస వేతనం రు.18వేలు ఇవ్వాలని, అన్ని నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో కంప్యూటర్ ఆపరేటర్, వాచ్‌మెన్ అటెండర్, డ్రైవర్, రికార్డ్ అసిస్టెంట్ పోస్టులను విఆర్ఏలతో భర్తీ చేయాలని, వృద్ధాప్యంలో ఉన్న గ్రామరెవెన్యూ సహాయకుల స్థానంలో వారి వారసులను నామినీలుగా నియమించాలని ఆ విజ్ఞాపన పత్రంలో కోరారు. వారి సమస్యలను విన్న సజ్జల రామకృష్ణారెడ్డి పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. ఈ రాష్ట్ర కమిటీ సమావేశంలో ఎన్నుకున్న వారి పేర్లను ప్రకటించారు. రాష్ట్రకమిటీ ట్రెజరర్‌గా నారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కె లోవరాజు, ఉపాధ్యక్షులుగా అంకయ్య, సహాయ కార్యదర్శులుగా హాజరత్, నాగేశ్వంరావు, గంగరాజు ఎన్నికైనట్లు వెల్లడించారు.

# నికారాగువా సుందరికి విశ్వకిరీటం



జీవితంలో ఒడిదొడుకులు సహజం ఎదురొడ్డి పోరాలను అనుకూల దృక్పథంతో అడుగు ముందుకు వేయాలంటే మనసును అర్థం చేసుకోవడం ముఖ్యమంటోంది కొత్త విశ్వసుందరి షెనిస్ పలాసియోస్, ప్రపంచ వ్యాప్తంగా 90 దేశాలకు పైగా సుందరాంగిణుల్ని వెనక్కి నెట్టి తాజాగా ఈ ఏటి మిస్ యూనివర్స్‌గా అవతరించిందీ. నికరాగ్వా భామ. తద్వారా తన దేశానికి తొలి విశ్వ సుందరి కిరీటాన్ని అం. ఘనతనూ తన సొంతం చేసుకుంది. వృత్తిరీత్యా జర్నలిస్ట్ అయిన ఈ ముద్దుగుమ్మ అసలు అందాల పోటీలల వైపు ఎలా వచ్చిందో తెలుసుకుందాం రండి.

**మనసు సమస్య తెలుసుకొని...** షెన్నిస్ నికరాగ్వా రాజధాని మనగ్వాలో జన్మించింది. ఆమెకు చిన్న వయసు నుంచి అందాల పోటీల్లో పాల్గొనాలని కల కాలేజీలో ఉన్నప్పుడే క్యాంపస్‌లో నిర్వహించిన పలు అందాల పోటీల్లో పాల్గొని కిరీటాలు గెలుచుకుంది. 'సెంట్రల్ అమెరికన్ యూనివర్సిటీ'లో మాస్ కమ్యూనికేషన్స్‌లో డిగ్రీ పూర్తిచేసిన షెన్నిస్. ఈ యూనివర్సిటీలో చదువుకునే సమయంలోనే ఉన్నట్లుండి తీవ్రమైన ఒత్తిడిలోకి వెళ్లపోయేది. దీన్నుంచి బయటపడేందుకు జీవనశైలిలో పలు మార్పులు చేర్పులు చేసుకున్న ఆమె. ఇలాంటి మానసిక వ్యాధులున్న వారిలో అవగాహన కల్పించాలనుకుంది. ఈ ఆలోచనతోనే ఒక ప్రాజెక్ట్‌ని ప్రారంభించింది ఈ క్రమంలోనే మానసిక సమస్యలపై ఉన్న మూసధోరణుల్ని బద్దలుకొట్టి ప్రతి ఒక్కరినీ పాటిజిటివ్ దిశగా నడిపిస్తుంది షెన్నిస్.

**కిరీటాల వేట !** చదువు పూర్తయ్యాక జర్నలిస్ట్‌గా కెరీర్ ప్రారంభించింది షెన్నిస్. అక్కడి ఓ స్థానిక మీడియా సంస్థలో ప్రొడ్యూసర్‌గా, ఎడిటర్‌గా పనిచేసింది. మోడలింగ్‌ను తన ప్రవృత్తిగా మార్చుకుంది. ఈ క్రమంలోనే పలు ఫ్యాషన్, లైఫ్‌స్టైల్ బ్రాండ్లకు మోడలింగ్ చేసిన ఈ బ్యూటీ.. 2016లో మిస్ 'టీన్ నికరాగ్వా టైటిల్ గెలిచి.. అందాల కిరీటాల వేల ప్రారంభించింది. ఆ మరుసటి ఏడాది టీన్‌మిస్ యూనివర్స్ పోటీల్లో టాప్-10లో నిలిచిన షెన్నిస్. ఆపై మిస్ వరల్డ్ నికరాగ్వా-2020గా అవతరించింది. ఇక ఇదే పోటీల్లో ప్రపంచవేదికపై తన దేశం తరపున పాల్గొన్న ఆమె.. టాప్-40లో చోటుదరిక్కించుకుంది. ఈ ఏడాది జరిగిని ఇస్ నికరాగ్వా. 2023 పోటీల్లో కిరీటం నెగ్గిన ఈ ముద్దుగుమ్మ ఈ అందాల పోటీ వేదికపైన మానసిక ఆరోగ్యంపై అందరిలో అవగాహన పెంచే ప్రయత్నం చేసింది. సమాజ శ్రేయస్సు కోసం ఆమె చూపిన ఈ చొరవే విశ్వవేదికపై పోటీ పడేందుకు మార్గం సుగమనం చేసిదని చెప్పచ్చు.

**ఆ జవాబుకు ఫిదా !** ఇక తాజాగా సెంట్రల్ అమెరికాలో జరిగిన 'విశ్వ సుందరి' పోటీల్లో తన దేశం తరపున పాల్గొని ఈ ఏడాది కిరీటాన్ని ఎగరేసుకు పోయింది షెన్నిస్. తద్వారా తన దేశానికి తొలి విశ్వసుందరి కిరీటం అందించిన అరుదైన ఘనతను సొంతం చేసుకుందామె. ప్రపంచ వ్యాప్తంగా 90కి పైగా అందాల రాణులు ఈపోటీ నిలవగా.. వారందరినీ వెనక్కి నెట్టి కిరీటం తలపై అలకరించుకుంది నికర్వా బ్యూటీ. అయితే ఈ విజయంతో తన అందం సౌందర్యమే కాదు ఫైనల్ రౌండ్‌లో తాను చెప్పిన సమాధానం కూడా కీలకంగా మారిందని చెప్పచ్చు. తుది రౌండ్లో న్యాయనిర్ణేతలు అడిగిన 'అవకాశమొస్తే ఏడాది పాటు ఎవరిలా ఉండడానికి ఇష్టపడతారు?' అన్న ప్రశ్నకు తనదైన రీతిలో సమాధానమిచ్చిందీ అందాల భామ. ఏడాది పాటు మరొకరిలా ఉండే అవకాశమొస్తే.. 18వ శతాబ్దానికి చెందిన బ్రిటిష్ తత్త్వవేత్త మేరీ వోల్‌స్టోన్‌క్రాఫ్ట్‌లా ఉండానలుకుంటా. తను మహిళల హక్కులు, వారి అభ్యున్నతి కోసం పోరాడిన స్త్రీవాది. మూసధోరణులు బద్దలుకొట్టి వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో రాణించేలా ఎంతోమంది మహిళలకు అవకాశాలు కల్పించారామె. స్త్రీలు తలచుకుంటే ఎక్కడైనా విధులు నిర్వర్తించగల సమర్థులు అని ఆమె నిరూపించారు. ఈ రోజుల్లో మహిళలు అన్ని రంగాల్లో తమదైన ముద్ర వేయగలుగుతున్నారంటే ఆమె చూపిన మార్గం కూడా ఓ కారణమే! అందుకే నేనూ ఆమె బాటలో నడవాలనుకుంటున్నా. మహిళలకు అనుకూలమైన పరిస్థితులు కల్పించేలా నా వంతుగా కృషి చేయాలనుకున్నా.. అంటూ తన సమాధానంతో న్యాయనిర్ణేతల్నే కాదు.. అక్కడున్న వారందరినీ మెప్పించింది షెన్నిస్. తనను తాను బలమైన మహిళగా చెప్పుకునే ఈ ముద్దుగుమ్మకు సూర్యాస్తమయిమన్నా, తన కుటుంబం పెంపుడు జంతులన్నా ప్రాణమట! ఇక చదువుకునే రోజుల్లో వాలీబాల్ బాగా ఆడేదాన్నంటోన్న ఈ చక్కనమ్మ.. ఈ క్రీడలో పలుమార్లు తన జట్టునూ గెలిపించానంటోంది. ❑

# అరటికాయ మంచూరియా



కావలిసినవి :
అరటికాయలు-2 (మెత్తగా ఉడికించి, చల్లారాక తొక్క తీసి, గుజ్జులా చేసుకోవాలి)
మైదాపిండి - 4 టేబుల్ స్పూన్లు ,
కార్న్ పౌడర్-1 టేబుల్ స్పూన్,
గోధుమపిండి- 3 టేబుల్ స్పూన్
గోధుమపిండి- 3 టేబుల్ స్పూన్లు, అల్లం - వెల్లుల్లి పేస్ట్-అర టీ స్పూన్ కారం - 1 టి స్పూన్, జీలకర్ర- అర టీస్పూన్, ఉల్లిపాయ ముక్కలు-టేబుల్ స్పూన్
పచ్చిమర్చి -1, కొత్తిమీర తురుము, కరివేపాకు-కొద్ది కొద్దిగా, ఉల్లికాడ ముక్కలు- కొద్దిగా,
టొమాటో సాస్- 3 లేదా 4 టేబుల్ స్పూన్లు,
చిల్లీసాస్- 2 టీ స్పూన్లు,
సోయా సాస్- 1 టీ స్పూన్,
నూనె - సరిపడా, ఉప్పు-తగినంత

**తయారీ విధానం :** ముందుగా ఒక బౌల్ తీసుకుని.. అందులో అరటికాయ గుజ్జు, మైదాపిండి, కార్న్‌పౌడర్, గోధుమపిండి, అల్లం-వెల్లుల్లి పేస్ట్, జీకర్రం, కారం వేసి బాగా కలపాలి. మరీ పొడిగా ఉంటే కాస్త నీళ్ల కలపొచ్చు. ఆ మిశ్రమాన్ని చిన్నిచిన్న ఉండలుగా చేసుకుని నూనెలో దోరగా వేయించుకోవాలి. తర్వాత మరో కళాయి తీసుకుని అందులో 1 టేబుల్ స్పూన్ నూనె వేసుకుని.. ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి ముక్కలు వేసి వేయించుకోవాలి. అందులో చిల్లీసాస్, టొమాటోసాస్, సోయాసాస్, కొత్తిమీర తురుము, కరివేపాకు వేసి కలపాలి. ముందుగా వేయించుకున్న మంచూరియాలను అందులో వేసి నిమిషం పాటు ఉంచాలి. తర్వాత ఒక బౌల్‌లోకి తీసుకుని ఉల్లికాడ ముక్కలతో గార్నిష్ చేసుకుని, సర్వ్ చేసుకోవాలి. ❑

# నొప్పులు తగ్గించే చుక్కకూర !



పప్పులో వేసినా, పచ్చడి చేసినా చుక్కకూర రుచి పుల్లపుల్లగా భలే నోరూరిస్తుంది. పోషకలు పుష్కలంగా దొరికే ఆకుకూర ఇది. మరి దీన్ని తింటే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలున్నాయో తెలుసుకుందాం...

నెలసరి సమయంలో జీర్ణక్రియ మందకొడిగా ఉంటుంది. ఇలాంటప్పుడు చుక్కకూర తినడం మంచిది. ఇందులో ఉండే పీచు అరుగుదల బాగుండేలా చేస్తుంది. దీంతో మలబద్ధకం, గ్యాస్ సంబంధిత సమస్యలు తగ్గుతాయి. నెలసరి నొప్పుల నుంచీ ఉపశమనం లభిస్తుంది.

◗. చుక్కకూరలో ఉండే విటమిన్ సి వ్యాధినిరోధక వ్యవస్థను బలంగా మారుస్తుంది. తెల్ల రక్తకణాలు వృద్ధి చెందుతాయి. అలానే ఇందులోని విటమిన్ ఏ దృష్టి లోపాలు రాకుండా చూస్తుంది. పునరుత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతుంది. ◗. ఈ ఆకుకూరలో ఉండే ఫెవనాయిడ్లు కొన్ని రకాల క్యాన్సర్ కారకాలను నిరోధిస్తాయి. యాంటీ కాన్సిడెంట్లు శరీరంలోని కణాలు దెబ్బతినకుండా కాపాడతాయి. అంతేకాదు. కలెస్ట్రాల్‌ని తగ్గించి, గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. రక్తపోటుని తగ్గిస్తాయి. ❑

# తగ్గాలంటే నిలబడాలి



గంటల తరబడి కూర్చో వడం వల్ల శరీరంలో కెలోరీలు పొగవుతాయి. కేవలం నిల్చవడం ద్వారానే వాటిని కరిగించేయొచ్చు. ఎక్కువసేపు నిల బడితే ఇన్సులిన్ రెసిస్టెన్స్ పెరుగుతుంది. దీంతో గ్లూకోజ్ రక్తంలోనే ఉండి, కణాల ను చేరదు. తద్వారా చెడుకొలె స్టరాల్ తగ్గడంతో పాటు బరువుఅదుపులో ఉంటుందట. ఇంకా.. ఎక్కువ సేపు నిలబడటం దీర్ఘకాలిక వ్యాధులను దరిచేరనీయదు. ఇన్సులిన్ ఉత్పత్తిని మెరుగుపరిచి మెటబాలిజం సరిగా జరిగేలా ప్రోత్సహిస్తుంది. ఈ భంగిమ శరీరం ఎప్పుడూ అప్రమత్తంగా ఉండేలా చేస్తుందట. ఫలితంగా కెలోరీలు ఎక్కువగా ఖర్చువుతాయట. అంతేకాదు మధుమేహం, గుండెనొప్పి వంటివాటినీ దూరంగా ఉంచుతుందని చెబుతున్నారు. వీలున్నప్పుడల్లా నిల్చోండి మరి. ❑

# గులాబీతో అందం

ఇంట్లో ఉండి అందాన్ని మెరుగుపరుచుకోవడానికి సులువుగా ఉపయోగించుకునే వాటిలో గులాబీలా ఉంటాయి. వాటిని ఎలా వాడుకోవాలి? వాటితో ప్రయోజనాలు ఏంటో తెలుసుకుంది.

◗ రసాయనాలు వాడని గులాబీ రేకల్ని గుప్పెడు తీసుకోవాలి. వాటిని మెత్తగా నూరి, చెంచా పంచదార, కాస్త తేనె, చెంచా పాలపొడి కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసుకుని మృదువుగా రుద్దితే.. మృతకణాలు తొలగిపోయి చర్మం మృదువుగా మారుతుంది.

◗ కొన్ని రోజూ పూలరేకలు, గుప్పెడు తులసి ఆకుల్ని ఓ పెద్ద చెంబు నీళ్లలో వేసి మరిగించాలి. ఈ నీటితో ముఖం తరచూ కడుక్కుంటే ముఖంపై మెటిమలు తగ్గుతాయి. ◗ నాలుగైదు గులాబీల పూల రేకలు, పావు కప్పు పెసర సిండి, చెంచా వట్టవేళ్లపొడి, చెంచా పాలు తీసుకుని ముఖానికి పూత వేయాలి. ❑

# పవిత్ర మాసం



మన హిందూ సంస్కృతికి మరోపేరు పరమ పవిత్రమైన మాసం. ఈ కార్తీక మాసం. ఇది మహిళల పండుగ, శివ భక్తులు భక్తి శ్రద్ధలతో ఈ మాసంలో శివనామస్మరణతో శివారాధన చేస్తారు. శివలింగానికి అభిషేకం, ప్రత్యేక పూజలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ మాసంలో పరమ శివుణ్ణి పూజించడం ఆచారం. తెలుగు వారి పండుగ లలో కార్తీక మాసం ఒకటి 'ఓమ్ నమః శివాయ' అన్న శివనామం తో ప్రతీ శివాలయం అధ్యాత్మికతతో, శివరాధనతోనూ నిండిపోతుంది. ఈ మాసంలోనే మహిళలు భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తారు. శుభ కార్యములు ఏవైనా జరగాలంటే ఈ కార్తీక మాసం మనకు శ్రీకారం అని మహిళలు గ్రహించాలి. పెళ్లిళ్లు ఈ మాసంలోనే అధిక సంఖ్యలో జరుగుతాయి. అన్ని విధాలా మంచిదని కార్తీక శుభ ఫలములు చెబుతున్నాయి. శ్రీ మహాలక్ష్మి దేవిని పూజించిన యెడల ఈ మాసంలో మహిళలకు శుభదా యకం కాలగలదని పురాణాలు చెబుతున్నాయి. అందుకే తెలుగు వారింట ప్రతీ ఇంట్లో స్త్రీలు లక్ష్మి దేవిని భక్తి ప్రపత్తులతో ఆరాధిస్తారు. పూజిస్తారు. ఈ కార్తీక మాసం పవిత్రమైనది. ఈ పూజలు చేస్తే శ్రీలక్ష్మి నివాసం ఉంటుందని మహిళల విశ్వాసం. సకల శుభములు కలగాలంటే కార్తీక మాసంలో శ్రీ లక్ష్మిదేవిని పూజించాలి. మనకు ప్రతి నిత్యం అష్ట ఐశ్వర్యాలు ప్రసాదించిన తల్లి శ్రీలక్ష్మి దేవి కరుణా కటాక్షములు పొందాలంటే నియమనిష్టలతో అమ్మ వారిని పూజించాలి. ఎక్కడ లక్ష్మిదేవి నివసిస్తుందో అక్కడ సకల సంపదలు సమకూరుతాయి. స్త్రీ సౌభాగ్య వికాసంఈ కార్తీక మాసం అని అందరూ గ్రహించాలి. పసుపు, కుంకుమ లతో ప్రతి నిత్యం కళకళలాడాలి తెలుగింటి వాకిళ్లు, మహిళలు అపర భక్తి శ్రద్ధలతో కొలిచిన వారికి కొంగు బంగారం శ్రీ లక్ష్మిదేవి కరుణా కటాక్షం అదే ఈ కార్తీక మాసం శుభసందేశం. స్కాందపురాణంలో పరమ శివున్ని ఈ మాసంలో పూజిందాలని కార్తీక మాసం శివ నామ స్మరణతో ముక్తి ప్రదంకావాలని పండితులు కోరుతు న్నారు. అధ్మాత్మిక చింతన పరంగా అనేక పండుగలు ఈ మాసం నుండే ప్రారంభం అవుతాయి. మంగళ గౌరీ వ్రతం. శ్రీ వరలక్ష్మి వ్రతం అనం తరం ఈ మాసం లోనే మిగతా పండుగ లు, నోములు చేస్తారు. మహిళలు భక్తి శ్రద్ధలతో చేసుకునే పండుగ మాసం ఈ కార్తీక మాసం అని చెప్పాలి. దీపం యొక్క పరమార్థం కార్తీక మాసంలోనే మనకు ప్రభోదపడు తుంది. కార్తీక దీపాలు నదిలో వదలడం ఈ మాసం ప్రత్యేకత పరమ శివునికి ప్రీతికరం కార్తీకం. ❑

ఆధ్యాత్మికం

# కళ్లు కళకళలాడాలంటే..



సరిపడినంత నిద్ర లేకపోవడం, థైరాయిడ్, ఉప్పు అధికంగా ఉన్న ఆహారపదార్థాలు ఎక్కువగా తీసుకోవడం, మొదలైన కారణాల వల్ల కళ్ల చుట్టూ వాపు, కళ్ల కింద నల్లటి వలయాలు, కళ్ల అలసి పోయినట్లుగా కనిపించడం.. వంటి సమస్యలు తలెత్తుతుంటాయి. మరి, ఈ సమస్యలకు చెక్ పెడుతూ సోగ కళ్లను సొంతం చేసుకోవాలంటే ఏం చేయాలో తెలుసుకుందాం..


**కీరాదోసతో కూల్‌గా..** ముందుగా కీరాదోసను పలుచని చక్రాల్లా కోసుకొని కాసేపు ఫ్రిజ్‌లో ఉంచాలి. తర్వాత వాటిని బయటకు తీసి కళ్ల మీద పెట్టుకొని పది నిమిషాలు రిలాక్స్ అయితే చాలు. కల్ల చుట్టూ ఉన్న వాపు తగ్గి మొము కాంతులీనుతుంది. కీరాదోసకు బదులుగా యాపిల్‌ను కూడా ఉపయోగించవచ్చు. ఫ్రిజ్‌లో భద్రపరచిన యాపిల్ తీసుకొని పలుచని ముక్కల్లా కోసి నేరు కళ్ల మీద పెట్టుకుంటే సరి. అందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాల కారణంగా కళ్ల చుట్టూ ఉన్న వాపు ఇట్టే తగ్గిపోతుంది.



**రోజ్‌వాటర్‌తో...** రోజ్‌వాటర్‌లో ముంచిన దూదిని కళ్లపై పెట్టుకొని పలుచని వస్త్రంతో కప్పేయాలి. ఈ విధంగా 15 నుంచి 20 నిమిషాలు చేసిన తర్వాత కళ్లను చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఫలితంగా వాపు తగ్గి, అలసిన కళ్లు తిరిగి సాధారణ స్థితికి చేరుకుంటాయి.

**బేబీ ఆయిల్‌తో...** గోరువెచ్చని నీటిలో కొన్ని చుక్కల బేబీ ఆయిల్ వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంలో ముంచిన దూది కళ్లపై ఉంచి 14 నుంచి 20 నిమిషాల పాటు అలా పడుకొని విశ్రాంతి తీసుకోవాలి. బేబీ ఆయిల్‌లో ఉండే విటమిన్ 'ఇ' వల్ల ఉబ్బిన కళ్లు తిరిగి సాధారణ స్థితికి చేరుకుంటాయి.

**చల్లని స్పూన్‌తో...** ఒక స్టీల్ స్పూన్ తీసుకొని ఫ్రిజ్‌లో పెట్టి కాసేపు ఉంచాలి. తర్వాత దాన్ని ఫ్రిజ్ నుంచి బయటకు తీసి చల్లని నీళ్లతో కడగాలి. ఇప్పుడు దానిని కళ్ల మీద పెట్టుకోవడం



లేదా స్పూన్‌ని ఉపయోగించి కళ్ల చుట్టూ మృదువుగా మర్దన చేసుకోవడం వల్ల కంటి చుట్టూ ఉన్న వాపు తగ్గి కళ్లు ప్రకాశవంతంగా మారతాయి. ❑

# తొక్కే అని తీసి పారేస్తున్నారా ..



పండ్లు.. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు తోడ్పడతాయి. మరి వాటి తొక్కలో.. అంటే అవీ ఉపయోగపడతా యంటారు నిపుణులు. అయితే వాటిని ఉప్పు లేదా బేకింగ్ సోడాతో శుభ్రంగా కడిగాకే తీసుకోవడం మేలు. మరి అవేంటో చూద్దాం.

● ఆపిల్‌ను తొక్కతో పాటు తీసుకోవడం వల్ల ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. దీని తొక్కలో ఫ్లేవనాడ్లు ఎక్కువగా ఉండి క్యాన్సర్ కణాలను నాశనం చేస్తాయి. వ్యాధి నిరోధక శక్తినీ పెంచుతాయి.

● పీచు ఎక్కువగా ఉండే అరటిపండు తొక్కలు జీర్ణ ప్రక్రియ సాఫీగా జరిగేలా చేస్తాయి. ఇందులోని విటమిన్ ఎ కంటి చూపుని మెరుగుపరుస్తుంది. వీటిని నేరుగా తినలేని వారు ఎండబెట్టి పొడి చేసి పాలల్లో కలిపి తాగొచ్చు.

● నిమ్మ, నారింజ తొక్కల్లో పోషకాలు పుష్కలం. ముఖ్యంగా ఇవి బరువు తగ్గిస్తాయి. ఒంట్లోని హానికరక ట్యాక్సిన్లను బయటకు పంపిస్తాయి. వీటిని ఎండబెట్టి పొడి చేసి కాస్త ఉప్పు చేర్చి పళ్ల తోముకుంటే నోరు శుభ్రం అవుతుంది మలబద్ధకం, గుండె సంబంధిత వ్యాధులను నివారించడంలో తోడ్పడుతుంది. ●. యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు దానిమ్మ తొక్కల మెండుగా ఉంటాయి. ఇవి చర్మ సమస్యల పరిష్కారానికి ఔషధలా పనిచేస్తాయి. వీటిని ఏ రూపంలో తీసుకున్నా బ్యాక్టీరియా, ఇతర ఇన్‌ఫెక్షన్లను ఆరికడతాయి. గుండె జబ్బులు, గొంతునొప్పిని నివారిస్తాయి. ❑


# స్నానాల గది శుభ్రంగా..

ఇంటిని శుభ్రంగా ఉంచుకోవడం ఒకెత్తయితే స్నానాలగదిని కడగడం మరో ఎత్తు. అయితే, ఆ పనిని భారంగా భావించకుండా సులువుగా పూర్తి చేసేందుకు కొన్ని చిట్కాలున్నాయి.

❖ స్నానాల గదిలో చేరిన మురికి, సబ్బు, షాంపూ తాలూకు వ్యర్థాలు టైల్స్, గోడల్ని అంటుకున్న మరకల్ని త్వరగా వదిలించాలి. లేదంటే మరింత బలంగా మారతాయి. క్రమంగా టైల్స్ పసుపు రంగులోకి మారతాయి. రోజూ అందరి స్నానాలూ పూర్తయ్యాక వెనిగర్ కలిపిన గోరు వెచ్చని నీళ్లతో ఓ సారి రుద్ది కడిగేయండి పాకుడు పట్టదు.

❖ వారానికోసారైనా బాత్రూమ్‌ని శుభ్రం చేయడానికి ముందు బ్లీచింగ్ చల్లాలి. లోపల ఉండే తేమ వాతావరణానికి సూక్ష్మక్రిములు అక్కడ నివాసం ఏర్పరుచుకుంటాయి. వీటిని బ్లీచింగ్ తొలగిస్తుంది.

❖ స్నానాలగదిలో వాడిన రాతి పలకల్ని బట్టి ఆటిని శుభ్రం చేసే క్లీనర్లను ఎంచుకోవడం మంచిది అయితే, వీటిల్లో కఠిన రసాయనాలు లేకుండా చూసుకోవాలి.



తెలుపు రాతి పలకల్ని శుభ్రపరచడానికి క్లోరిన్ బ్లీచ్ రంగు రాతి పలకలకు క్లోరిన్ లేని బ్లీచ్ ఉపయోగించాలి లేదంటే అవి పాడైపోయే ప్రమాదం ఉంది.

❖ టైల్స్ రంగు మారినా, మరకలు వదలకపోయినా వెనిగర్, వంట సోడా, లిక్విడ్ సోప్ కలిపిన మిశ్రమాన్ని చల్లి కాసేపు వదిలిఏయండి. ఆపై బ్రష్‌తో రుద్దేస్తే సరి. గోడలకు కాస్త చిక్కగా తయారు చేసుకున్న ఈ పేస్ట్‌ని రాసి మురికిని వదిలించేయొచ్చు. ఇలా చేస్తే సూక్ష్మ క్రిములనూ వెళ్లగొట్టొచ్చు. ❑

# రోజూ కప్ప స్ట్రాబెర్రీలు తీసుకుంటే..



స్ట్రాబెర్రీ అంటే ఇష్టంగా తినే వాళ్లకు ఇది గుడ్‌న్యూస్ అనే చెప్పాలి. శాస్త్రవేత్తలు తాజాగా జరిపిన అధ్యయనంలో రోజూ స్ట్రాబెర్రీలు కనీసం ఎనిమిది తింటే డిప్రెషన్, డిమెన్షియా దరిదాపుల్లోకి కూడా రాదని చెబుతున్నారు. అందుకు సంబంధించిన పరిశోధనలను సిన్సినాటి యూనివర్సిటీకి చెందిన శాస్త్రవేలు నిర్వహించారు. వారి పరిశోధనల్లో బయటపడ్డ ఆసక్తికర విషయాలెంటంటే... సిన్సినాటి యూనివర్సిటీ పరిశోధకుల బృందం సుమారు 50 నుంచి 65ఏళ్ల ఉన్న వ్యక్తుల సమూహాలను రెండు గ్రూప్‌లుగా విడగొట్టారు. ఒక గ్రూప్ మొత్తానికి స్ట్రాబెర్రీలు ఇవ్వగా, ఇంకో గ్రూప్‌కి సాధారణమైన రోజూవారి పళ్లను ఇచ్చారు. అయితే స్ట్రాబెరీలు క్రమతప్పకుండా తీసుకున్న గ్రూప్‌లో మెరుగైన జ్ఞాపకశక్తి, మానసిక స్థితి ఉన్నట్లు గుర్తించారు. అలాగే నిస్పృహ లక్షణాలను అధిగమించినట్లు తెలిపారు. మిగతా సమూహంలో మానసిక స్థితి చాలా ఆధ్వాన్నంగా ఉండటమే గాక డిప్రెషన్ లక్షణాలు ఎక్కువగా ఉన్నట్లు కనుగొన్నారు. మెరుగైన ఫలితాలు కనిపించిన సమూహంలో కేవలం ఐదుగురు పురుషరులు, సుమారు 25 మంది దాక మహిళలు ఉన్నారని. వారిందరూ మెరుగైన మానసిక స్థితి, మంచి జ్ఞాపకశక్తిని కలిగి ఉన్నారని అన్నారు. 12 వారాల పాటు ఎనిమిది చొప్పున స్ట్రా బెర్రీలు ఇస్తేనే ఇంత మెరుగైన ఫలితం కనిపించిందంటే ఓ కప్పు స్ట్రాబెర్రీలు రోజూ తీసుకుంటే ఇంకెంతో ఫలితం ఉంటుందో చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ఈ డిమెన్షియా అనేది వ్యాధఙ కాదు. ఇది ఒక రకమైన మానసిక చిత్త వైకల్యం. సింపుల్‌గా చెప్పాలంటే మెమరీ నష్టం అనొచ్చు. మెదు గుర్తుంచుకోగలా సామర్థ్యాన్ని కోల్పోవడం. దీనివల్ల దైనందిన జీవితం గందరగోళంగా మారిపోతుంది. ఇది పార్కిన్‌సన్, లాంటిదే కాని దీనికి చికిత్స లేదు. జస్ట్ మందులతో నిర్వయించగలడం. ❑

# మొటిమలకు మందు



◗ టీ ట్రీ నూనె మొటి మలకు మంచి మం దు. ఇది చర్మంలో త్వరగా ఇంకి పోతుంది. దీంతో ముఖాన్ని రాత్రి సమయాల్లో మృధువగా మర్దనా చేసుకుంటే మొటిమలు రాకుండా పరిరక్షిస్తుంది. ◗ తలలో చుండ్రు కూడా మొటి మలకు ప్రభావాన్ని చూపుతాయి. మరికొందరికి సబ్బు, షాంపూవంటివి మారినప్పుడు కూడా మొటిమలు వస్తాయి. కొందరిలో హార్మోన్ల ప్రభావమూ కారణమవుతుంది. వైద్యులను సంప్రదించి ఈ సమస్యనుంచి బయటపడాలి. ◗ మొటిమలు తగ్గుముఖం పడుతున్నప్పుడు చాలామంది గోటితో గిల్లుతుంటారు. దీన్ని వల్ల ఆ ప్రాంతంలో మచ్చలేర్పడి శాశ్వతంగా ఉండి పోతాయి. వీటిపై రోజుకి రెండుసార్లు పుచ్చకాయ రసం లేదా తేనె రాస్తే చాలు. మటుమాయం అవుతాయి. ముఖమూ కాంతులీనుతుంది. ❑

## దక్షిణాఫ్రికా గడ్డపై

# అండర్ 19 వరల్డ్ కప్

### జనవరి 14 నుండి ఫిబ్రవరి 15 వరకూ మ్యాచ్‌లు

### శ్రీలంక జట్టుపై సస్పెన్షన్‌ను ఎత్తివేయవద్దు

### అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం




**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** వచ్చే ఏడాది జరగాల్సిన అండర్-19 వరల్డ్ కప్ వేదికను దక్షిణాఫ్రికా గడ్డపై నిర్వహించాలని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) నిర్ణయించింది. ఈ మ్యాచ్‌లో జనవరి 14 నుండి ఫిబ్రవరి 15 వరకూ జరుగనున్నాయి. అదే సమయంలో దక్షిణాఫ్రికా టీ-20 లీగ్ రెండో సీజన్ కూడా ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో క్రికెట్ కౌన్సిల్ శ్రీలంక క్రికెట్ బోర్డుకు షాక్ ఇస్తూ అండర్-19 వరల్డ్ కప్ టోర్నమెంట్‌ను దక్షిణాఫ్రికాకు తరలిసిస్తున్నట్లు ప్రకటించింది. శ్రీలంక క్రికెట్ బోర్డులో అంతర్గత కుమ్ములాటల నేపధ్యంలో ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు మంగళవారం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ అహ్మదాబాద్‌లో సమావేశమైంది. 2024 అండర్-19 ప్రపంచ కప్ నిర్వహణ, దానికి సంబంధించిన ఏర్పాట్లపై ఈ సమావేశంలో చర్చించింది. ఓమన్, యునైటెడ్ ఎమిరేట్ అరబ్‌లో టోర్నీ జరపాలనే ప్రస్తావన వచ్చినప్పటికీ మంచి స్టేడియాలు, ఇతర సౌకర్యాలు ఉన్న దక్షిణాఫ్రికా వైపునకు అందరూ మొగ్గు చూపారు. కాగా శ్రీలంక క్రికెట్ బోర్డులో నెలకొన్న విబేధాలతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడవుతోంది. అంతేకాకుండా ఈ నెల 10న లంక క్రికెట్ బోర్డును రద్దు చేయడం సబబే అని మరోసారి తేల్చిచెప్పింది. శ్రీలంక క్రికెట్ బోర్డుపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తి వేయవద్దని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ సభ్యులందరూ ఈ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఇక శ్రీలంకలో క్రికెట్ సాధారణంగానే ఉంటుందని లంక క్రికెట్ బోర్డ్ మాజీ అధ్యక్షుడు షమ్మీ సిల్వా ఓ ప్రకటనలో తెలిపాడు. కాగా సొంతగడ్డపై జరిగిన ఆసియా కప్ 2023లో నిరాశపరచిన శ్రీలంక, ఇక వరల్డ్ కప్‌లోనూ తేలిపోయింది. హ్యాట్రిక్ ఓటములతో శ్రీలంక జట్టు పసికూనను తలపించింది. రెగ్యులర్ కెప్టెన్ దసున్ శనక గాయంతో టోర్నీ నుండి వైదొలిగాక, కుశాల్ మెండిస్ పగ్గాలు అందుకొని వరుసగా రెండు విజయాలు అందించాడు. కానీ మళ్లీ వరుస ఓటములతో సెమీస్ రేసులో శ్రీలంక వెనుకబడింది. పైగా భారత్ చేతిలో 302 పరుగుల భారీ తేడాతో ఓడిపోవడం లంక అభిమానుల ఆగ్రహానికి కారణమైంది. దాంతో ఆ దేశ క్రీడా మంత్రి లంక క్రికెట్ బోర్డును రద్దు చేశాడు. మంత్రి నిర్ణయాన్ని సవాల్ చేసిన షమ్మి ఏకంగా బోర్డునే రద్దుచేయాలని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌ను కోరాడు. ఈ నేపథ్యంలో క్రికెట్ కౌన్సిల్ సమావేశంలో అండర్ వరల్డ్ కప్ 19 టోర్నీ వేదికను శ్రీలంక నుండి మార్చడమే కాకుండా, క్రికెట్ జట్టుపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయవద్దని తీర్మానం చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## వచ్చే నెల 2 నుండి ప్రో కబడ్డీ మ్యాచ్‌లు

### మొత్తం 12 జట్ల మధ్య 132 మ్యాచ్‌లు

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** ప్రో కబడ్డీ లీగ్ 10వ సీజన్ మరో రెండు వారాల్లో ప్రారంభం కానుంది. ఈ టోర్నీ డిసెంబరు 2 నుండి ప్రారంభం కానుంది. ఈ సీజన్ ఆరంభ మ్యాచ్ గుజరాత్ జెయింట్స్, తెలుగు టైటాన్స్ మధ్య జరగనుంది. అహ్మదాబాద్‌లోని అరేనా బై ట్రాన్స్‌స్టాడియాలో ఈ మ్యాచ్ జరగనుంది. ఈ సీజన్‌లో లీగ్ దశలో మొత్తం 12 జట్ల మధ్య 132 మ్యాచ్‌లు జరగనున్నాయి. ప్రో కబడ్డీ సీజన్ 10 డిసెంబరు 2 నుండి మొదలై 2024 ఫిబ్రవరి 21 వరకూ కొనసాగనుంది. ఈ మ్యాచ్‌లన్నీ 12 నగరాల్లో జరుగుతాయి. అన్ని జట్లు ఒక్కో నగరంలో 6 రోజుల పాటు ఆరు మ్యాచ్‌లు ఆడనున్నాయి.

ఆ తర్వాత మరో నగరానికి షిఫ్ట్ అవుతాయి. కాగా సీజన్ ప్రారంభం 6 రోజులూ అహ్మదాబాద్‌లో మ్యాచ్ జట్లు తలపడతాయి. తదుపరి బెంగుళూరు, పూణే, చెన్నై, నోయిడా, ముంబై, జైపూర్, హైదరాబాద్, పాట్నా, ఢిల్లీ, కోల్‌కతా, పంచకులలో మ్యాచ్‌లు జరుగుతాయి. ఇక ఈ సీజనుకు సంబంధించిన షెడ్యూల్ త్వరలో విడుదల కానుంది. అయితే ఈ సారి ఒక రోజులో రెండు మ్యాచ్‌లకు మించి జరగవు.

రెండు మ్యాచ్‌లు జరగాల్సిన రోజు మొదటి మ్యాచ్ రాత్రి 8 గంటలకు, రెండో మ్యాచ్ రాత్రి 9 గంటలకు ప్రారంభమవుతుంది. ప్రతి ఆరు రోజుల తర్వాత ఒక రోజు విశ్రాంతి ఉంటుంది. అదే సమయంలో అన్ని జట్లు ఒక నగరం నుండి మరొక నగరానికి మారతాయి. కబడ్డీ ప్రేమికులు ప్రో కబడ్డీ మ్యాచ్‌లను ఆయా నగరాల్లోని స్టేడియంలకు వెళ్లి వీక్షించడమే కాకుండా టివీల్లో ప్రత్యక్షంగా ప్రసారమయ్యే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

## పాక్ బౌలింగ్ కోచ్‌లుగా ఉమర్, అజ్మల్

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** వన్డే వరల్డ్ కప్‌లో బాబర్ అజాం సేన దారుణ వైఫల్యంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు చర్యలు చేపట్టింది. బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ తప్పుకోడం, మరో ఏడు నెలల్లోటీ 20 వరల్డ్ కప్ ఉన్నందున అతడి స్థానంలో తమ దేశానికే చెందిన ఉమర్ గుల్, సయాద్ అజ్మల్‌ను కోచ్‌లుగా నియమించింది. ఈ మేరకు మంగళవారం పాకిస్థాన్ క్రికెట్ బోర్డు బౌలింగ్ కోచ్‌ల నియామక వివరాలను ఒక ప్రకటనలో తెలిపింది.

గుల్ ఫాస్ట్ బౌలింగ్ యూనిట్‌కు, అజ్మల్ స్పిన్ యూనిట్‌కు కోచింగ్ ఇవ్వనున్నాడు. పాకిస్థాన్ జట్టు ఆస్ట్రేలియా పర్యటనతో వీళ్లకు తొలి పరీక్ష ఎదురవ్వనుంది. డిసెంబరు తొలి వారంలో షాన్ మసూద్ సారథ్యంలోని పాక్ బృందం ఆస్ట్రేలియాకు వెళ్లనుంది. ఈ టూర్ కోసం 18 మంది ఆటగాళ్లను ఎంపిక చేసింది. అక్కడ ఒక వామప్ మ్యాచ్‌తో కలిపి పాక్ మూడు టెస్టుల సిరీస్ ఆడనుంది. కాగా ఉమర్ గుల్ గతంలో కోచ్‌గా పనిచేసిన అనుభవం ఉంది.

అఫ్ఘానిస్థాన్‌తో టీ20 సిరీస్, ఆ తర్వాత స్వదేశంలో న్యూజిలాండ్ సిరీస్‌కు గుల్ కోచ్‌గా ఉన్నాడు. గుల్ తన 13 ఏండ్ల కెరీర్‌లో మూడు ఫార్మాట్లలో 427 వికెట్లు పడగొట్టాడు. మాజీ వరల్డ్ నంబర్ బౌలర్ అయిన అజ్మల్ పాక్ తరపున 35 టెస్టులు, 113 వన్డేలు, 64 టీ20లు ఆడాడు. మొత్తంగా 447 వికెట్లు తీశాడు. అజ్మల్ కూడా పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో ఇస్తామాబాద్ యునైటెడ్ జట్టుకు కోచ్‌గా సేవలందించాడు.

## చైనా మాస్టర్స్ 16వ ఎడిషన్ ప్రారంభం

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** చైనా మాస్టర్స్ 16వ ఎడిషన్ పోటీలు మొదలయ్యాయి. జపాన్ ఓపెన్ సూపర్ 500 రెండో రౌండ్‌లో ఓడిన ప్రణయ్ మంగళవారం ప్రారంభమైన ఈ చైనా మాస్టర్స్ ఈవెంట్‌లో భారత్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.

వచ్చే 2024 ఏప్రిల్ 28 నాటికి టాప్ 16లో చోటు సంపాదించి ఒలింపిక్స్‌కు అర్హత సాధించాలని పోరాడుతున్న లక్ష్యసేన్, కిదాంబి శ్రీకాంత్‌లు కూడా బరిలోకి దిగుతున్నారు. ఇక ఈ టోర్నమెంట్‌లో వివిధ దేశాలకు చెందిన మొత్తం 64 మంది సింగిల్స్ ప్లేయర్లు తో పాటు, 96 డబుల్స్ జట్లు పోటీ పడుతున్నాయి. భారతదేశం నుండి 5 గురు సింగిల్స్ ప్లేయర్లు, 2 డబుల్ జట్లు ఎంపికయ్యాయి. భారత్ తరపున సింగిల్స్ షట్లర్లలో ఆకర్షి కశ్యప్, లక్ష్య సేన్, కిదాంబి శ్రీకాంత్, హెచ్‌ఎస్ ప్రణయ్, ప్రియాంషు రజావత్ ఉన్నారు.

అయితే మహిళ సింగిల్స్‌లో భారత్ నుండి చైనా మాస్టర్స్‌లో పోటీపడుతున్న ఏకైక భారతీయురాలు ఆకర్షి కశ్యప్ కావడం విశేషం. అదేవిధంగా మెన్స్ డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టి, అలాగే మహిళల డబుల్స్‌లో రుతపమ, శ్వేతపర్ణ పాండస్‌లు భారత్ డబుల్స్ జోడీలుగా ఆడనున్నారు.

## టి20 భారత్ జట్టు కెప్టెన్‌గా సూర్యకుమార్

### ఆస్ట్రేలియా జట్టు సారథిగా మాథ్యూ వేడ్

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** భారత్, ఆస్ట్రేలియా మధ్య ఈ నెల 23 నుండి ఐదు రోజుల పాటు జరుగనున్న నాల్గవ టీ20 స్క్వాడ్ 2023 ఇంటర్నేషనల్ సిరీస్ జరగనుంది. దీనికి సంబంధించి భారత్ జట్టు కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్‌ను నియమిస్తూ బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బిసీసీఐ) నిర్ణయించింది. అలాగే రుతురాజ్ గైక్వాడ్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించింది. అంతేకాకుండా ఇటీవల వరల్డ్ కప్ స్క్వాడ్ నుండి సూర్యకుమార్‌తో పాటు, ప్రసిద్ధ్ కృష్ణ, ఇషాన్ కిషన్‌ను తీసుకుంది. వరల్డ్ కప్ ట్రోర్నీలో ఆడిన శ్రేయస్ అయ్యర్‌కు మూడు మ్యాచ్‌ల వరకూ విశ్రాంతినిచ్చింది. డిసెంబరు 3వ తేదీన రాయ్‌పుర్‌లో జరిగే మ్యాచల్‌లో వైస్ కెప్టెన్‌గా అయ్యర్ ఎంట్రీ ఇవ్వనున్నాడు. ఈ సిరీస్ మ్యాచ్‌ల్లో భారత్ ఆటగాళ్ల జట్టులో సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), రుతురాజ్ గైక్వాడ్ (వైస్ కెప్టెన్), ఇషాన్ కిషన్, యశస్వి జైస్వాల్, తిలక్ వర్మ, రింకూ సింగ్, జితేష్ శర్మ (డబ్ల్యుకె), వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, శివ్ దూబే, రవి బిష్ణోయ్, అర్షదీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, అవేష్ ఖాన్, ముఖేష్ కుమార్ ఉన్నట్లు భారత్ క్రికెట్ బోర్డు వెల్లడించింది. అలాగే టీ 20 సిరీస్‌లో పాల్గొనే ఆసిస్ జట్టును కూడా ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు ప్రకటించింది. ఈ జట్టులో 15 మందిని ఎంపిక చేసింది. కెప్టెన్‌గా కీపర్ మాథ్యూ వేడ్‌ను నియమించగా, జట్టులో డేవిడ్ వార్నర్, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్, మ్యాక్స్‌వెల్, స్టోయినిస్, జంపాలు ఉన్నారు. వరల్డ్ కప్ విన్నింగ్ టీమ్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌తో పాటు, మిచెల్ మార్ష్, కెమెరూన్ గ్రీన్, హేజిల్‌వుడ్, మిచెల్ స్టార్క్‌కు బోర్డు విశ్రాంతినిచ్చింది. మొత్తంగా ఆస్ట్రేలియా జట్టులో మాథ్యూ వేడ్ (కెప్టెన్), డేవిడ్ వార్నర్, ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మాథ్యూ షార్ట్, మార్కస్ స్టోయినీస్, జాష్ ఇంగ్లీస్, జాసన్ బెరన్‌డార్ఫ్, టిమ్ డేవిడ్, సిన్ అబాట్, తన్వీర్ సంఘా, స్పెన్సర్ జాన్సన్, నాథన్ ఎల్లీస్ ఉన్నారు.






## భారత్ క్రికెటర్ సిరాజ్‌కు కేంద్ర ఆర్థిక మంత్రి ఓదార్పు

### గెలుపు ఓటములు సహజమన్న నిర్మలా సీతారామన్

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** వరల్డ్ కప్ టైటిల్‌ను దక్కించుకోలేకపోయిన భారత్ జట్టు ఆటగాళ్లు తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ముఖ్యంగా హైదరాబాద్ పేసర్ మహ్మద్ సిరాజ్ భారత్ ఓటమిని తట్టుకోలేక మ్యాచ్ జరిగిన అహ్మదాబాద్ గ్రౌండ్‌లోనే చిన్న పిల్లాడిలా ఏడ్చాడు. కప్ చేజార్చుకున్న అనంతరం భారత్ జట్టు స్టార్ క్రికెటర్లు తమ ఇంటికి బయలుదేరారు. ఈ క్రమంలో సిరాజ్ హైదరాబాద్ చేరుకునే సమయంలో రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కలిశారు. ఈ సందర్భంగా సిరాజ్‌కు ధైర్యాన్ని చెప్పే ప్రయత్నం చేశారు. మ్యాచ్‌ల్లో గెలుపు ఓటములు సహజమని ఓదార్చారు. టోర్నీలో అద్భుతమైన ప్రదర్శన కనపబరిచిన భారత్ జట్టును సీతారామన్ అభినందించారు. కాగా ప్రపంచ కప్ 2023 ఎడిషన్‌లో భారత్‌కు ప్రారంభ ఫాస్ట్ బౌలర్లలో సిరాజ్ ఒకడు. వరల్డ్ క్రికెట్ టోర్నీలో సిరాజ్ ఆడిన 11 మ్యాచ్‌లలో 33.50 సగటుతో 14 వికెట్లు పడగొట్టాడు. శ్రీలంకపై 16 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టి వరల్డ్ కప్‌లో తన అత్యుత్త బౌలింగ్ గణాంకాలు నమోదు చేశాడు. జస్ప్రిత్ బుమ్రా, మహ్మద్ షమీలతో కలిసి సమర్థవంతంగా ప్రత్యర్థి జట్లను ఎదుర్కొన్నాడు. మ్యాచ్ రోజున పరాజయం చెందిన వెంటనే అక్కడే ఉన్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం డ్రెసింగ్ రూమ్‌కు వెళ్లి ఆటగాళ్లకు ధైర్యం చెప్పారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. ఉదయమే సానుకూలంగా ప్రారంభమైన సూచీలు రోజంతా అదే జోరును కొనసాగించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలు సూచీలకు కలిసొచ్చాయి. చివరికి సెన్సెక్స్ 275.62 పాయింట్లు పెరిగి 65,930.77 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 89.40 పాయింట్లు పెరిగి 19,783.40 పాయింట్ల వద్ద నిలిచింది. డాలర్‌తో మారకంలో రూపాయి విలువ రూ.83.35 వద్ద నిలిచింది. జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, టైటాన్ కంపెనీ, రిలయన్స్ ఇండస్ట్రీస్, సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్, టాటా మోటార్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసిఐసిఐ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, టెక్ మహీంద్రా, మారుతి సుజుకి, ఎల్‌అండ్‌టి, ఎస్‌బిఐ, టిసిఎస్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఏసియన్ పెయింట్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డిసిఎక్స్ సిస్టమ్స్ షేరు ఇంట్రాడేలో 14 శాతానికి పైగా పెరిగి రూ.364.40 వద్ద సరికొత్త గరిష్టానికి చేరింది. చివరికి 12.48 శాతం పెరిగి రూ.361.35 వద్ద నిలిచింది. రూ.500 కోట్ల సమీకరణకు ఇటీవల కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది. అప్పటి నుంచి స్టాక్ ర్యాలీ అవుతూ వస్తోంది. గత వారం రోజుల్లో కంపెనీ షేరు 27 శాతం పెరిగింది. టైటాన్ కంపెనీ షేరు మంగళవారం సరికొత్త గరిష్టానికి చేరింది. మూడు లక్షల కోట్ల డాలర్ల మార్కెట్ కేపిటలైజేషన్‌ను అందుకున్న రెండో టాటా గ్రూప్ కంపెనీగా




నిలిచింది. చివరికి ఈ షేరు 1.27 శాతం పెరిగి రూ.3,380 వద్ద ముగిసింది.

## రూపీ చెల్లింపులపై రష్యా కీలక వ్యాఖ్యలు..

**న్యూఢిల్లీ, నవంబరు 21:** అంతర్జాతీయ విపణిలో డాలర్‌కు ప్రత్యామ్నాయంగా భారత్ రూపాయిని నిలపాలని మోడీ ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా వివిధ దేశాలతో లోకల్ కరెన్సీ ద్వారా బిజినెస్ చేసేందుకు చకచకా పావులు కదుపుతోంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం చైనాతో ఏర్పడిన ప్రతిష్టంభన దీనికి మరింత ఆజ్యం పోశాయి. భారత్‌తో ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు తాము ప్రయత్నిస్తున్నట్లు రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ తెలిపారు. అయితే చెల్లింపు సమస్యలు వాణిజ్యానికి ఆటంకం కలిగిస్తున్నాయన్నారు. ఈ ఇబ్బందిని అధిగమించేందుకు బ్యాంకులు మరియు ఎగుమతి దారుల నుంచి అదనపు ప్రయత్నాలు అవసరమని భావిస్తున్నట్లు చెప్పారు. వోస్ట్రో ట్రేడ్ సెటిల్‌మెంట్ మెకానిజం సరిగా పనిచేయలేదని పేర్కొన్నారు. ఎంసిసిఐ నిర్వహించిన ఇంటరాక్టివ్ సెషన్ సందర్భంగా ఓ ప్రశ్నకు ఆయన ఈ విధంగా సమాధానం ఇచ్చారు. పేమెంట్స్ విధానాల్లో ఇబ్బందుల పరిష్కారానికి ఫైన్-ట్యూనింగ్



అవసరమని అంగీకరించారు. బ్యాంకులు కూడా ఇందుకు సహకరించడానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఈ సవాళ్లు ఉన్నప్పటికీ, చెల్లింపు విధానం క్రమబద్ధీకరించబడిన తర్వాత వాణిజ్య వృద్ధి ఊహించిన మేర ఆశాజనకంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఎంఎస్ఎంఇ రంగంలో మరింత సహకారం కోసం చూస్తున్నట్లు చెప్పారు. ఇంధనం, రక్షణ, అంతరిక్షం. లాజిస్టిక్స్, విద్య, రైల్వేలు, మరియు ఆతిథ్య రంగాలపై ఆసక్తిని కనబరిచారు. 2023లో ద్వైపాక్షిక వాణిజ్యం 49బిలియన్‌డాలర్లకు చేరగా, ఇండియాకు రష్యా నాలుగవ అతి పెద్ద వాణిజ్య భాగస్వామిగా కొనసాగుతోంది.

## అనిల్ అంబానీ వ్యాపారాలతో ఎల్ఐసి, ఇపిఎఫ్ఒకు భారీ నష్టం

**ముంబై, నవంబరు 21:** అంబానీ సోదరుల్లో ఒకరైన అనిల్ వ్యాపారాలు ఒకదాని తర్వాత మరొకటి దివాలా తీసిన విషయం విదితమే. ఈ క్రమంలో ఆయనకు సంబంధించిన మరొక కంపెనీ చేతులు మారుతోంది. దివాలా పరిష్కార ప్రక్రియ కింద ఇది జరిగింది. అనిల్ అంబానీకి చెందిన ఫైనాన్స్ కంపెనీ రిలయన్స్ కేపిటల్. దీనిని హిందుజా గ్రూప్ దివాలా ప్రక్రియలో బిడ్డింగ్ ద్వారా దక్కించుకుంది. దీనికి తాజాగా రిజర్వ్ బ్యాంకు నుంచి అవసరమైన అనుమతి కూడా లభించిన విషయం విదితమే. ఈక్రమంలో రిలయన్స్ కేపిటల్ బోర్డులో హిందుజా గ్రూప్‌కు చెందిన ఐదుగురు ప్రతినిధులను డైరెక్టర్లుగా చేర్చే ప్రణాళికను సెంట్రల్ బ్యాంకు ఆమోదించింది. ఏప్రిల్‌లో జరిగిన రెండో రౌండన వేలంలో రిలయన్స్ కేపిటల్‌ను కొనుగోలు చేసేందుకు హిందుజా గ్రూప్ అత్యధికంగా రూ.9,650 కోట్లకు బిడ్ దాఖలు చేసి విజయవంతమైంది. ఈ లెక్కన దాదాపు రుణదాతలు రూ.10వేల కోట్ల వరకు తిరిగి పొందేందుకు వీలు ఉంటుందని తెలుస్తోంది. అయితే కంపెనీకి గతంలో రుణాలు ఇచ్చిన బ్యాంకులు మిగిలిన మొత్తాన్ని నష్టపోవాల్సిందే. ఈ జాబితాలో దేశీయ అతిపెద్ద బీమా సంస్థ ఎల్ఐసితో పాటు ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ ఇపిఎఫ్ఒ కూడా ఉన్నాయి. వాస్తవాలను పరిశీలిస్తే, రిలయన్స్ కేపిటల్‌కు రుణాలు అందించిన బ్యాంకులు, ఇతర రుణదాతలు వారు ఇచ్చిన మొత్తం సొమ్ములో కేవలం 43శాతం మాత్రమే తిరిగి పొందే అవకాశం ఉందని వెల్లడైంది. ప్రస్తుతం కంపెనీ వద్ద కేవలం రూ.400 కోట్ల నగదు నిల్వలు మాత్రమే ఉన్నాయి. సెప్టెంబరు 2021లో రిలయన్స్ కేపిటల్ తన వాటాదారులకు కంపెనీకి రూ.40 వేల కోట్ల కంటే ఎక్కువ రుణాన్ని కలిగి ఉన్నట్లు వెల్లడించింది. రూ.23,666 కోట్ల ఆర్థిక రుణదాతల క్లెయిమ్‌లను అడ్మినిస్ట్రేటర్ ధృవీకరించారు. ఈ క్రమంలో ఎల్ఐసి అప్పు రూ.3,400 కోట్లు, ఇపిఎఫ్ఒ అప్పు రూ.2,500 కోట్లుగా ఉన్నాయి. వీటిలో ఎల్ఐసికి రూ.1,460 కోట్లు, ఇపిఎఫ్ఒకు రూ.1,075 కోట్లు తిరిగి రావొచ్చని అంచనా.






## పిఎస్‌యు బ్యాంకులకు ఆర్థిక శాఖ అలెర్ట్

**వాషింగ్టన్, నవంబరు 21:** అమెరికా, చైనా వంటి అగ్రదేశాల బ్యాంకింగ్ రంగం అతలాకుతలం అయిన వేళ, భారత్ బ్యాంకింగ్ వ్యవస్థ మెరుగ్గా రాణించింది. అయితే అడపా దడపా సంభవించే కొన్ని అనూహ్య పరిణామాలు, బ్యాంకుల పట్ల సామాన్యులకు ఉన్న నమ్మకం పోయేలా చేస్తున్నాయి. ఇటువంటి సంఘటనే ఒకటి ఇటీవల యూకో బ్యాంకు ద్వారా అనుభవం అయింది. కోల్‌కతా బేస్డ్ యూకో బ్యాంకులో ఇటీవల ఓ భారీ పొరపాటు దొర్లింది. దాదాపు 820 కోట్ల విలువైన తప్పద మిది. ఐఎంపిఎస్ ద్వారా అనేక మంది ఖాతాదారుల అకౌంట్లకు అనుకోకుండా నగదు జమైంది. వెంటనే స్పందించిన బ్యాంకు యాజమాన్యం ఎఫ్ఐఆర్ దాఖలు చేసి రాష్ట్ర పోలీసులను అప్రమత్తం చేసింది. దీనితో పాటు సిబిఐ దర్యాప్తును కూడా కోరింది. తప్పుగా జమ అయిన మొత్తంలో దాదాపు 649 కోట్లను బ్యాంకు విజయవంతంగా తిరిగి తెచ్చుకోగలిగింది. మిగిలిన 171 కోట్లను రికవరీ చేయాల్సి ఉంది. దీంతో ఐఎంపిఎస్ సేవలను తాత్కాలికంగా నిలిపివేసేందుకు చర్యలు చేపట్టింది. అయితే నెఫ్ట్ సహా ఇతర లావాదేవీలు సాధారణంగానే పనిచేస్తున్నట్లు ప్రకటించింది. ఇది మానవ తప్పిదం లేదా సైబర్ దాడి వల్ల జరిగి ఉండవచ్చని అందరూ భావిస్తున్నారు.




## వాణిజ్యం

## ఆమ్‌వే ఇండియాపై ఇడి దాడులు

**ముంబై, నవంబరు 21:** దేశంలో డైరెక్ట్ సెల్లింగ్ వ్యాపారాన్ని నిర్వహిస్తోంది ఆమ్‌వే ఇండియా సంస్థ. అయితే ఈ కంపెనీ ప్రస్తుతం చట్టపరమైన సమస్యలను ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో ఆమ్‌వేపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చర్యలు తీసుకుంది. ఏకంగా రూ.4,050 కోట్ల మనీలాండరింగ్ కేసులో కంపెనీపై హైదరాబాద్‌లోని ప్రత్యేక కోర్టులో ఫిర్యాదు దాఖలైంది. కంపెనీ డైరెక్టర్లపై నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా ప్రస్తుతం ఇడి దర్యాప్తును వేగవంతం చేసింది. ఆమ్‌వే ఇండియా మనీ సర్క్యులేషన్ స్కీమ్‌ను అక్రమంగా ప్రచారం చేసిందని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆరోపిస్తోంది. ఇదొక పిరమిడ్ స్కీమ్ అని విచారణలో తేలింది. దీనిలో ఉన్నత శ్రేణిలో ఉన్నవారు ఎంతో లబ్ధి పొందుతున్నారని ఇడి గుర్తించింది. వివిధ వస్తువుల విక్రయాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని, దీని కోసం అధిక కమిషన్లను ఎరగా చూపుతున్నారని చాలా ఫిర్యాదులు వచ్చాయి. సభ్యులు పెరిగే కొద్ది పొందే కమిషన్ పెరుగుతుంది. ఈ స్కీమ్ ద్వాఆర ఆమ్‌వే అక్రమంగా రూ.4,050.21 కోట్లు ఆర్జించినట్లు విచారణలో తేలింది. పైగా స్కీమ్ ద్వారా వచ్చిన మొత్తంలో సగానికిపైగా అంటే రూ.2,859 కోట్లను విదేశాల్లో ఉన్న ఇన్వెస్టర్లకు పంచిపెట్టినట్లు ఇడి గుర్తించింది. దీంతో కంపెనీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రాడార్ పరిధిలోకి వచ్చింది. దీంతో కంపెనీకి చెందిన రూ.757.77 కోట్ల ఆస్తులను ఇడి అటాచ్ చేసింది. దీనిపై స్పందించిన కంపెనీ కేసు 2011లోనిదని, దర్యాప్తు అధికారులకు తాము పూర్తిగా సహకరిస్తున్నట్లు పేర్కొంది. దాదాపు 25యేళ్ల కిందట భారతదేశంలో కంపెనీ తన వ్యాపారాన్ని ప్రారంభించింది. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా 2,500 మంది ఉద్యోగులు, 5.5 లక్షల మందికిపైగా పంపిణీదారులను కలిగి ఉంది.




## బైజూస్‌కు ఇడి నోటీసులు!

**ముంబై, నవంబరు 21:** ప్రముఖ ఎడ్‌టెక్ సంస్థ బైజూస్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీ చేసింది. విదేశీ మారక నిబంధనలు ఉల్లంఘించి రూ.9000 కోట్లు విదేశాలకు తరలించినట్లు నోటీసుల్లో పేర్కొన్నట్లు తెలిసింది. ఈ వార్తలను బైజూస్ ఖండించింది. మీడియాలో వస్తున్న కథనాలను తోసిపుచ్చుతున్నట్లు ఆ సంస్థ అధికార ప్రతినిధి పేర్కొన్నారు. ఫెమా నిబంధనలు ఉల్లంఘనపై ఇడి నుంచి తమకు ఎలాంటి సమాచారం రాలేదని తెలిపారు. ఒక కథనం ప్రకారం, 2011 నుంచి 2023 మధ్య విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల రూపంలో రూ.28వేల కోట్లు బైజూస్ అందుకున్నట్లు ఇడి వర్గాలు తెలిపినట్లు పేర్కొంది. ఇదే కాలంలో విదేశీ పెట్టుబడులు రపంలో ఇతర దేశాలకు రూ.9,.754 కోట్లను బైజూస్ తరలించినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే ఫెమా నిబంధనల ఉల్లంఘన కింద ఈ యేడాది ఏప్రిల్‌లో బెంగళూరులోని బైజూస్ వ్యవస్థాపకుడు రవీంద్రన్, బైజూస్ మాతృ సంస్థ థింక్ అండ్ లెర్న్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన మూడు ప్రదేశాల్లో సోదాలు జరిగాయి. దీంతో రవీంద్రన్‌కు, థింక్ అండ్ లెర్న్‌కు ఇడి నోటీసులు జారీ కావడం విశేషం. థింక్ అండ్ లెర్న్ ప్రైవేట్ లిమిటెడ్‌ను రవీంద్రన్, ఆయన భార్య దివ్య గోకుల్‌నాథ్ 2011లో ప్రారంభించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే వారికి శిక్షణ ఇచ్చేందుకు ఆన్‌లైన్ లెర్నింగ్ ప్రోగ్రాములను అందించేవారు. 2015లో బైజూస్ లెర్నింగ్ యాప్‌ను ప్రారంభించారు. 2018 నాటికే 1.5 కోట్ల యూజర్లను సంపాదించుకున్న ఈ యాప్, కొవిడ్ సమయంలో మరింత పాపులర్ అయింది. డిజిటల్ ఆన్‌లైన్ క్లాసులకు అడ్డాగా మారింది. అయితే కొవిడ్ తగ్గుముఖం పట్టిన అనంతరం ఆన్‌లైన్ విద్యకు డిమాండ్ తగ్గడం, భారీ సంఖ్యలో ఉద్యోగుల తొలగింపు, ఆర్థిక కష్టాలు, కోర్టు కేసులు వంటి ఒడుదుడుకులను బైజూస్ ఎదుర్కొంటోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.